Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం Visakhapatnam | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 231 Issue No : 231 | మంగళవారం Tuesday | ఆగస్టు 11, 2026 11 AUGUST 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana




## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

- అప్పటి వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన తప్పదు
- హెచ్చరించిన ప్రియాంక, రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : పార్లమెంట్ మార్చ్ సందర్భంగా విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వివరణ ఇవ్వాలని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పట్టుబడుతోంది. ప్రకటన వచ్చేవరకు పార్లమెంట్‌లో అధికార, ప్రతిపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తేల్చి చెప్పారు. సోమవారం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో ప్రియాంక గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటన ఇచ్చే వరకు పార్లమెంట్‌లో ప్రతిష్ఠంభన కొనసాగుతుంది' అని అన్నారు.

- మిగతా 2లో..

# ఇతను అధికారేనా..?

- అధికారం ఇచ్చింది దోచుకోని...దాచుకోవడానికా..?
- సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచైనా..
- ఆ చట్టానికే సరికొత్త నిర్వచనం రూల్స్ కనిపెడుతుంటే
- ప్రభుత్వం నిబంధనల ప్రకారం పేజీకి 2రూపాయలు ఖర్చు..
- వేలాయుధం వెల 3 రూపాయలు..
- పుట్టపర్తి సమోసా 60 రూపాయలు కాగా జిరాక్స్ 3 రూపాయలయితే తప్పు లేదనుకుంటా..
- అసమర్థ ఆర్జేడీలుంటే అధికారం అడ్డదారి త్రొక్కడం పెద్ద వింతేమి కాదుగా..
- ఐదు సంవత్సరాలు అవుతున్నా అది నిజమే నా కాదా అన్నది లేక పోయే..
- విచారణ చేసిన,చేసే వారు విలువలు పాటిస్తే కదా..
- వీరే విలువలు కు తిలోదకాలు ఇస్తుంటే..
- విధి ధర్మం వీధుల పాలవ్వడంలో తప్పేమీ లేదుగా..
- ఈ పనికిమాలిన ధర్మం వీరి, వీరి శాఖకు మాత్రమే..
- వీరిని ప్రశ్నిస్తే విపరీతమైన చట్టాలు బైటికి వస్తాయి..
- వీరు మాత్రం రాజ్యాంగ ఉల్లంఘన చేయచ్చు..
- ఇతరులకు రాజ్యాంగ విలువలు అమలు చేస్తారు..
- అయ్యా నీవు నీ పాలన సూపర్ అంటే అన్నీ పద్ధతి గా మారిపోతాయ్..
- లేదంటే ధర్మం ఆరు పాదాల మీద నడిపిస్తారు...
- సమాచార శాఖ కు ఒక రూలు...పత్రికలకు ఒక రూలా..
- ప్రభుత్వ నిబంధనలు అందరికి ఒకటేగా..
- సమాచార శాఖను సరి దిద్దే వారు లేరా..

2 పేజీలో..


( రామమోహన్ రెడ్డి )


"ignorance of law is no excuse"

చట్టం తెలియకపోవడం ఒక సాకు కాదు అనేది ఆధునిక న్యాయ వ్యవస్థ యొక్క ఒక ప్రధాన సూత్రం. చట్టాన్ని ఉల్లంఘించిన ఏ ఒక్కరూ తమకు చట్టం తెలియదని చెప్పడానికి వీల్లేదు. చట్టం లిఖితపూర్వకంగా " ప్రచురించబడితే ", ఆ చట్టం గురించి తెలుసుకోవలసిన బాధ్యత వ్యక్తులపై ఉంటుంది.ఒకవేళ చట్టం తెలియకపోవడం ఒక సాకు అయితే, చట్టాన్ని ఉల్లంఘించిన ప్రతి ఒక్కరూ దానినే ఆశ్రయిస్తారు, అప్పుడు చట్టం తన నిరోధక విలువను కోల్పోతుంది. అయినప్పటికీ, ఒక స్థాయి దాటిన తర్వాత, ఆ సూత్రాన్ని తీవ్రంగా పరిగణించడం కష్టం. అత్యంత స్పష్టమైన అడ్డంకి ఏమిటంటే, ఇది తగినంత విద్య లేనివారికి, అంటే నిరక్షరాస్యులకు లేదా చట్టాన్ని కనుగొని, చదివి, అర్థం చేసుకునే పరిజ్ఞానం లేనివారికి, మరియు అత్యంత విస్తృతంగా ప్రచురించబడిన చట్టం కూడా అందుబాటులో లేనివారికి అసమానంగా హాని చేస్తుంది. అటువంటి వ్యక్తుల నుండి చట్టంపై క్రమబద్ధమైన మరియు నవీకరించబడిన పరిజ్ఞానాన్ని ఆశించడం అంటే అసాధ్యాన్ని కోరడమే.



నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నిలబడే చట్టబద్ధమైన పాలన, అటువంటి అన్యాయమైన సూత్రాన్ని ఏమాత్రం అంగీకరించదు.తనకు తెలియని చట్టం కింద ఏ వ్యక్తినీ దోషిగా నిర్ధారించరాదనేది సహజ న్యాయ సూత్రం.ఇక్కడ మనము చర్చించుకుంటున్న వ్యక్తి ఒక ప్రభుత్వ అధికారి.చదువు సంస్కారం తెలివి తేటలు కలిగి ఒక జిల్లాకు సంబంధించిన సమాచార శాఖ అధికారి హోదా కలిగి ఉన్నారు.





కొరకు సమావేశము జరగలేదని తెలపడమైన
లయ నకు పనివేళల్లో రావచ్చునని మనవి.
వు . దీనికి ఒక్కొక్క పేజీకి రూ . 3/-
రూ . 22/- వెరసి మొత్తం . రూ . 28/- లు
నది. సదరు పై కమును నగదు/డ్రాఫ్టుగా
పేరు మీద చెల్లించవలసినదిగా తెలియ జేయడ

భవదీయ,

జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి,
సమాచార పౌర సంబంధాల శాఖ,
శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి .



## శంకరంబాడి సుందరాచారికి వైఎస్ జగన్ నివాళి

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికారిక గీతమైన "మా తెలుగు తల్లికి మల్లెపూదండ" రచించిన మహాకవి శంకరంబాడి సుందరాచారి జయంతి సందర్భంగా వైసిపి అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతంతో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని చాటిన రచయిత, మహాకవి అంటూ వైఎస్ జగన్ ప్రశంసించారు. తెలుగు సంస్కృతి వైభవాన్ని అక్షరాల్లో అజరామరం చేసిన మహాకవి శంకరబాడి సుందరాచారి అని, తెలుగు నేల గొప్పతనాన్ని, తెలుగు తల్లి కీర్తిని తన కలంతో తరతరాలకు చాటి చెప్పారన్నారు. శంకరంబాడి సుందరాచారి సాహితీ సేవలు చిరస్మరణీయమన్నారు.

## డీఎస్సీపై టీచర్లు తిరగబడినా గొడ్డలి పార్టీకి బుద్ధిరాలేదు

- రాష్ట్రంలో ప్రతీ ప్రాజెక్టు తామే కట్టానని కలలు కంటున్నారు
- భూ రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రిఫార్మ్స్
- వచ్చే 7 నెలల్లో 68.64 లక్షల పాస్ పుస్తకాల జారీ
- ఈ నెల వరకూ 32.22 లక్షల పుస్తకాలు రైతులకు అప్పగింత
- పట్టాదారు పాస్ పుస్తకాలకు టెక్నాలజీ రక్షణ కవచం
- పాత రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ
- కదిండిలో మీ భూమి- మీ హక్కు సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2 లో..



ప్రజాభూమి ప్రతినిధి,కైకలూరు : గత పాలనలో అస్తవ్యస్తంగా మారిన భూమి రికార్డుల ప్రక్షాళనకే రెవెన్యూ రికార్డుల రిఫార్మ్స్ 2026 తీసుకొచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారమే అజెండాగా కూటమి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. 2027 నాటికి రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి రైతులు, భూ యజమానులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తామని తెలిపారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో మీ భూమి- మీ హక్కు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

## పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

- వడ్డీలేని రుణంగా 50 వేల చొప్పన అందిస్తాం
- పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయం
- టొబాకో బోర్డు కార్యాలయంలో సమీక్షలో మంత్రి అచ్చన్నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి, గుంటూరు : పొగాకు రైతులకు ఒక్కొక్కరికి రూ.50 వేలను వడ్డీ లేకుండా రుణం రూపంలో అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. రెండేళ్ల పాటు వడ్డీ లేకుండా రూ.50వేలు ఇస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తరపున క్వింటాలుకు రూ.1000లను అందజేస్తామని తెలిపారు. పొగాకు కొన్న 9 రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. వచ్చే ఏడాది పొగాకు సాగు 80 మిలియన్ కిలోలకు కట్టడి చేయాలని నిర్ణయించామని



అన్నారు. దీన్ని కూడా రాజకీయం చేయాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా పని చేసిన గొడ్డలి పార్టీ అధినేత లేనిపోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహించారు.గుంటూరు జిల్లాలోని టోబాకో బోర్డు కార్యాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొగాకు రైతుల సమస్యలు, ధరలు, కొనుగోళ్ల తీరుపై చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయులు, ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, టొబాకో బోర్డు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

- మిగతా 2లో..

## దైవ నామాలను అపహాస్యం చేయొద్దు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

- గోవింద నామాలను పేరడీ చేయడంపై పవన్ కల్యాణ్ ఆగ్రహం
- నెల్లూరులో ఓ పార్టీ చర్యను తీవ్రంగా ఖండించిన జనసేనాని
- భక్తుల మనోభావాలను కించపరిచే కుట్రపూరిత చర్యగా అభివర్ణన
- ఈ ఘటనపై చట్టపరంగా ముందుకెళ్లాలని పార్టీ నేతలకు ఆదేశం
- దైవ నామాలను అపహాస్యం కోసం వాడొద్దని హితవు

2 లో



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దైవ నామాలను, భక్తి గీతాలను రాజకీయ ప్రయోజనాల కోసం పేరడీలుగా మార్చి అపహాస్యం చేయడాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తీవ్రంగా ఖండించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర నామాలను కించపరచడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.నెల్లూరు నగరంలో చోటుచేసుకున్న ఓ ఘటనను ఆయన ప్రస్తావించారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేని ఓ రాజకీయ పార్టీ, తమ కార్యక్రమాల్లో పవిత్రమైన గోవింద నామాలను పేరడీగా వాడుకోవడం భక్తుల

## దేశంలోనే తొలిసారిగా 'తల్లీబిడ్డ" ఎక్స్ ప్రెస్ వాహనాల్లో అత్యాధునిక భద్రతా సదుపాయాలు

- సీఎం చంద్రబాబు ఆదేశాలతో 102 వాహనాల్లో
- ఎయిర్ బ్యాగులు.. సీట్ బెల్టులు.. ఫుట్‌రెస్టులు.. ఇతర సౌకర్యాల కల్పన
- తొలిదశలో 300 అధునాతన వాహనాల రెడీ
- మిగిలిన 200 వాహనాలు త్వరలో సిద్ధం
- నేడు నరసరావుపేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చే ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తల్లీబిడ్డల సురక్షిత ప్రయాణానికి '102 'తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాల సేవలకు ప్రభుత్వం కొత్త రూపునిస్తోంది. దేశంలోనే తొలిసారిగా తల్లీ బిడ్డల భద్రత, ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యాధునిక వాహనాలను కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొస్తోంది.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రూపురేఖలు, బ్రాండింగ్‌ను ఖరారు చేశారు. తల్లులు, నవజాత శిశువులు సులభంగా ఎక్కడం, దిగడం, ప్రయాణంలో భద్రత, అవసరమైన సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని వాహనాలు రూపొందిస్తున్నారు.

- మిగతా 2లో..



ప్రజాభూమి

మంగళవారం, ఆగస్టు 11, 2026



## సంపాదకీయం

### జార్ఖండ్ ఆందోళనపై దృష్టి సారించాలి !

**పరీక్ష ఏదైనా లీకులు సర్వ సాధారణం అవుతున్నాయి. లీకులు రాసిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఏదొకరంగా కష్టపడి పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది. కొందరు దగుల్బాజీలు కాసులకు కక్కుర్తి పడడంతో ఉజ్వల జీవితాన్ని విద్యార్థులు కోల్పోతున్నారు. మొన్నటి వరకు నీట్ గొడవ ముగిసిందనుకుంటే.. ఇప్పుడు జార్ఖండ్ గొడవ మొదలయ్యింది. ఇక్కడ ఉన్నది ఇండియా కూటమి ప్రభుత్వమే. సీఎం హేమంత్ సోరెన్ ప్రభుత్వం కూడా ఇందుకు బాధ్యత వహించాలి. అలాగే రాహుల్ కూడా దీనిని సమాధానం చెప్పాలి. కేంద్రంలో హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని అంటున్న రాహుల్ ముందు జార్ఖం+-డ్ వెళ్లి అక్కడి విద్యార్థులకు సమాధానం చెబితే బాగుండేది. పరీక్షలు ఏవైనా, ఎక్కడ లీకైనా పాలకులు బాధ్యత వహించాల్సిందే. కేంద్రంలో మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన తరవాత, పరీక్షల నిర్వహణకు ఎన్‌డీఏ సర్కార్ నడుం బిగించింది. నందన్ నీలేకన్ నేతృత్వంలో నిపుణుల కమిటీని వేసింది. లీకేజీ వీరులపై చర్యలు తీసుకునేలా చట్టం తెచ్చింది. పదికోట్ల వరకు జరిమానా, పదేళ్ల వరకు జైలు శిక్ష విధించనున్నారు. ఇప్పుడు దీనిని ఉపయోగించి జార్ఖండ్ దోషులపై తొలి చర్యకు ఉపక్రమించాలి. ఇందుకోసం రాహుల్ కూడా పట్టుబట్టాలి. కేవలం అమిత్ షా రాజీనామా చేయాలన్న రాజకీయ డిమాండ్‌తో పార్లమెంట్‌ను అడ్డుకుంటూ విలువైన ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. పార్లమెంట్ నడవకుండా చేస్తున్నారు. దీనిపై ఇప్పటికే కేంద్రం చర్యలు తీసుకున్నందున, ఇక జార్ఖండ్‌పై రాహుల్ దృష్టిసారిస్తే మంచిది.మరోవైపు జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ప్రారంభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర సిఐడి నమోదు చేసిన కేసు ఆధారంగా గత వారం ఇది ఎన్ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. విద్యార్థులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం, హేమంత్ సోరెన్ నేతృత్వంలోని జార్ఖండ్ ప్రభుత్వం నియామకాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిఐడి, ఇడి దర్యాప్తులకు అంగీకరించింది. విద్యార్థులతో జరిగిన సమావేశం అనంతరం మంత్రి సుదివ్య కుమార్ సోను మాట్లాడుతూ.. విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లలో దాదాపు 98 శాతం అంశాలను ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. 2023, 2025 సంవత్సరాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ నియామక పరీక్షలతో పాటు 14వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. అయితే సర్వీస్ కమిషన్ కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ పరీక్షను రద్దు చేయడం, అలాగే నియామక పరీక్షల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న అవకతవకలపై సిబిఐ దర్యాప్తు జరిపించాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించలేదు. మంత్రి సుదివ్య కుమార్ సోను ప్రకారం.. సిజిఎల్ పరీక్షను రద్దు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏకపక్షంగా అంగీకరించలేదని తెలిపారు. ఈ పరీక్ష హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాల పరిధిలో నిర్వహించబడిందనడం, ప్రభుత్వం స్వయంగా దానిని రద్దు చేయలేదని వివరించారు. అయితే ప్రభుత్వం తమ డిమాండ్లలో 98 శాతం అంగీకరించిందన్న వాదనను నిరసన చేస్తున్న విద్యార్థులు తిరస్కరించారు. విద్యార్థులు ప్రభుత్వ ప్రతిపాదనపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ సోమవారం 'విధానసభ ఘెరావ్' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. తమ ప్రధాన డిమాండ్ అయిన సిబిఐ దర్యాప్తును ప్రభుత్వం అంగీకరించలేదని విద్యార్థి నాయకులు పేర్కొన్నారు. తమ డిమాండ్లలో 98 శాతం నెరవేర్చామని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని వారు ఆరోపించారు. 13 పరీక్షలను రద్దు చేయాలని తాము డిమాండ్ చేయగా, ప్రభుత్వం కేవలం మూడు పరీక్షలను మాత్రమే రద్దు చేసిందని ఓ విద్యార్థి నాయకుడు పేర్కొన్నారు. అవకతవకలపై కేవలం సిఐడి దర్యాప్తుపైనే ఆధారపడటాన్ని కూడా విద్యార్థి నాయకులు విమర్శించారు. గతంలో సిఐడిపై పలు విషయాల్లో 'కప్పిపుచ్చే ప్రయత్నాలు' చేసిందనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. నియామక పరీక్షల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిజాలను వెలుగులోకి తీసుకురావడానికి, బాధ్యులను గుర్తించడానికి స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ అవసరమని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వానికి తమ డిమాండ్లను శాంతి యుతంగా వివరించాలని విద్యార్థి నాయకులు సూచించారు.సర్వీస్ కమిషన్ 14వ ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకల ఆరోపణలపై ఇడి రంగంలోకి దిగడంతో ఈ వ్యవహారం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకవైపు ప్రభుత్వం ఇడి, సిఐడి దర్యాప్తులకు అంగీకరించగా, మరోవైపు విద్యార్థులు మాత్రం సిబిఐ వంటి స్వతంత్ర దర్యాప్తు కోరుతూ తమ ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు న్యాయం జరిగేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అవకతవకకు కారకులైన వారిని ఊచలు లెక్కబెట్టేలా చేయాలి. అప్పుడే వారికి న్యాయం జరుగుతుంది. అలాగే ఇతరులకు తగిన గుణపాఠం కలిగేలా కొత్త చట్టం ద్వారా చర్యలు తీసుకోవాలి.**

## డీఎస్సీపై టీచర్లు తిరగబడినా గొడ్డలి పార్టీకి బుద్ధిరాలేదు

ఇ-కేవైసీ పూర్తి చేసిన అనంతరం నల్లజర్ల దుర్గా భవానీ అనే మహిళా రైతుకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాన్ని సీఎం జారీ చేశారు. రీసర్వే ప్రక్రియకు సంబంధించి కలిదిండిలో నిర్వహించిన గ్రామసభకు హాజరైనట్టుగా సీఎం రిజిస్టర్‌లో సంతకం చేశారు. అనంతరం ప్రజలు, రైతులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో, కేంద్రంలో డబుల్ ఇంజన్ సర్కారు బుల్లెట్ వేగంతో అభివృద్ధి చేస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులకు ఇచ్చిన భూమిని 22ఏలో పెడితే దానిని పరిష్కరించి వారికి పట్టాలు ఇచ్చాం. మీ భూమి మీ హక్కు దానిపై ఇతరులు పెత్తనం చేయడానికి వీల్లేదు. పాస్ పుస్తకాలపై గత పాలకులు ఫోటోలు ఎలా వేసుకుంటారు. 2019-24 మధ్య గత పాలకులు చేసిన విధ్వంసం కారణంగా రెవెన్యూ రికార్డులు ధ్వంసం అయ్యాయి. వారికి ఇష్టం లేని వ్యక్తుల భూముల్ని, ఆస్తుల్ని డిజిటల్ గా 22ఏలో పెట్టేసి వివాదాస్పదం చేశారు. 2024లో అధికారంలోకి రాగానే ఎక్కడికి వెళ్లినా భారీ ఎత్తున భూ ఫిర్యాదులు అందాయి. అప్పుడే వీటన్నిటినీ పరిష్కరించాలని నిశ్చయించుకున్నాం. ఒక్కొక్కటిగా వాటిని పరిష్కరిస్తున్నాం. సమస్యలు పట్టించుకోని వారికి ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. గత పాలకులు బటన్ నొక్కటం, పరదాల చాటున రావటం, సభలు పెట్టి చెట్లు నరికేశారు. ప్రజల సమస్యలు తెలుసుకోవాలనే ప్రతీ నెలా సమావేశాల ద్వారా వారిని కలుస్తున్నాం. కరెన్సీకి ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టా దారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రైతులకు, భూ యజమానులకు అందించాం. వచ్చే ఏడు నెలల్లో 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**రెవెన్యూ సంస్కరణలతో రైతులకు ప్రయోజనాలు :** "ఇప్పటి వరకూ 41 వేల ఎకరాల మేర భూ సమస్యలు క్లియర్ చేశాం. దీని ద్వారా 1.27 లక్షల మందికి పైగా రైతులు, పరిశ్రమలు, ప్రజలకు ప్రయోజన కలిగింది. 1.36 లక్షల ఎకరాలను ఫ్రీ హోల్డ్ చేశాం. ప్రతీ రైతుకు, భూ యజమానికి రాజ ముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలు జారీ చేసే వరకూ విశ్రమించం. భూమి తమదైనా వేర్వేరు ఇబ్బందులతో రైతులు, భూ యజమానులు ఇప్పటి వరకూ సమస్యలు ఎదుర్కొన్నారు.1బీ, అడంగల్, డీకేటీ, ఏఆర్సీ, ఇనామ్, సీలింగ్ లాంటి పాత భూమి రికార్డుల డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టాం. లింక్ డాక్యుమెంట్లన్నీ ఆన్ లైన్ ద్వారా అందిస్తాం. భూ రికార్డులను చట్టబద్ధంగా నవీకరించి ధృవీకరించే ప్రక్రియను పకడ్బందీగా చేస్తున్నాం. 9 లక్షల మందికి ఇప్పటి వరకూ ఆటో మ్యూటేషన్ సౌకర్యం కల్పించాం. రీసర్వే ప్రక్రియను రైతుల సమక్షంలోనే చేసి ఈకేవైసీ తీసుకున్న తర్వాతే రాజముద్రతో కూడిన పట్టా దారు పాస్ పుస్తకాలను ముద్రించి పంపిణీ చేస్తున్నాం. గ్రామ సభ నిర్వహించి పూర్తి పారదర్శకంగా పుస్తకాలను పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలన్నదే మా ఉద్దేశం. వివాదాలు తగ్గి లావాదేవీలు పెరుగుతాయి. ఐటీతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ను అనుసంధానించి ప్రజలకు సులభంగా పౌర సేవలు అందేలా చర్యలు చేపట్టాం. కొల్లేరు వద్ద తాగునీటి సమస్యను పరిష్కరించేలా రూ.36 కోట్లను కైకలూరుకు మంజూరు చేశాం. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో పదేపదే మరమ్మత్తులు వచ్చే రహదారులకు కూడా శాశ్వత పరిష్కారం ఉండేలా సిమెంట్ రోడ్లు వేయాలని ఆలోచన చేస్తున్నాం. గత పాలనలో గోతులు పడిన రోడ్ల గురించి ప్రశి?్నస్తే బటన్ నొక్కామని సమాధానం ఇచ్చేవారు. గత పాలన తాలూకు విధ్వంసపు గడ్డు రోజులను అధిగమించి క్రమంగా అభివృద్ధివైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం. 2019-24 మధ్య రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసమైంది, ఇప్పుడు పశ్చిమాసియాలో యుద్ధం లాంటి పరిస్థితులు ఆక్వా రంగాన్ని దెబ్బతీశాయి. కానీ కూటమి వచ్చాక ఆక్వాకు రూ.1.50 కు యూనిట్ చొప్పున రాయితీ విద్యుత్ ను జోన్ తో నిమిత్తం లేకుండా ఇస్తున్నాం. ప్రభుత్వానికి రూ.1150 కోట్ల అదనపు భారం పడినా.. దేశానికి ఆదాయం వచ్చేలా చేస్తున్న రైతుల కోసం దీనిని భరిస్తున్నాం. నాన్ ఆక్వా జోన్ పరిధిలోని 12,500 మంది రైతులకు కూడా కొత్తగా ఈ రాయితీ విద్యుత్ అమలు అవుతుంది." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**పరామర్శల పేరుతో గొడ్డలిపార్టీ నానాయాగీ :** " ఓ దౌర్భాగ్యపు పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది. గొడ్డలి పార్టీ వల్ల రాష్ట్ర ప్రజలు నష్టపోతున్నారు. నక్సల్స్ నాపై క్లైమోర్ మైన్స్ పేల్చినా కేవలం ప్రజల కోసమే రాజకీయాల్లో కొనసాగుతున్నాను. రాయలసీమలో ఫ్యాక్షన్, హైదరాబాద్‌లో మత విద్వేషాలను కూడా సమర్ధంగా నియంత్రించాం. ఆ తర్వాతే రాష్ట్రంలో అభివృద్ధి జరిగి సంపద పెరిగింది. అంతర్జాతీయ స్థాయి కంపెనీలు వచ్చాయి. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ వల్ల గంజాయి, రౌడీ బ్యాచ్ కారణంగా అరాచకాలు జరిగాయి. మేం అధికారంలోకి వస్తూనే గంజాయి పంటను నిర్మూలించాం. దేవరపల్లి వద్ద పొగాకు రైతుల పరామర్శకు వెళ్లి నానా యాగీ చేశారు. స్వైర విహారం చేశారు. రోడ్లపై ప్రమాదకరంగా మోటారు సైకిళ్లతో సర్కస్ చేస్తూ భయపెడుతున్నారు. రైతుల పొగాకు మొత్తం తొక్కించారు. పొగాకు కేజీకి రూ.10 చొప్పున సబ్సిడీ ఇవ్వటంతో పాటు బ్యారెన్ కు రూ.50 వేల రుణం ఇప్పించేలా కేంద్రంతో మాట్లాడాం. తప్పు చేస్తే మా పార్టీ వ్యక్తులైనా చర్యలు తీసుకుంటున్నాం. గుంటూరులో ఓ మహిళపై అసభ్యంగా ప్రవర్తించారని టీడీపీ నేతను సస్పెండ్ చేశాం. కేసు పెట్టి విచారణ చేస్తున్నాం. శ్రీకాకుళంలో ఓ మాజీ మంత్రి కొడుకు బైక్ తో గుద్ది ఓ వ్యక్తిని చంపేస్తే అతన్ని పరామర్శించడానికి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వెళ్లి అరాచకం చేశారు. ప్రధాన మంత్రి పర్యటన ఓ వైపు ఉంటే రోడ్లపై గంటలు గంటలు ర్యాలీ చేశారు. ఓ మహిళా పోలీసు అధికారిపై దాడి చేశారు. తిరిగి పోలీసులపై నెపం వేశారు. మెగా డీఎస్సీ ద్వారా 15 వేల టీచర్ల పోస్టులు భర్తీ చేస్తే దానిపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. పూర్తి మెరిట్ తో ఉద్యోగాలు సంపాదించిన యువతను కించ పరిచేలా గొడ్డలి పార్టీ వ్యవహరిస్తోంది. ఢిల్లీలో నీట్ పరీక్ష పేపరు లీక్ అయితే..ఇక్కడ కూడా లోకేష్ రాజీనామా చేయాలని అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు. మెగా డీఎస్సీ లో ఉద్యోగాలు పొందిన టీచర్లు రోడ్లపైకి వచ్చి ర్యాలీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. పాఠాలతో పాటు గుణపాఠాలు కూడా చెబుతామని వాళ్లు హెచ్చరించారు. కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద గొడ్డలి పార్టీకి వ్యతిరేకంగా టీచర్లు ఆందోళన చేశారు. ఇంత చేసినా ఆ పార్టీకి బుద్ధిరావటం లేదు. ఇంకా ఆందోళన చేస్తాం, రోడ్లపై స్వైరవిహారం చేస్తామంటున్నారు. రప్పా రప్పా అంటూ గొడ్డలి పార్టీ రౌడీలు, గంజాయి బ్యాచ్ లు ప్రజలకు నిద్ర లేకుండా చేస్తారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కడితే అది నేనే కట్టాను అంటున్నాడు. పోలవరం పూర్తి అయితే అది కూడా నేనే చేశానంటాడు. అమరావతి నిర్మిస్తే అది కూడా నేనే అంటాడు. అభివృద్ధి పనులు పూర్తి చేసి మేం ఆనందిస్తుంటే.. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు విధ్వంసం చేసేసి ఆరోపణలు చేస్తున్నాడు. ఎవరు ప్రజలకు ఇబ్బంది కలిగించినా వదిలి పెట్టేది లేదు." అని ముఖ్యమంత్రి అన్నారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశారు. వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సీఎస్ సాయి ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మి, ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

## ఇతను అధికారేనా..?

**కాబట్టి ఇతనికి చట్టం ధర్మం న్యాయం అన్న సహజ న్యాయ సూత్రాలు ప్రభుత్వ బాధ్యతలు విధులు నిధులన్నవి ఏమిటి ఎక్కడ ఎలా ఏవిధంగా ఎప్పుడు ఎందుకు వినియోగించలో పూర్తిగా అవగాహన కలిగి ఉండబడిన శారీరక మానసిక స్తితి కలిగిన స్థిత ప్రజ్ఞుడని అనడంలో తప్పేమి కాదని చెప్పాలి.** "Justice delayed is justice denied **"న్యాయం ఆలస్యమైతే, అది న్యాయం నిరాకరించబడటంతో సమానం" అనేది ఒక న్యాయ సూత్రం. దీని అర్థం ఏమిటంటే , నష్టపోయిన పక్షానికి చట్టపరమైన పరిష్కారం లేదా న్యాయపరమైన ఉపశమనం అందుబాటులో ఉన్నప్పటికీ, అది సకాలంలో అందకపోతే, వాస్తవానికి వారికి ఎటువంటి పరిష్కారం లేనట్టే .అలాగే న్యాయం ఆలస్యమైతే న్యాయం నిరాకరించబడినట్లే లేదా ఆలస్యంగా అందే న్యాయం అన్యాయంతో సమానమని భారత దేశ న్యాయ శాస్త్రం చాలా స్పష్టంగా చెప్పబడింది.ఇక్కడ ప్రస్తుతం చర్చించు కుంటున్న వ్యక్తి అధికారి హోదాలో తన సహజ న్యాయ సూత్రాన్ని విస్మరించి అధికారం ఉందనే అహం అధికార దర్పం ప్రదర్శించి తాను ఏ శాఖ కోసం పనిచేయవలసి ఉందో ఆ శాఖ ఏ ఉద్దేశ్యం తో నెలకొల్ప బడిందొ ఆ శాఖకు అను సంధాన కర్తగా ఉన్న సమాజానికి నాలుగో స్తంభ మైన పత్రికా వ్యవస్థ ను ,పత్రికా విలువలను దిగజార్చే ప్రయత్నం తో పాటు పత్రికల పట్ల వివక్ష , చులకన , అవహేళన చేయడమే అన్న అనుమానాలకు దారితీస్తున్నాయి చెప్పడంలో తప్పేమి కాదనే భావన వ్యక్తం చేస్తున్నట్లు అనిపిస్తుంది.**

ఇంతకీ ఎవరు ఈ అధికారి,ఈ అధికారి చేససింధి మానవ తప్పిదమా లేక కావాలనే తప్పుడు పనులు చేసాడా లేక తనను ఏమి చేయలేరన్న ధీమానా లేక తన కులపొల్ల బలం డైరెక్టరేట్ లో ఉందని అహమా లేక ఆశాఖ లో ఎలా ఏమి చేసిన అడిగేవారు ఉండరని అలుసా అన్న భిన్నమైన ప్రశ్నలు తలెత్తే లా చేస్తున్న. నాటి సమాచార పౌర సంబంధాల శాఖ శ్రీసత్యసాయి జిల్లా అధికారి నేటి చిత్తూరు జిల్లా సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ వేలాయుధం అవినీతి చరిత్ర ఎంత రాసినా ఎంత వివరించిన అతనిపై అణువంత కూడా ఆలోచన చేయలేని అసమర్థ అధికారుల పాలన చూస్తుంటే ఆసహ్యాహించుకోవాల లేక అదే నేడు నడుస్తున్న అందరూ మెచ్చే అద్భుతమైన పాలన అనుకోవాలో అర్థం కానీ పరిస్థితి నేడు దాపరించడం ఈ పత్రికా వ్యవస్థ చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పక తప్పడం లేదు. ఇక వేలాయుధం చేసిన అపవిత్రపు అవినీతి పనుల వివరాలలోకి వెళితే అందరూ ఈ విషయాలు తెలుసుకుని సంబ్రమాచ్చర్య పడాల్సి వస్తుంది.

ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు (Right to Information). సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్ళినా పనిచేయించుకోవటం, తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టటం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని, ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ఏ ప్రభుత్వ యంత్రాంగము వద్దనున్న సమాచారమునైనను సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము 2005 కల్పించుచున్నది. అంటే, సదరు సమాచారమును కలిగిన పనులు, పత్రాలు, రికార్డులు తనిఖీ చేసేందుకు, వాటి యొక్క నోట్సు తీసుకొనేందుకు, ధ్రువీకృత ప్రతులు పొందేందుకు, ఏదైనా పదార్థము యొక్క ధ్రువీకృత నమూనాలు పొందేందుకు, కంప్యూటర్ లేదా ఏదైనా పరికరములో నిక్షిప్తము చేయబడిన సమాచారమును డిస్కెట్లు, ఫ్లాపీలు, టేపులు, వీడియో కేసెట్లు లేదా ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపములో గాని లేదా వాటి ప్రింట్లు గాని పొందేందుకు లేదా సమాచారమును సేకరించుకొనే హక్కును సమాచార హక్కు చట్టము అందుబాటులోకి తెచ్చింది. అలాగే సమాచారం ఇచ్చేందుకు చట్టంలో నిర్దేశించిన రుసుం మినహా ఇతరత్రా ఎలాంటి అదనపు ఫీజు దరఖాస్తుదారుల నుంచి వసూలు చేయకూడదని సమాచార ప్రధాన కమిషనర్ తేల్చి చెప్పారు.సాధారణంగా దరఖాస్తు రుసుం 10 రూపాయలు వసూలు చేయాలి. ఇది కాక ముద్రణ రూపంలో సమాచారాన్ని ఇస్తే ప్రతి పేజీకి రూ. 2 చొప్పున ఫోటోస్టాట్ ఖర్చుల్ని కూడా వసూలు చేయవచ్చు.కొన్ని ప్రత్యేక కేసుల్లో మాత్రం దీనికి మినహాయింపు ఉంటుందని సమాచార కమిషనర్ పేర్కొన్నారు. ప్రత్యేకంగా పుస్తకాలు, మ్యాప్‌లు, ప్లాన్లు, డాక్యుమెంట్లు సమకూరిస్తే ఇందుకు సంబంధించిన రుసుంను దరఖాస్తుదారుడి నుంచి వసూలు చేయవచ్చు. అలాగే సమాచారాన్ని తపాలా ద్వారా పంపితే అందుకయ్యే ఖర్చుల్ని కూడా దరఖాస్తుదారుడే చెల్లించాల్సి ఉంటుంది.ఇది భారత ప్రభుత్వం అమలులోకి తీసుకవచ్చిన చట్టం.కానీ వేలాయుధం తన అవినీతి అనుకోవాలో లేక అహంకారమనుకోవాలో ఆ శాఖ అధికారులకెరుక అయినప్పటికీ ఇక్కడ సదరు దరఖాస్తు దారుడిని ఒక పేజీకి 3రూపాయలు చొప్పున చెల్లించాలని అధికారిక ఉత్తర్వుల ద్వారా సమాధానం ఇవ్వడం చూసి అవాక్కయ్యే పరిస్థితి దాపురించింది. అంటే ఇక్కడ 2రూపాయల 3 రూపాయల అన్నది వింతలా అనిపించకపోవచ్చు ప్రభుత్వం దృష్టిలో అవినీతి అశ్రద్ధ ,అలసత్వం ,లెక్కలేనితనం,అహంకారం,నిరంకుశత్వం, నిర్లక్ష్యం వంటివన్ని కూడా క్షమించరానివే.ఒక నిరుపేద తన బక్క చిక్కిన బ్రతుకులో పొట్టకూటి ఒక్క రూపాయి తేడా చేసిన అత్యంత క్షమించరాని నేరం క్రింద పరిగణించి పెద్ద పెద్ద శిక్షలు వేసే ప్రభుత్వం లో పేదల రక్తం చిందించి పన్నుల రూపంలో చెల్లించిన వాటిని అధికార యంత్రాంగం అన్న పేరుతో ఏసీ గదులు, ఖరీదయిన కార్లు సార్ కాలు మోపితే ఒక అటెండర్ సార్ కి దాహం వేస్తే ఒక అటెండర్ ఇలా విలాసవంతమైన సౌకర్యాలు ఇస్తున్నది ప్రజా సేవకుడని ప్రభుత్వం ప్రజల భావన.మరి అలాంటి సేవకుడు తలకెక్కిన గర్వంతో అటు అన్నం పెట్టే ఉద్యోగ ధర్మాన్ని విడనాడి ఇటు తన అవినీతిని కప్పిపుచ్చుకునే ప్రయత్నం లో బాగంగా అధికార దుర్వినియోగంకు పాల్పడడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న పత్రికా వ్యవస్థ లనుండి వ్యక్తం అవుతోంది.

ఇక ఈ వేలాయుధం తీరు ఒకెత్తయితే ఇలాంటి అవినీతి అధికారుల పర్యవేక్షణ కొరకు జోన్ 4 కడప కేంద్రంగా ఒక ప్రాంతీయ సంయుక్త సంచాలకులు అని ఆయనను సమాచాద శాఖ ఆర్జేడీ అని హోదా కల్పిస్తూ నియమించడం ఈ శాఖ పుట్టినతొలినాళ్ళ నుంచి ఉంది ఆయన లేదా ఆమె ఆ జోన్ పరిధిలో ఆయా కింది స్థాయి అధికారుల మీద పిర్యాదులు ,అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు వాటిపై సమగ్ర విచారణ జరిపి ఆ విచారణ లో వాస్తవ అవాస్తవాలు తెలుసుకుని జరిగిన లోటుబాట్లను బట్టి ఏ రకమైన చర్యలు తీసుకోవాలనేది ఆయన లేదా ఆమె విచక్షణాధికారాన్ని బట్టి ఉంటుంది కానీ ప్రస్తుతం చర్చించుకుంటున్న అధికారి వేలాయుధం ఒక ప్రభుత్వ ఉద్యోగి ఏ తప్పులు చేయకూడదో వాటికి మించి చేసినా కూడా సదరు ఆర్జేడీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి దాదాపు ఐదు సంవత్సరాలుగా తప్పు చేసిన వేలాయుధం పై చర్యలు తీసుకోక పొగ ప్రమోషన్స్ ఇచ్చి అదే జోన్ లో ఆయన అవినీతి సేవలు ఇంకా ఈ పత్రికా వ్యవస్థ కి ఈ సమాజానికి కావాలని అనుకోవడం చూస్తుంటే ఈ ఆర్జేడీ కూడా ఆ అవినీతి సామ్రాజ్యం లో పాలు పంచుకున్నాడా లేక వేలాయుధం దగ్గర ఆర్జేడీ కి సంబందించిన విలువైన సమాచారం దాగి ఉందా లేక ఈ సమాచార శాఖ తీరే ఇంతేనా అన్న భిన్నమైన ప్రశ్నలు తలెత్తున్నాయి. అలా ఎందుకు అనాల్సి వస్తుందయ్యా అంటే ఆజోన్ ఆర్జేడీ నివాసం ఉండేది ఒక జిల్లా కార్యాలయం ఉండేది ఇంకో జిల్లా కాబట్టి ప్రతిరోజూ కార్యాలయం కు రాకుండా అక్కడ ఉన్న ఆర్జేడీ కార్యాలయ సిబ్బంది కే అప్పగించారని అక్కడ వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న చందాన కార్యాలయ పనితీరు ఉండడం దానికి తోడు ఆ ఆర్జేడీ కూడా కేవలం తనకు నచ్చిన మెచ్చిన వారు ఎన్ని తప్పులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్న ఆరోపణలు లేకపోలేదు. ఇలాంటి వి జోన్ 4 పరిధిలో బోలెడు యదార్థ సంఘటనలు ఉన్నా కొన్ని అంతర్గతంగా బైటికి రానివి కూడా ఉన్నా అవి ఆ జోన్ కార్యాలయ అధికారి చేతివాటం ఒక వైపు అలసత్వం మరోవైపు వెరసి వేలాయుధం లాంటి అవినీతి పరులకు అందివచ్చిన అవకాశం గా మారిందనేది నిత్య సత్య మైనదని ఆ జోన్ పరిధిలో జరిగిన కొన్ని సంఘటనలను బట్టి చెప్పవచ్చు. ఇక అక్కడ ఎన్ని పిర్యాదులు చేసినా సమాచార హక్కు చట్టం ద్వారా అనేక అవినీతి పనులు ,అడ్డగోలు విధానాలపై ఆ శాఖ డైరెక్టరేట్ కార్యాలయం లో వినతి పత్రాలు ఇచ్చినా అవి బుట్టదాఖలు అయ్యాయే తప్ప అంగుళం కూడా ముందుకు కదలని పరిస్థితి. కారణం ఆడిషనల్ డైరెక్టర్ ఇంచార్జి గా ఉన్న మేడం స్వర్ణలత అవినీతి అంతులేని కథలా ఉండడం ఇంకో కారణం.ఇంకో వైపు ఒకే సామాజిక వర్గానికి చెందిన అవినీతి లో ఆరితేరిన అధికార బృందం ఉండడం ఈ సమాచార శాఖ కు అనుసంధానం గా ఉన్న పత్రికా వ్యవస్థ చేసుకున్న దౌర్భాగ్యమని చెప్పాలి.

## పొగాకు రైతులకు ప్రభుత్వం అండ

ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి హయాంలో పొగాకు ధరలు తగ్గినా, చేసిందేమీ లేదని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ హయాంలో కేవలం 11 మిలియన్ కిలోలు మాత్రమే మార్క్‌ఫెడ్ ద్వారా కొన్నారని ప్రస్తావించారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడే పొగాకు రైతులకు మేలు జరిగిందని తెలిపారు. రైతులు ఈ విషయం గుర్తించాలని.. వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. పొగాకు నాణ్యత నిర్ధారణ కోసం ఐదుగురు సభ్యుల కమిటీ వేశామని వెల్లడించారు. గ్రేడ్ తక్కువని చెప్పి వ్యాపారులు ఇష్టారాజ్యంగా చేసేందుకు వీల్లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## అమిత్ షా వివరణ ఇవ్వాల్సిందే

ఢిల్లీ ఘటనపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమాధానం చెప్పి తీరాల్సిందేనని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. విద్యార్థులపై దాడి ఘటనపై ప్రకటన ఇవ్వడానికి ఆయన పార్లమెంట్‌కు రావాల్సిందేనని పట్టుబట్టారు. పోలీసుల దాడిలో యువతులు, మైనర్లు గాయపడ్డారని అన్నారు. కాల్పులపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జరిపిన దాడిపై ఎందుకు మౌనంగా ఉంటున్నారంటూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఈ 'నేరం'పై ఆయన సమాధానం చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో శనివారం జరిగిన 'ఛాత్రోంకీ గూంజ్' కార్యక్రమంలో ఓ విద్యార్థి నీట్‌కు సన్నద్ధమైన తాను సర్వం కోల్పోయానని, తనకు ఏ అవకాశాలు మిగల్లేదని ఆవేదనతో తెలిపాడని రాహుల్ వెల్లడించారు. దిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద విద్యార్థుల ఆందోళన ముగిసి చాలా రోజులవుతునప్పటికీ ఇప్పటి వరకూ వారిపై పోలీసుల దాడికి సంబంధించి అమిత్ షా నోటి నుంచి ఒక్క మాట కూడా పెగల్లేదని రాహుల్ విమర్శించారు. మరోవైపు విద్యార్థులకు క్షమాపణ చెప్పడానికి బదులు వారిని క్షమిస్తున్నానంటూ ప్రధాని మోదీ తీరిక లేకుండా ఉన్నారని ఆక్షేపించారు.

## దైవ నామాలను అపహాస్యం చేయొద్దు

మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని అన్నారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న వారి తీరు ధార్మిక విశ్వాసాలకు విఘాతం కలిగించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం అపహాస్యం చేయడమే కాదని, మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టే కుట్రపూరిత ఆలోచన అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ధార్మిక విశ్వాసాలతో ముడిపడిన అంశాలను చులకన చేసే ఇలాంటి చర్యలను సహించకూడదని స్పష్టం చేశారు. రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరూ కూడా దైవ నామాలు, మంత్రాలు, స్తోత్రాలను అపహాస్యం చేసేందుకు వినియోగించవద్దని ఆయన హితవు పలికారు. భక్తికి సంబంధించిన పవిత్రమైన విషయాలను గౌరవించడం అందరి బాధ్యత అని ఆయన సూచించారు. ఈ మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

## దేశంలోనే తొలిసారిగా 'తల్లీబిడ్డ"ఎక్స్ ప్రెస్ వాహనాల్లో అత్యాధునిక భద్రతా సదుపాయాలు

ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లే సమయంలో తల్లి, శిశువులకు ఎదురయ్యే రవాణా సమస్యను తొలగించడం, ప్రసవానంతర సంరక్షణను మెరుగుపరచడం, అధిక ప్రమాద (హైరిస్క్) గర్భిణులకు అవసరమైన సమయంలో రవాణా అందించడం ద్వారా మాతా, శిశు మరణాలను తగ్గించడమే ఈ సేవల ప్రధాన లక్ష్యం. కొత్త వాహనాల ప్రారంభ కార్యక్రమం ఆగస్టు 11న నరసరావుపేటలో జరగనుంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నూతన వాహన సేవలను ప్రారంభించనున్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ కార్యక్రమానికి అనుగుణంగా జిల్లాల్లోనూ కొత్త వాహనాల సేవలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు గర్భిణులకు మాత్రమే సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి. ఈ మేరకు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ ఓ ప్రకటన నేడొక ప్రకటన జారీ చేశారు. మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ఈ సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవిశీ చిన వారికి మాత్రమే ఉచిత వాహన సదుపాయశీ :** రాష్ట్రవ్యాప్తంగా '102 ' (తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలు) సేవల్ని ఆధునిక విధానం మరింత విస్తరించేందుకు ప్రభుత్వం మొత్తం 500 వాహనాలను సమకూర్చుతోంది. తొలిదశలో 300 వాహనాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. మిగిలిన 200 వాహనాలను త్వరలో అందుబాటులోనికి రానున్నాయి. సదరు జిల్లాల్లో ప్రసవాల ఆధారంగా ఈ వాహనాలు కేటాయించారు. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవించిన తల్లి, నవజాత శిశువును ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చే డ్రాప్‌బ్యాక్ సేవపూర్తిగా ఉచితం. తల్లితోపాటు ఇద్దరు సహాయకులు కూడా ప్రయాణించవచ్చు. అధిక ప్రమాద గర్భిణులు, తీవ్ర రక్తహీనతతో రక్తమార్పిడి అవసరమైన గర్భిణులకు ప్రత్యేక పికప్, డ్రాప్‌బ్యాక్ సేవలు అందిస్తారు. 2025--26లో '102 ' సేవల ద్వారా 2,05,914 ప్రయాణాలు నిర్వహించారు. ఇందులో 1,65,093 ప్రసవానంతర డ్రాప్‌బ్యాక్ ప్రయా ణాలు, 40,821 హైరిస్క్ గర్భిణుల రవాణా సేవలు ఉన్నాయి. వీటి నిర్వహణ బాధ్యతలను ఏశీఅంశీతీఱబఎ శీట విద్యవేద ఫౌండేషన్ అండ్ మెసర్స్ శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ (vvf-stt consortium)కు తాజగా ప్రభుత్వం అప్పగించిశీది. ఈ సంస్థనే సొంత వాహనాలను నడుపుతోశీది. 2026--27 ఆర్థిక సంవత్సరంలో '102' 'సేవల కోసం ప్రభుత్వం రూ.37.40 కోట్ల ప్రతిపాదిత బడ్జెట్‌ను కేటాయించింది.

**భద్రతకు అధునాతన ఫీచర్లు :** కొత్త వాహనాలు ఎయిర్ కండిషన్డ్ ఎస్‌యూవీ/ఎంయూవీ తరహాలో ఉంటాయి. గర్భిణులు, బాలింతలు సులభంగా ఎక్కేందుకు ప్రత్యేక ఫుట్‌రెస్టులు, లోపల పట్టుకునేందుకు హ్యాండ్‌రెయిల్స్ ఏర్పాటుచేశారు. దురదృష్టవశాత్తు జరిగే రోడ్డు ప్రమాదాల్లో రక్షణగా ఉండేశీదుకు వాహనాల పక్కల కలిపి ఆరు ఎయిర్ బ్యాగులు ఉన్నాయి. వెనుక సీట్లకు సీట్‌బెల్టులు , రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, చైల్డ్ లాక్ స్లైడింగ్ డోర్లు, ఏబీఎస్, ఈబీడీ, ఈఎస్‌పీ, 80 కి.మీ. వేగం దాటితే హెచ్చరించే స్పీడ్ అలర్ట్, అగ్నిమాపక పరికరాలు ఉన్నాయి. వాహనాల్లో ఉష్ణోగ్రత నియంత్రణతో కూడిన ఏసీ ఉంటుంది. నవజాత శిశువుకు అనుకూలమైన ఉష్ణోగ్రత ఉండేలా దీనిని రూపొందించారు.

**అత్యవసరమైతే.. ఎస్ఓఎస్ :** గర్భిణి కూర్చున్న సీటు వద్దే ఎమర్జెన్సీ ఎస్ఓఎస్ బటన్ ఏర్పాటు చేశారు. నొక్కగానే 102 కాల్‌సెంటర్‌కు సమాచారం చేరుతుంది. వాహనం ఉన్న ప్రదేశాన్ని లైవ్ జీపీఎస్ ద్వారా కంట్రోల్ సెంటర్‌కు పంపే వీలుంది. అవసరమైతే సమీప ఆరోగ్య కేంద్రాలతో సమన్వయం చేసి వైద్య సహాయం అందిస్తారు. వాహనాల్లో ఏఐఎస్--140 ప్రమాణాలకు అనుగుణమైన జీపీఎస్/వీఎల్‌టీడీ ట్రాకింగ్ వ్యవస్థ ఉంటుంది. జీపీఎస్‌తో పాటు భారత ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ నావిక్ ద్వారా ద్వంద్వ ఉపగ్రహ కవరేజీ లభిస్తుంది. డ్యూయల్ సిమ్ 4జీ, నెట్‌వర్క్ లేని సమయంలో సమాచారాన్ని నిల్వ చేసే ఆఫ్‌లైన్ డేటా సదుపాయం, బ్యాకప్ బ్యాటరీ ఏర్పాటు చేశారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
మంగళవారం, ఆగష్టు 11, 2026



# ఇంటింటికీ ,అభివృద్ధి, సంక్షేమం

**అదే రెండేళ్ల ప్రభుత్వ పాలనపై ప్రజల నమ్మకం**

**ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



జగ్గయ్యపేట, ప్రజాభూమి

ఇంటింటికీ అభివృద్ధి సంక్షేమం అందించి రెండేళ్లుగా ప్రభుత్వం పై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే నని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలోని 18వ వార్డు మార్కండేయ బజారులో 30, 31వ బూత్‌ల పరిధిలో సోమవారం "ఇంటింటికీ రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి క్షేమసమాచారాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులోని కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, బోర్లు, సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ వాటి పరిష్కారానికి కృషి చేస్తాన ని హామీ ఇచ్చారు.అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృ త్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేయడంతో పాటు, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజల అభిప్రాయాలను తెలుసు కోవడం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు,సొసైటీ చైర్మన్ చిల్లపల్లి లక్ష్మణరావు, కౌన్సిలర్లు ఇర్రి నరసింహారావు, నేతలు మారేపల్లి శౌరి, కర్ల జోజి, షేక్ ఖాసిం, బూత్ ఇన్చార్జి షేక్ ఖాసిం, కేడీఆర్, కలాం, రామకృష్ణ, పొట్టబత్తిన గురునాథం, యలమందయ్యా, వరగాని సుధాకర్ ,పిల్లల మర్రి మల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ హెచ్ఐవీ స్థితిని తెలుసుకో వాలి: జిల్లా కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్క రూ తమ హెచ్ఐవీ స్థితిని స్వచ్ఛందంగా తెలుసు కోవాలని కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ సూచిం చారు. సోమవారం స్థానిక మచిలీపట్నం కలెక్ట రేట్‌లో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రచురించిన "ఆరోగ్యకరదీపిక" పుస్తకాన్ని మరియు గోడపత్రికను కలెక్టర్ బాలాజీ ఆవిష్క రించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ.. సమాజంలో హెచ్ఐవీపై ఉన్న అపో హలను తొలగించి, అవగాహన పెంపొందించ డంలో ఇటువంటి ప్రచార సామగ్రి ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.జిల్లా వైద్యాధి కారి డా.పి. యల్. దయాకర్:"ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియం త్రణ సంస్థ సహకారంతో కృష్ణా జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్న



'Intensi fied IEC' (సమగ్ర ప్రచార, సమాచార) సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలి. జిల్లా వ్యాప్తంగా అందు బాటులో ఉన్న ఆరోగ్య సేవలు, సమాచారాన్ని ఉపయో గించుకుని అవగాహన పెంచుకోవాలి."జిల్లా లెప్రసీ, ఎయి డ్స్, టీబీ నివా రణ అధికారి డాక్టర్ అంబటి వెంకట్రావు:"హెచ్ఐవీ నివారణపై స్పష్టమైన అవగా హన కలిగి ఉండటం ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వచ్చు. సరైన సమా చారం, సరైన జీవనశైలితో మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి."ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ పి. కిరణ్, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ కాలింగ్ రవికుమార్ మరియు పలువురు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

పోలీసులకు, వైసీపీ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు నాయకులు మధ్య వాగ్వివాదం..ర్యాలీకి, అనుమతులు లేవు, ర్యాలీ నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తానంటూ హెచ్చరించిన పోలీసులు.. పోలీసుల ఆదేశాలు లెక్క చేయకుండా యదావిధిగా, నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీఎస్సీ అవకతవకులపై లోకేష్ రాజీనామా చేయాలని, కుటుంబ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగ భృతి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని, కృష్ణా డెల్టాకు సాగునీరు కోరుతూ కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరసన ర్యాలీని అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు , స్థానిక రైతులు ప్రజా ప్రతి ని ధులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నిర్వ హిం చారు.. ర్యాలీ కి అనుమతులు లేవు, అనుమతులు లేకుం డా నిర్వహిస్తే, అరెస్టులు, కేసులు నమోదు చేస్తాం, అంటూ హెచ్చ రించి, వైసీపీ కార్యాలయం చుట్టూ పోలీసులు మోహ రించారు.. పోలీసు ఆంక్షలు లెక్కచేయకుండా, యధావిధిగా వైసిపి కార్యాలయం వద్ద నుంచి వైసిపి నాయ కులు కార్యక ర్తలు అభిమానులు కలిసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోగా డియస్సీలో జరిగిన అవకతవకలు పూర్తి, బాధ్యతలు వహించి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి, లేకపోతే, సిబిఐ విచారణ ఆదేశించాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మరియు కృష్ణా డెల్టా ప్రాంతమంతా సాగునీరు సరఫరా చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు..అనంతరం దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరియు దివంగత మంత్రి సింహాద్రి సత్యనారాయణ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు..కూటమి ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు విధించినా, రైతులు కోసం, నిరుద్యోగులకోసం ఉద్యమాలు చేస్తోందో ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..ఈ సందర్భంగా సింహాద్రి రమేష్ బాబు మీడియాతో మాట్లాడు తూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కృష్ణా డెల్టాకు సాగునీరు అందించకపోతే అవనిగడ్డ నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజీ వరకు పాదయాత్ర చేసి నిద్రపోతున్న కూటమి ప్రభుత్వాన్ని నిద్ర లేపుతామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు..ఈ ర్యాలీలో భాగంగా రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు మీడియాతో మాట్లాడుతూ డీఎస్సీలో అక్రమాలపై నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని, దివిసీమకు సాగునీరు అందించాలని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..ఈ నిరసన ర్యాలీలో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మాజీ సర్పం చులు వార్డు మెంబర్లు, వివిధ హోదాలోని రాష్ట్ర, జిల్లా, మండ ల, గ్రామ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, విద్యార్థులు, యువత, నిరుద్యోగులు, రైతులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి





**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి**


**పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రజా ఉద్యమాలను అణచాలని చూస్తే కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారు**


**జగ్గయ్యపేట వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**

**20 25 డిఎస్సి అక్రమాలపై జగ్గయ్యపేటలో మగ్గుమన్న నిరుద్యోగులు యువత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగ్గయ్యపేటలో భారీ ర్యాలీ**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరుద్యోగులు యువత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో జగ్గయ్యపేటలోభారీ ర్యాలీ నిర్వహించారు.2025 డీఎస్సీ నియామకాల్లో జరుగుతున్నాయని నిరుద్యోగులు, విద్యార్థులు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలపై జగ్గయ్యపేటలో జరిగిన భారీ నిరసన ర్యాలీ సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి డీఎస్సీ పై జరిగిన అవకతవకల గురించి విజ్ఞాపన పత్రాన్ని అందజే శారు అనంతరం విగ్రహం ఎదురుగా మానవహారం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వ ర రావు మాట్లాడుతూకూటమి ప్రభుత్వానికి ఒకటే ప్రశ్న.. ఇది మెగా డీఎస్సీనా? లేక నిరు ద్యోగుల జీవితాలతో ఆడుకున్న దగా డీఎస్సీనా?" అని ప్రశ్నించారు._డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ నిరుద్యోగులు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారని, వాటిపై ప్రభుత్వం ఎందుకు సమగ్ర విచారణకు ఆదేశించడం లేదని నిలదీశారు.టీచర్ పోస్టులు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పోస్టులు అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తుంటే ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? నిజంగా తప్పు జరగకపోతే విచార ణకు ఎందుకు భయపడుతున్నారు?" అని ప్రశ్నించారు. మెరిట్ లిస్టులో పేరు వచ్చినా ఉద్యోగం రాని పరిస్థితులు ఎందుకు వచ్చాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా జిల్లాలో నవీన్ అనే అభ్యర్థికి మెరిట్ లిస్టులో మొదటి పేరు వచ్చినప్పటికీ ఉద్యోగం రాని పరిస్థితి ఉందని చెబుతున్నారు. ఇది నిజమైతే దానికి బాధ్యులు ఎవరు? నిరుద్యోగి జీవితంతో ఆడుకున్న వాళ్లు ఎవరు? ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి" అని అన్నారు.వాట్సాప్ కాల్స్‌తో ఉద్యోగాల బేరాలు చేస్తున్నారనే ఆరోపణలపై సమాధానం చెప్పాల న్నారు. డీఎస్సీ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వాట్సాప్ కాల్స్ ద్వారా అభ్యర్థులతో బేరసారాలు చేస్తున్నారని, ప్రభుత్వ ముద్రలు ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తన్నీరు నాగేశ్వరరావు ఆరో పించారు .ఉద్యోగం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి చదువు కున్న నిరుద్యోగ యువతను మోసం చేయడానికి ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోం. ప్రభుత్వ ముద్రలు, అధికారిక పేర్లు ఉపయోగించి ఎవరైనా మోసాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలి" అని డిమాండ్ చేశారు.లోకేష్ గారూ..బాధ్యత మీది కదా?"డీఎస్సీ వ్యవహారంలో ఆరోప ణలు వస్తుంటే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎందుకు స్పందించడం లేదనీ అన్నారు. నిరుద్యోగుల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలి" అని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు._"మీరు చెప్పింది మెగా డీఎస్సీ. కానీ నిరుద్యోగులు చెబుతున్నది దగా డీఎస్సీ. మీరు చెప్పింది ఉద్యోగాల జాతర. కానీ యువత అడుగుతున్నది మా ఉద్యోగాలు ఎక్కడ? మీరు ఇచ్చిన హామీలు ఎక్కడ?" అని ప్రశ్నించారు.ర్యాలీ సందర్భంగా పోలీసుల తీరుపై తన్నీరు ఆక్షేపణపర్మిషన్ కోసం చలానా కట్టించుకుని.. మళ్లీ పర్మిషన్ లేదంటారా అని ప్రశ్నించారు. జగ్గయ్యపేటలో నిరసన ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు వ్యవహరించిన తీరుపై తన్నీరు నాగేశ్వరరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ర్యాలీకి పర్మిషన్ కోసం చలానా కట్టించుకున్నారు. ఆ తర్వాత పర్మిషన్ లేదని చెప్పడం ఏమిటి? మైక్, బైక్ తాళాలు తీసుకోవడం ఏమిటి? ఇది ప్రజాస్వామ్యమా? లేక కూటమి ప్రభుత్వానికి పోలీసుల రాజ్యమా?" అని ప్రశ్నించారు."పోలీసులు చట్టాన్ని అమలు చేయాలి.. కూటమి నాయకుల ఆదేశాలను కాదు. ప్రజల గొంతును అణచివేయడానికి పోలీసు వ్యవస్థను ఉపయోగించుకోవడం మానుకోవాలి" అని హెచ్చరించారు.ఒక గొంతును నొక్కితే వంద గొంతులు పుడతాయనీ యువత గొంతును అణచడం కూటమి ప్రభుత్వం వల్ల కాదు" అని తన్నీరు నాగేశ్వరరావు ఘాటుగా వ్యాఖ్యానించారు.అక్రమ కేసులు పెడతామని భయపెట్టినా, పోలీసులతో అడ్డుకున్నా, ఎన్ని ఆంక్షలు పెట్టినా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదు. మేము ప్రజల కోసం పోరాడుతున్నాం. నిరుద్యోగుల కోసం పోరాడుతున్నాం. విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాడుతున్నాం" అని స్పష్టం చేశారు.పోలీసులను అడ్డుపెట్టుకుని ర్యాలీలు ఆపొచ్చు.. కానీ నిరుద్యోగుల ఆవేదనను ఆపలేరు. మైక్ లాక్కోవచ్చు.. కానీ ప్రజల గొంతును లాక్కోలేరు. కేసులు పెట్టొచ్చుకానీ మా పోరాటాన్ని ఆపలేరు" అని హెచ్చరించారు.బాబు కొడుకును కాపాడేందుకు ప్రజలపై ఉక్కుపాదమా?తప్పులు బయటపడతాయనే భయంతోనే ప్రజా ఉద్యమాలను అడ్డుకుంటున్నారా? బాబు కొడుకును కాపాడేందుకు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని నిరుద్యోగ యువతపై ఉక్కుపాదం మోపాలని చూస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని తన్నీరు నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు.ప్రజలను భయపెట్టడానికి పోలీసులు కాదు.. ప్రజలకు రక్షణ కల్పించడానికి పోలీసులు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారా? ప్రజాస్వామ్యంలో ఇది ఎంతవరకు సమంజసం?" అని ప్రశ్నించారు.ఈ పోరాటం ఇక్కడితో ఆగదనీ నిరుద్యోగులు, విద్యార్థులు, యువతకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తన్నీరు నాగేశ్వరరావు స్పష్టం చేశారు.ఇది ఒక్కరోజు పోరాటం కాదు. ఇది నిరుద్యోగుల భవిష్యత్తు కోసం జరుగుతున్న పోరాటం. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు. రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేస్తాం. కూటమి ప్రభుత్వం దిగివచ్చే వరకు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం" అని అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ భృతి అమలు చేయాలని, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, మహిళ దీవెన అమలు చేయాలని డిమాండ్ చేశారు.నిరుద్యోగులారా.. విద్యార్థులారా.. భయపడకండి.మీ వెనుక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంది. మీ కోసం పోరాడటానికి మేము సిద్ధంగా ఉన్నాం. కూటమి ప్రభుత్వానికి చెబుతున్నాం—ప్రజల సహనాన్ని పరీక్షించవద్దు. డీఎస్సీపై సమగ్ర విచారణ జరపండి. బాధ్యులను శిక్షించండి. లేదంటే ఈ ఉద్యమం మరింత ఉధృతమవుతుంది."డీఎస్సీ అక్రమాలపై విచారణ చేయాలి!నారా లోకేష్ రాజీనామా చేయాలి!నిరుద్యోగులకు న్యాయం చేయాలి!ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి!నిరుద్యోగ భృతి అమలు చేయాలి అని





తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు._ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు ,యువత , జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు, వత్సవాయి, మండలాల,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ హోదాలో ఉన్న నేతలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన గళం వినిపించారు.

## విక్కుర్తి శ్రీనివాసరావుకు మంత్రి నిమ్మల రామానాయుడు సత్కారం



**అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని ఇరిగేషన్, రైతాంగ సమస్యలపై త్వరలో సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపిన మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రజాభూమి ప్రతినిధి /అవనిగడ్డ

రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా అవనిగడ్డ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన విక్కుర్తి శ్రీనివాసరావును మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.విక్కుర్తి శ్రీనివాసరావును ఘ నంగా సత్కరించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గంలో నెలకొన్న పలు ఇరిగేషన్ సమస్యలు, రైతాంగ సమస్యలతో పాటు అభివృద్ధి పనులపై విక్కుర్తి శ్రీనివాసరావు మంత్రి నిమ్మల రామానా యుడు దృష్టికి తీసుకెళ్లారు.విక్కుర్తి శ్రీనివాసరావు వివరించిన సమస్యలపై మంత్రి నిమ్మల రామా నాయుడు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అవనిగడ్డ నియోజకవర్గానికి స్వయంగా వచ్చి ఇరిగే షన్, రైతాంగ సమస్యలు మరియు అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని విక్కుర్తి శ్రీనివాసరావుకు మంత్రి హామీ ఇచ్చారు.

## దళిత మహిళలకు రక్షణ కరువైంది : దళిత నేతలు



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

దాడికి గురైన బాదితురాలి స్టేట్మెంట్ ను పోలీసులు తారుమారు చేసి కేసు నీరుగార్చారని ఆవేదన వ్యక్తం చేసారు.మోపిదేవి నాగాయతిప్ప రోడ్డులో ఇటీవల ఓ ఎస్సీ యువతిని బిసి కులానికి చెందిన కె సందీప్ అనే వ్యక్తి ప్రేమపేరుతో బెదిరించి నిర్మానుష ప్రాంతానికి తీసుకువెళ్ళి అమానుషంగా దాడి చేసిన విషయంలో పోలీసులు సరైన చర్యలు తీసుకోలేదని ఆ యువతికి న్యాయం చేసేందుకు దళిత సంఘాల నేతలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాలమహానాడు జిల్లా నేత దోవా గోవర్ధన్ మాట్లాడుతూ బాదిత మహిళకు న్యాయం జరగకపోతే ఉన్నతాదికారులకు పిర్యాదు చేసి ఆందోళన బాట పడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత నేతలు బట్టు జైపాల్, బత్తుల బిక్షం, జి నాగశ్రీను, ch శ్యామ్, మద్దాల ధర్మారావు, CH రాకేష్, బొంతు ప్రకాష్, మేరుగు రణధీర్, గుంటూరు బాబురావు, బెజవాడ రవి, గుంటూరు కుటుంబ రావు, లింగం అనీల్, మద్దాల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర విద్యా బడ్జెట్ రూ.1.39 లక్షల కోట్లకు పెంపు

**లోక్‌సభలో ఎంపీ వల్లభనేని బాలశౌరి ప్రశ్నకు కేంద్రం వివరాలు**




ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

దేశంలో పాఠశాల విద్య బలోపేతం, విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల పెంపునకు కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర విద్యా శాఖ స్పష్టం చేసింది. లోక్‌సభలో మచిలీపట్నం పార్ల మెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అడిగిన అన్‌స్టార్డ్ ప్రశ్న (నెం. 3565)కు విద్యాశాఖ సమగ్ర లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.కేంద్రం వెల్లడించిన కీలక వివరాలు:బడ్జెట్ కేటాయింపుల పెంపు: విద్యాశాఖ బడ్జెట్ గణనీయంగా పెరిగింది. 2022–23లో రూ.1,04,278 కోట్లుగా ఉన్న బడ్జెట్ కేటాయింపులు, 2026–27 నాటికి రూ.1,39,289 కోట్లకు చేరాయి.

జాతీయ విద్యా విధానం (NEP-2020): ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం, అనుభవాధారిత బోధన, సామర్థ్యాధారిత విద్య ద్వారా విద్యార్థులను ఉన్నత విద్య, జీవితాంతం నేర్చుకునే నైపుణ్యాల వైపు మళ్లించడమే ఈ విధానం లక్ష్యం.పాఠశాల స్థాయిలోనే వృత్తి విద్య: 'సమగ్ర శిక్ష' కింద 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు NSQF ప్రమాణాలకు అనుగుణంగా నైపుణ్య కోర్సులు అందిస్తున్నారు. కమ్యూనికేషన్, ఐసీటీ (ICT), స్వయం నిర్వహణ, వ్యవస్థాపకత, గ్రీన్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తున్నారు.ప్రత్యక్ష అనుభవం - డిజిటల్ విద్య: 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు 'బ్యాగ్‌లెస్ డేస్', స్థానిక వృత్తి నిపుణులతో ఇంటర్న్‌షిప్‌లు నిర్వహిస్తున్నారు. దీక్ష (DIKSHA), స్వయం, వర్చువల్ స్కిల్ ల్యాబ్స్, పీఎం శ్రీ (PM SHRI) పాఠశాలల ద్వారా డిజిటల్ విద్యను విస్తరిస్తున్నారు.డ్రాపౌట్ల నివారణకు చర్యలు: పాఠశాల మానివేతలను తగ్గించేందుకు సమగ్ర శిక్ష, పీఎం పోషణ్ ద్వారా కొత్త పాఠశాలలు, మౌలిక వసతులు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల విస్తరణ, ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, ఉచిత రవాణా సౌకర్యాలకు కేంద్ర ఆర్థిక సాయం అందిస్తోంది.ఈ సందర్భంగా ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, దేశంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి అవకాశాలు విస్తరించడం వల్ల యువత ఉపాధి సామర్థ్యం పెరిగి, దేశ ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విదేశాల్లో ఉన్న ఆత్మీయులకు రాఖీలు, బహుమతులు పంపండి : భారత తపాలా శాఖ

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



రాబోయే రాఖీ పౌర్ణమి సందర్భంగా విదేశాల్లో నివసిస్తున్న తమ సోదరులు, సోదరీమణులు, బంధువులు మరియు ఆత్మీయులకు రాఖీలు, శుభాకాంక్షలు, బహుమతులు పంపాలనుకునే ప్రజల కోసం భారత తపాలా శాఖ ప్రత్యేక సేవలను అందుబాటులోకి తెచ్చింది. అంతర్జాతీయ పార్సిల్ మరియు ఇంటర్నేషనల్ స్పీడ్ పోస్ట్ సేవలు అందుబాటులో ఉన్నాయని మచిలీపట్నం డివిజన్ సూ ప రింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ బి. శ్రీనివాస రావు తెలిపారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు సౌక ర్యం: గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా తమ సమీపంలోని తపాలా కార్యాలయాన్ని లేదా బ్రాంచ్ పో ఫీసును సంప్రదించి విదేశాలకు రాఖీలు, బహుమతులు పంపించవచ్చు.వేగవంతమైన రవా ణా: ఇంటర్నేషనల్ స్పీడ్ పోస్ట్ ద్వారా వేగవంతంగా మరియు సురక్షితంగా పార్సిళ్లను విదేశాలకు చేరవేయవచ్చు.వివిధ వస్తువుల పంపిణీ: నిబంధనలకు లోబడి అనుమతించబడిన విభిన్న రకాల వస్తువులను International Parcel ద్వారా పంపవచ్చు.

దూర దేశాల్లో ఉన్న తమ ఆత్మీయులకు రాఖీ పండుగ ఆనందాన్ని పంచడానికి తపాలా శాఖ అందిస్తున్న ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలని పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు పత్రికా ముఖంగా కోరారు.

## జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

- కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయాలి.
- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం డిమాండ్.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మొక్కజొన్న విత్తన రైతులకు బకాయిలు చెల్లించాలని, కృష్ణా డెల్టాకు సాగు నీరు విడుదల చేయాలని, ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సోమవారం ఏలూరు అన్నే భవనంలో రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలోని పలు రైతాంగ సమస్యలు చర్చించారు. ఈ సందర్భంగా కె. శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కజొన్న విత్తన రైతులకు కంపెనీలు బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను చీటింగ్ చేసిన కంపెనీలపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల బకాయిలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేయకపోవడం వలన రైతులు,కౌలు రైతులు వేసిన వరి నారు మళ్ళు, నాట్లు వేసిన చేలు ఎండిపోతున్నాయని, కృష్ణ డెల్టా రైతాంగం దిక్కుతోచని స్థితిలో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులకు వస్తున్న నీరును కృష్ణా డెల్టా విడుదల చేసి వరి సాగుకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోన శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు గుర్రం రాంబాబు, పలువురు రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మాజీ సైనికులు రైతులతో ప్రత్యేక సమావేశం.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా. (కలిదిండి)**

ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రైతులు, మాజీ సైనికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తమ భూ, రెవెన్యూ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి బాధితులు తీసుకొచ్చారు. తమకు సంబంధించిన భూములు 22-ఏ జాబితాలో చేర్చడంతో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించారు. వారి సమస్యలను సానుకూలంగా విన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. 22-ఏ జాబితా నుంచి తొలగించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆర్డీఓకు డీనోటిఫికేషన్ అధికారాలను కల్పించాలని సూచించారు. వెంటనే రైతులకు, లబ్ధిదారులకు 1-బి అడంగల్ ప్రతులను సీఎం చంద్రబాబు అందజేశారు. ఉనికిలి, కలిదిండి, వైవాక గ్రామాల్లోని 830 కుటుంబాలకు చెందిన 2,745 ఎకరాలు రైతులకు రిజిస్ట్రేషన్ అయ్యేలా సుగమం చేశారు. ఈ సందర్భంగా రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవాడలో ఏపీ వ్యవసాయ సహాయ సంఘం సమావేశం




**ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి**

ఆంధ్రప్రదేశ్ గ్రామ వ్యవసాయ సహాయకుల సంక్షేమ సంఘం (360/2022) రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.రామ్ ప్రసాద్ అధ్యక్షతన ఏపీ ఏవో అసోసియేషన్ బిల్డింగ్ ఆదివారం విజయవాడనందు రాష్ట్ర కార్యవర్గం అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ క్రింది విషయాల మీద చర్చించి తీర్మానించడం జరిగింది. ఏ పీ ఏ ఐ ఎం ఎస్ ద్వారా ప్రస్తుతం చేస్తున్న ఎం అండ్ ఈ విధానాన్ని గురించి చర్చించడం జరిగింది. దీనిలో ఉన్న సమస్యలను రేపు డైరెవెళ్ళాలి అని తీర్మానించడం జరిగింది. పంచాయతీ రాజ్ శాఖ నందు ఇప్పటి వరకు ఇచ్చిన పదోన్నతులు వలె మన శాఖ నందు కూడా అదే విధంగా పదోన్నతులు కొరకు కృషి చేయాల్సిందిగా తీర్మానించడం జరిగింది.

## డి ఎస్ సి అక్రమాల ఆరోపణల పై వైసీపీ ర్యాలీ




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

డి ఎస్ సి అక్రమాల ఆరోపణల పై వైసీపీ శ్రేణులు పాలకొల్లు లో సోమవారం ర్యాలీ నిర్వహించినారు.డిఎ స్సీ లీకేజీ అక్రమాలపై సిబిఐ విచారణ చేయాలని ,మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి అంటూ నినాదాలు చేశారు. గుడాల గోపి, మేకా శేషుబాబు, చెల్లెం ఆనంద్ ప్రకాష్, యడ్ల తాతాజీ,చిలువ్వూరి దత్తాత్రేయ వర్మ, వినకొండ రవి ధనలక్ష్మి,కండవల్లి వాసు, సాలా నరసయ్య, కోరాడ శ్రీనివాస్, పెనుమస్తా ఏసురాజు, ఉచ్చల స్టాలిన్, మద్దా చంద్రకళ బండి రమేష్, జోగాడా ఉమామహేస్వర రావు,, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్ల కష్టాన్ని తక్కువ చేసి మాట్లాడొద్దు: రెడ్డి అప్పలనాయుడు



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

మెగా డీఎస్సీని పారదర్శకంగా, అక్రమాలకు తావులేకుండా కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు.డీఎస్సీ అభ్యర్థుల కష్టాన్ని, టీచర్ల ఆత్మగౌరవాన్ని తక్కువ చేసి మాట్లాడటం సరికాదని వైసీపీ అధినేత జగన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని విమర్శించారు.మెగా డీఎస్సీపై వైసీపీ చేస్తున్న నిరసనలు, ఆరోపణలు నిరాధారమని అన్నారు. 16 వేల కుటుంబాలకు మెగా డీఎస్సీ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి విమర్శలు చేయడం తగదన్నారు. చట్టబద్ధమైన నిరసనలకు తమ ప్రభుత్వం గౌరవం ఇస్తుందని, చట్టవ్యతిరేక చర్యలను మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు వీరంకిపండు, గౌరవ అధ్యక్షుడు నగిరెడ్డి కాశి నరేష్, పార్టీ నాయకులు రెడ్డి గౌరీశంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర పాల్గొన్నారు.

## గర్భిణుల ఆరోగ్యంపై ... ప్రత్యేక శ్రద్ధ

### -ప్రతి నెల 9, 10 తేదీల్లో ప్రత్యేక వైద్య పరీక్షలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు టీనా, మహిత, సంధ్యాప్రియ, జ్ఞానసందీప్ ఆధ్వర్యంలో గర్భిణుల ప్రత్యేక వైద్య పరీక్షల కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల 9, 10 తేదీల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి నాలుగో నెల నుంచి తొమ్మిదో నెల వరకు ఉన్న గర్భిణులు తప్పనిసరిగా హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. గర్భిణుల్లో ప్రమాదకర లక్షణాలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రక్తహీనత నివారణకు అవసరమైన ఇనుము మాత్రలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సురక్షిత ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు జరిగేలా చూడాలని సూచించారు. గర్భిణులకు అత్యవసర రవాణా సేవలు, తల్లి-బిడ్డల సంరక్షణ, కిల్కారి మొబైల్ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గర్భిణులు, ఆశా కార్యకర్తలు, గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలు, పర్యవేక్షకులు, సహాయక నర్సు మంత్రసానులు పాల్గొన్నారు.




## కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలపై గళమెత్తిన రైతులు,కార్మికులు.

- మండుటెండలో ఫైర్ స్టేషన్ సెంటర్‌లో రాస్తారోకో..
- అరెస్టు చేసిన పోలీసులు.





**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

కేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై రైతులు,కార్మికులు గళమెత్తారు. సంయుక్త కిసాన్ మోర్చా- కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ నినాదంతో ఏలూరులో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. మండుటెండలో ఫైర్ స్టేషన్ లో రాస్తారోకో చేపట్టారు. 151 ప్రకారం అరెస్టులు చేసి టూ కార్మిక, రైతు,వ్యవసాయ కార్మిక, రైతు - కూలీ సంఘాల నాయకులను,కార్యకర్తలను టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎన్ వి డి ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి శ్రీనివాస డాంగే, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్, రైతు-కూలీ సంఘం (ఆం.ప్ర) జిల్లా కార్యదర్శి ఎస్.కె.భాషా, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలు అనుసరిస్తోందని, కార్మిక, రైతాంగ హక్కులను హరించివేస్తోందని తీవ్రంగా విమర్శించారు. నాడు బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని, నేడు దేశాన్ని లూటీ చేస్తున్న క్విట్ కార్పొరేట్స్ ఉద్యమం జరుగుతున్నదని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు, అమెరికా సామ్రాజ్యవాదులకు లొంగిపోయిందని, అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నదని అన్నారు. మన వ్యవసాయాన్ని సర్వనాశనం చేసే ఈ ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధరలు కల్పించేలా మద్దతు ధర గ్యారంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.రాస్తారోకో చేస్తున్న సమయంలో టూ టౌన్ సి.ఐ అశోక్ కుమార్ నేతృత్వంలో అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ తరలించి అనంతరం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాలకొల్లులో తొలిసారిగా 'క్యాడ్ ల్యాబ్

### హార్ట్ ఎటాక్ అత్యవసర సేవలు మంత్రి నిమ్మలచే ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణ ప్రజలకు అత్యవసర గుండె వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. పాలకొల్లు పెద్ద పోస్టాఫీసు ప్రాంతంలోని హరిత హార్ట్‌కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాడ్ ల్యాబ్‌ను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభించారు. పాలకొల్లులో తొలిసారిగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో స్థానికంగా గుండె సంబంధిత అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. నర్సాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మాజీ ఎమ్మెల్సీలు అంగర రామ్మోహన్, మేకా శేషుబాబు, నర్సాపురం ఆర్డీవో దాసిరాజు తదితరులు పాల్గొన్నారు. హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలతో పాటు యాంజియోగ్రామ్, యాంజియోప్లాస్టీ తదితర అధునాతన చికిత్సలు అందించేందుకు కేంద్రాన్ని సిద్ధం చేసినట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. గుండె సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రోగులు అత్యవసర సమయంలో దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆర్. రాజేంద్రప్రసాద్, రవికాంత్, శ్రీకాంత్ లు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన వైద్య సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. గుండె పోటు సంభవించిన సమయంలో ప్రతి నిమిషం ఎంతో కీలకమని, సకాలంలో అత్యవసర వైద్యం అందితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్నారు. పాలకొల్లు ప్రాంత ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు లభించడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఇతర ప్రాంతాలకు తరలించే సమయం తగ్గుతుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం స్వాగతించదగ్గ పరిణామమని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా పాలకొల్లు పరిసర ప్రాంతాల ప్రజలకు గుండె సంబంధిత వైద్య సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాంబర్ అద్యక్షులు కారుమూరి నరసింహ రావు, నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కర్నేన గౌరు నాయుడు, ఉన్నమట్ల కబర్ది, బోనం వెంకట చిన్న బాబు, మేడికొండ శ్రీనివాసరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జన సంద్రంతో దద్దరిల్లిన జీలుగుమిల్లి

- ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీ
- మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు




**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఇది మెగా డీఎస్సీ కాదు దగా డిఎస్సీ అని ప్రస్తుత కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో నిరుద్యోగులు, విద్యార్థులు, యువతులు , మద్దతుగా చేపట్టిన ఆందోళనలో భాగంగా ఈ రోజు పోలవరం నియోజకవర్గ స్థాయి ర్యాలీ కార్యక్రమం జీలుగుమిల్లి మండలంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతు రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, కుమారుడు లోకేష్ ప్రజలు చేసింది ఏమీ లేదని ఈ నిరుద్యోగుల బాధ వారికి పట్టదని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన చూసినట్టయితే అరాచకాలు హత్యలు తప్ప ఏమి లేవు అని దుయ్యబట్టారు. వారు పండించే గంజాయి కి రేటు ఉంది తప్ప రాష్ట్రంలో రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర లేదని హేళన చేశారు.జగన్ ప్రభుత్వ పాలనలో ఏటువంటి అవినీతి లేకుండా ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోని 1,50,000 ఉద్యోగుల పైచిలుక ఇచ్చాము అన్నారు.ఈ రోజు రాష్ట్రంలో ఉన్న విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉద్యోగం కావాలి అంటే ప్రతిభ ఉంటే కాదు ధనం ఉండాలి అని అంటున్నారు. ఏ ఉద్యోగం కావాలి అన్న వారి అనుచులకు కార్యకర్తలకు తప్ప ప్రతిభ ఉన్న విద్యార్థులు కు రావటం లేదు అన్నారు. ఇచ్చిన కొద్దిపాటి ఉద్యోగాలు కూడా అమ్ముకున్నారని ఏకపారేశారు. వారు ప్రభుత్వంలోకి రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో నిరుద్యోగులకు ఇస్తాను అన్న నిరుద్యోగ భృతి గాలికి వదిలేసారని చంద్రబాబు నాయుడు వారి కుమారుడు లోకేష్ దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ ప్రజలనుమోసం చేయడంలో వీరిని మించిన వారు లేరని నిరూపించుకున్నారని తెలియజేశారు. నిరుద్యోగులను మోసం చేసిన నారా లోకేష్ తన విద్యాశాఖ మంత్రి కి అనర్హుడు అని వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్ర నికి డిప్యూటీ సీఎంగా ఉన్న దత్త పుత్రుడు 30 వేల మంది ఆడవాళ్ళు తప్పిపోయారు అని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక వారి ఆచూకీ ఏమి అయింది అని ఎద్దేవా చేశారు.

ఈ దత్తపుత్రుడు వారి సినిమా రేట్లు పెంచుకోవడం కోసం రాజకీయాలకు వచ్చారని రైతులు సమస్యలు నిరుద్యోగుల సమస్యలు వారికీ పట్టదు అని నిప్పులు చేరిగారు. మీరు కేవలం నటనకే తప్ప నిజ జీవిత రాజకీయాలకు పరికరాలని ఎద్దేవా చేశారు. ఎన్ని వేషాలు వేసి పబ్బం గడుపుకున్న, ప్యాకేజీ అనే పదం పోదని హేళన చేశారు. ప్రశ్నించే గొంతు ప్యాకేజీ ముందు మూగబోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోలవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో జీలుగుమిల్లి జగదాంబ సెంటర్ నుంచి రాలిగా బయలుదేరి స్థానిక ( ఎమ్మార్వో)కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పరిశీలకులు శివాజీ , పోలవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్లు, కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరుణుడి కరుణ కోసం 108 కళాశాల జలంతో స్వామి వారికి జలాభిషేకం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శ్రీ స్వామివారికి జలాభిషేకం సందర్భంగా తేదీ 10. 8. 2026 సోమవారం అనగా ఈరోజు ఉదయం ఏడు గంటలకు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి పూజ శ్రీ స్వామివారికి 108 కలశములతో బ్రాహ్మణులు అభిషేకం ఏకాదశ రుద్రములతో అభిషేక పండితులతో స్వస్తి మంత్రాలతో స్వామివారి 108 కలశములు పూజలు రుత్వికులతో రుద్ర పారాయణ చేయుట పున పూజ దేవతలను ఆరాధన చేయుట మొదలగునవి పూజా కార్యక్రమము లో భాగముగా మొదలగునవి పూజా కార్యక్రమాలు జరిగినవి. క్షీరా రామలింగేశ్వర



స్వామి వారికి భక్తులు దాతలు శ్రీ స్వామివారి కలశములను బ్రాహ్మణులకు అందజేసినారు వారు శ్రీ స్వామివారికి జలాభిషేకం చేయడం జరిగినది. శ్రీ స్వామివారికి జలాభిషేకం చేయుటకు 108 కలశములతో భక్తులు సుమారుగా 350 మంది మెయిన్ కాలువ దగ్గరకు ఊరేగింపుగా వెళ్లి కలశముల నిండా నీళ్లు పట్టి తిరిగి శ్రీ స్వామివారి దేవాలయమునకు వచ్చి స్వామివారికి జల అభిషేకములు చేయుట జరిగింది. ఈ పూజా కార్యక్రమాలు అన్నియు అభిషేక పండిట్టు బమ్మిడిపాటి వెంకన్న గారు మద్దూరు సూరిబాబు గారు ఆలయ ప్రధాన అర్చకులు కిష్టప్ప గారు అనిల్ గారు వీరబాబు గారు సుమారు 25 మంది రుత్వికులు తో పూజలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు, సూపరింటెండెంట్ వాసు,ఆలయ ధర్మకర్తలు ఉప్పలపు దుర్గ పెద్దిరాజు, హోత ప్రవాలా, నాలామ్ నాగ వెంకట సురేఖ, పినిశెట్టి శ్రీనివాసు,కొండ్రెడ్డి సూర్యనారాయణ, పెన్మెచ్ శ్రీదేవి, బాసిన అప్పల నాగ సత్యనారాయణ, వందరపు శ్రీనివాసు నీ లాపు సింహాచలం,నీలాపుమని మొదలు వారు పాల్గొన్నారు..

## ఏలూరులో ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

నూతనంగా ఎన్నికైన ఏలూరు సిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బురదగుంట లివిన్ క్రిస్టియన్ ఆధ్వర్యంలో 66వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జూట్‌మిల్ సెంటర్ నుంచి శ్రీరాములు విగ్రహం మీదుగా ఏలూరు సిటీ కాంగ్రెస్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ చరిత్ర, యువతకు కాంగ్రెస్ కల్పిస్తున్న అవకాశాలపై ప్రసంగించారు.ఈ సందర్భంగా లివిన్ క్రిస్టియన్ మాట్లాడుతూ యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది యువ నాయకులను తయారు చేసిందన్నారు.విద్యార్థులు, యువత ఎదుర్కొనే సమస్యలపై యూత్ కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రతాప సుబ్రమణ్య శర్మ, రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కమ్ముల కృష్ణ, జిల్లా జనరల్ సెక్రటరీ దండుబోయిన చంద్రశేఖర్, మాజీ అధికార ప్రతినిధి బురదగుంట కాంతి రవికిరణ్,వందలాది మంది యూత్ కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

- 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలి..
- ఏలూరులో భారీ శాంతియుత ర్యాలీ
- కేజీ బాలకృష్ణ కమిషన్ నివేదికను వెంటనే విడుదల చేయాలి: దళిత క్రైస్తవులు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, 1950లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏలూరు నగరంలోని క్రైస్తవ శాఖలు, వివిధ క్రైస్తవ సంఘాలు, అభ్యుదయవాదులు సంయుక్తంగా సోమవారం భారీ శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 10వ తేదీని 'బ్లాక్ డే'గా పరిగణిస్తూ దళిత క్రైస్తవులు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా మోస్ట్ రెవరెండ్ బిషప్ డాక్టర్ పొలిమేర జయరావు పిలుపు మేరకు ఈ ర్యాలీ చేపట్టారు.ఏలూరు బిషప్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఏలూరు జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో వివిధ క్రైస్తవ సంఘాల అధిపతులు, పాస్టర్లు, ఫాదర్లు, అభ్యుదయవాదులు, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ నాయకులు, దళిత క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ కులం వేరు.. మతం వేరు.. మతం మారినంత మాత్రాన కులం మారదని అన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం దళిత క్రైస్తవుల అంశంపై అధ్యయనం చేస్తున్న కేజీ బాలకృష్ణ కమిషన్ తన నివేదికను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవోకు అందజేశారు.దళిత క్రైస్తవులకు న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# నూజివీడు పంట కాలువను పక్కా డ్రైన్‌గా అభివృద్ధి చేయండి

### సబ్ కలెక్టర్‌కు బిజెపి శ్రేణుల వినతి



ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో నాలుగు వార్డుల మీదుగా ప్రవహించే పంట కాలువను ఆధునీకరించి పక్కా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని బిజెపి సీనియర్ నాయకుడు,జనతా వారధి కన్వీనర్ మల్లెపూడి రాజశేఖర్ సూచించారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు బిజెపి నిర్వహిస్తున్న జనతా వారధిలో భాగంగా సోమవారం ప్రజావేదికలో పంట కాలువలు,డ్రైనేజీ సమస్యలపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో పార్టీ నాయకులుతో కలిసి అయన వినతిపత్రాలను అందచేశారు.కొప్పు వెలమ పేట, కోనేరు పేట, ఎంప్లాయిస్ కాలనీ తదితర ప్రాంతాల పరిధిలో నలుగువార్డులకు సంబంధించి పంట కాలువ ప్రవహిస్తుందని అయితే ప్రస్తుతం అది మురుగు కాలువను మరిపిస్తుందని పేర్కొన్నారు.దీనివలన క్రిమి కిటకాలకు, విష సర్పాలకు అలవాలంగా మారిందని వరద నీరు వస్తే డ్రైనేజీ ఇళ్లలోకి వస్తుందని తెలిపారు.దీనివలన ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పక్కా డ్రైనేజిగా అభివృద్ధి చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారమన్నారు. అదే విధంగా బాపునగర్ ప్రధాన మురుగు కాలువను పూర్తి స్థాయి డ్రైనేజి నిర్మాణంతో అభివృద్ధి చేయాలన్నారు. పశువుల ఆసుపత్రి సెంటర్,యూనియన్ బ్యాంకు ఎదురు స్ట్రీట్, అంబేద్కర్ బొమ్మ సెంటర్ లలో కల్వర్ట్ లకు మరమ్మతులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బోను అప్పారావు, శివరాజు వసుంధరదేవి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు మాస్టారు, ముసునూరు మండల అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్, పార్టీ జిల్లా నాయకులు మాగంటి వాసు మాస్టారు, మానూరు ప్రసాద్, అంబటి మల్లేశ్వరరావు,టీ. రాజేంద్రప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు దోసపాటి మల్లిఖార్జున ప్రసాద్, దద్దనాల రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడులో దొంగల బీభత్సం

- కారం సీతయ్య కుటుంబాన్ని హతమార్చే ప్రయత్నం
- చుట్టుపక్కల వారి అప్రమత్తతో పరారైన దొంగలు.

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

పోలవరం నియోజకవర్గం మండల కేంద్రమైన వెలేరుపాడులో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి వేలేరుపాడు లోని క్రికెట్ స్టేడియం సమీపంలోని కారం సీతయ్య గృహంలోకి ప్రవేశించిన కొందరు దొంగలు కత్తులు, తాడులతో ఆ కుటుంబీకులను హతమార్చే ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. ఈ దొంగలు పథకం ప్రకారం క్రికెట్ స్టేడియం కు కొంత వేటు దూరంలో తమ కారును ఆపి కాలినడకపై వేలేరుపాడు హైస్కూల్లో ప్రవేశించి ప్రహరీ గోడ దూకి అవతల గల కారం సీతయ్య గృహంలోకి ప్రవేశించారని నిద్రలో ఉన్న సీతయ్య భార్య దుర్గమ్మ మెడకు తాడివేసి హతమార్చే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. అప్పటికే మేలుకోవ లో గల సీతయ్య పిల్లలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారంతా కేకలు వేయడంతో దొంగలు అదే హైస్కూల్ గోడ దాటి తమ వాహనంస్తావరానికి పరుగు తీయడం జరిగిందన్నారు.

ఇద్దరు మహిళల సజీవ దహనం జరిగిన కొద్ది నెలలకే ఈ దొంగల బీభత్సం మండల ప్రజలను భయాందోళనల కు గురిచేస్తుంది. వలగాని సావిత్రి ఆమె అక్క ఇద్దరినీ ఈ విధంగా దొంగలే హతమార్చి వారి దగ్గర ఉన్న నగదు బంగారు ఆభరణాలు దోచుకుని ఉంటారన్న ఆరోపణలు వేలేరుపాడు మండలంలో ప్రతి నోట వినిపిస్తున్నాయి. ఆ విషయంలో పోలీసులు దర్యాప్తు ఎంతవరకు వచ్చిందనేది నేటికీ వెలుగు చూడకపోవటంతో అదే తరహాలో మరికొందరిని హతమార్చి దోపిడీకి పాల్పేడే రత్నాలు కొనసాగుతున్నాయి అన్న, ఆరోపణలు సంత బజారు ప్రజల నుంచి మారుమొగుతున్నాయి. ఇప్పటికైనా వరుస ఘటనలపై సమగ్ర విచారణ చేసి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పోలీస్ శాఖ పై ఎంతైనా ఉంది.

# త్యాగాలకు సిద్ధపడటమే దాసరి సిద్ధాంతం

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



(ఒక్కరే ఉన్న త్యాగాలకు సిద్ధపడి ప్రజల కోసం పోరాటం చేయడమే కమ్యూనిస్టులుగా కామ్రేడ్ ఎన్‌ఆర్ దాసరికి ఇచ్చే ఘన నివాళి అని తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. భూపోరాటయోధుడు, మాజీ రాజ్యసభ సభ్యులు,సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ దాసరి నాగభూషణరావు శత జయంతి సందర్భంగా నూజివీడు అమరభవన్లో సోమవారం నాడు దాసరి కాంస్య విగ్రహాన్ని సిపిఐ సీనియర్ నాయకులు చలసాని జగన్నాధ రావు తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఏపీ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్యలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం అమర్భవన్ సొసైటీ అధ్యక్షులు, సిపిఐ నాయకులు కొమ్మన నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దాసరి పోరాట చరిత్ర నేటి తరానికి స్ఫూర్తి ప్రేరణ అన్నారు. ఒకే పార్టీని నమ్ముకుని లేని వారికి కోసం పోరాడే తత్వం ఉన్నవారు కమ్యూనిస్టులని 100 ఏళ్ల చరిత్ర కలిగిన కమ్యూనిజం లేదు అనే వాదనను,ఓటమిని ఎప్పుడు అంగీకరించవద్దని సూచించారు. కమ్యూనిస్టులు సిద్ధాంతం పట్ల ఇష్టంతో, విశ్వాసంతో ఉండాలని దీని కోసం ఎటువంటి కష్టానికైనా సిద్ధపడాలన్నారు. కమ్యూనిజం లేదు పార్టీ దెబ్బతింది అనే ఆలోచన వద్దని మానవ కేంద్రీకృత సిద్ధాంతం కమ్యూనిజం అన్నారు. 300 కోట్ల మంది ప్రజలు కమ్యూనిజం పాలిత దేశాల్లో ఉన్నారని భారతదేశంలోని కోట్ల మంది ఎర్రజెండాను పట్టుకున్నారని పేర్కొన్నారు. దాసరి ప్రేరణతో యువతరాన్ని ప్రజా ఉద్యమాల వైపు నడిపించాలని నిరుత్సాహం కమ్యూనిస్టులు రక్తంలో ఉండకూడదన్నారు. కమ్యూనిస్టులు ఒక్కరే ఉన్న పోరాటం చేసి త్యాగాలకు సిద్ధపడాలని అదే దాసరికి ఇచ్చే ఘన నివాళి అని ఆయన సూచించారు. ఏపీ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ దాసరి ఆశయాల కోసం పనిచేస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ పోరాటాల ద్వారా భూమిలేని పేదలకు భూమిని పంచి వారిలో సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టింది దాసరి అన్నారు. జీవిత చరమాంకం వరకు కమ్యూనిస్టుగా మలిగిన వ్యక్తి దాసరి అన్నారు. శత జయంతి కార్యక్రమంలో ఆయన త్యాగాలను కొనియాడుతున్నామంటే ఆయన చూపిన పోరాట స్ఫూర్తి అన్నారు. అధ్యయనం లేకుండా పోరాటం లేదు అని నమ్మిన వ్యక్తి దాసరి అని, ఆయన స్ఫూర్తితో ఇప్పుడున్న సమాజాన్ని మార్చాలంటే ప్రజలతో మమేకం ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పేర్కొన్నా రు. మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ మాట్లాడుతూ బడుగు జీవుల ఉన్నతి కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి దాసరి నాగభూషణం రావు అన్నారు. ఏ బాధ్యత తీసుకున్న నమ్మి చేసిన నేత దాసరి అన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని వదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజా ఉద్యమాల్లో మమేకమైన వ్యక్తి దాసరి అని దాసరి పోరాటం స్ఫూర్తిగా నిలుస్తుంది అన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరావు మాట్లాడుతూ దాసరి ఆశలను తీర్చడం కోసం ఆచరణ ముఖ్యమని, దాసరి చూపిన పోరాటస్ఫూర్తితో నేటితరం కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాలపై దృష్టి సారించాలన్నారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ నిస్వార్ధపరుడు,నిజాయితీపరుడు అయిన కామ్రేడ్ దాసరి నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. శక్తి,సామర్థ్యం,రాజకీయ చతురత దాసరి సొంతమని ఎన్నో భూపారాటాలను నిర్వహించి విజయవంతం చేసి భూమిలేని పేదలను భూ యజమానులుగా చేసిన ఘనత దాసరి సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కేశవరావు, సిపిఐ ఎం ఎల్ నాయకులు హరినాథ్, విశాఖ కోఆపరేటి వ్ బ్యాంక్ ఉపాధ్యక్షులు చలసాని రాఘవేం ద్రరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు నార్ల వెంకటేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చలసాని వెంకట రామారావు, ఏలూరు జిల్లా సిపిఐ కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, నూజి వీడు సిపిఐ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ తదితరులు పాల్గొని ప్రసంగించగా ప్రజానాట్య మండలి నాయకులు చంద్రనాయక్, ఆర్ పిచ్చయ్యలు విప్లవ గేయాలు ఆలపించారు.

## పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్(సుబ్బరాజు) విద్యార్థుల ఇండస్ట్రియల్ టూర్.



ప్రజాభూమి ప్రతినిధి-చింతలపూడి

చింతలపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ (సుబ్బరాజు) విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్యా. విజయభారతి విద్యార్థులకు పరిశ్రమలపై అవగాహన కల్పించే నిమిత్తం ఇండస్ట్రియల్ సందర్శన నిమిత్తం మండలంలోని గోద్రెజ్ ఆగ్రో ఫామ్ ఫ్యాక్టరీ కి తీసుకొని వెళ్ళినట్లు తెలిపారు. విద్యార్థులు పరిశ్రమలు, ఉత్పత్తి, దానికి కావలసిన ముడి సరుకు అనే అంశాలను ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఈ టూర్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించిన అనంతరం ఉద్యోగ, ఉపాధి అంశాలపై అవగాహన కల్పించినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ టూర్ ద్వారా విద్యార్థులు ప్రజల నిత్యజీవితంలో ఉపయోగించే వంటనూనె (పామ్ ఆయిల్) ఏ విధంగా తయారవుతుందనే విషయాల్ని కూలంకషంగా తెలుసుకున్నారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో హై సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల బాలికల ప్రతిభకు ప్రశంసలు

### మైనారిటీ బాలికల పాఠశాలను సందర్శించిన ప్రభుత్వ సలహాదారు




ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనారిటీ బాలికలు)ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎం.ఏ. షరీఫ్ సోమ వారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బందితో మాట్లాడి విద్యార్థినుల విద్యా ప్రగతి, పాఠశాలలోని పరిస్థితులను తెలుసుకున్నారు. విద్యార్థినుల క్రమశిక్షణ, ప్రతిభను అభినందించి, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి-1 ఎం. సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి--2 కె. ఆనంద్‌కుమార్, ప్రిన్సిపాల్ గీతాంజలి రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణ బాధ్యతలు NPCC

### -ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



నూజివీడు కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణ బాధ్యతలను నేషనల్ ప్రాజెక్ట్స్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు అప్పగించినట్లు కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి తెలిపారు. నూజివీడు కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశాలు, భవన నిర్మాణాలపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు మంత్రి సోమవారం సమాధానమిచ్చారు.2026-27 విద్యా సంవత్సరం నుంచి కేంద్రీయ విద్యాలయం కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, ప్రస్తుతం 250 మంది విద్యార్థులు చదువుతున్నారని మంత్రి తెలిపారు. 2026 ఫిబ్రవరిలో రాష్ట్ర ప్రభుత్వం ఏడు ఎకరాల భూమిని కేటాయించిందని, త్వరలో ఆధ్వర్యంలో శాశ్వత భవన నిర్మాణం చేపడతామని వెల్లడించారు. భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రిని కోరారు.

## ఈ ఏడు కిలోమీటర్లతో ఎన్ని కష్టాలు పడాల్సి వస్తుందో!

### -ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసుల ఆవేదన.



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

గుంతలు మయంగా మారి చెరువులను తలపించే జలాలతో నిండిన గుంటల నుంచి అనునిత్యం ఈ రహదారి వెంట ప్రయాణించాలంటే ఎంతో కష్టంగా ఉంటుందని ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టు ముంపు పరిధిలోని వేలేరుపాడు మండలానికి సంబంధించిన పలు గ్రామాల ప్రజలు జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కాలనీలకు తరలి వెళ్లిన సంగతి విధితమే! కాగా జీలుగుమిల్లి మండలం అంకంపాలెం నుంచి చల్లవారిగూడెం కాలనీ వరకు మధ్యలో ఏడు కిలోమీటర్ల రహదారిని పట్టించుకునే నాధుడు లేక పెద్ద పెద్ద గుంతలు అందులో నిలిచిన నీరు ప్రాణాంతకంగా మారింది. అనునిత్యం ఈ రహదారి గుండా జీలుగుమిల్లి, అశ్వరావుపేట, వేలేరుపాడు గ్రామాలకు ప్రయాణిస్తూ ఉంటారు. కాగా నీటితో నిండిన మోకాళ్ళ లోతు గుంటల్లో ద్విచక్ర వాహనాలు గాని ఆటోలు గానీ నడిచే వీలు లేకుండా పోయింది. దీనితో ఏడు కిలోమీటర్ల మేర కాలినడకన వెళ్లి అక్కడి నుంచి పలు వాహనాలలో ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొందని ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా కట్కూరు, ఎడవల్లి, తాటుకూరుగుమ్మ, శ్రీరాంపురం, జగన్నాధపురం, కన్నయ్యగుట్ట, చిగురుమామిడి, నార్లవరం, రేపాకగుమ్ము తదితర గ్రామాల వారంతా ఈ రహదారితో పడరాని పాట్లు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీరి బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ ఏడు కిలోమీటర్ల రహదారిని ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులంతా ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 11 ఆగష్టు 2026

# వైసిపి ఉద్యమంపై చంద్రబాబు ధమనకాండ! జన్ జీ తిరుగుబాటు!

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

డీఎస్సీ-2025 లో జరిగిన అవకతవకలకు బాధ్యత వహించాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మెంట్ వెంటనే చెల్లించాలని, నిరుద్యోగ భృతి ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వైసీపీ విద్యార్థి, నిరుద్యోగులకు మద్దతుగా చేస్తున్న ఉద్యమంపై చంద్రబాబు పోలీసు దమన కాండను కొన సాగిస్తున్నది. అయినా లెక్కచేయ కుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడంలో భాగంగా వైసీపీ శ్రేణులు గర్జించాయి, రాష్ట్రమంతా జన్ జీ సమూహంతో అట్టుడికింది. గత ఆరో తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఉద్యమంలో భాగంగా ఈరోజు నిరసన ర్యాలీలకు పిలుపునిస్తే ఎక్కడికక్కడ పోలీసులు అడ్డుకోవడం, లాఠీ ఛార్జ్, అరెస్టులు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరములుగా తాడిపత్రిలో వైసిపి కార్యక్రమాలకు అడ్డు తగులుతున్న సందర్భంగా అక్కడ సోమవారం కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు అంత వెంకటరామిరెడ్డిని మధ్యలోనే



అడ్డుకొన్నారు. శాసనమండలిలో వైసీపీ పక్ష నాయకుడుగా ఉన్న బొత్స సత్యనారాయణని అడ్డుకోవడం, పులివెందులలో వేలాదిగా తరలివచ్చిన జనంతో ఆర్డీవో కి వినతిపత్రం అందించడానికి వెళుతున్న ఎంపీ అవినాష్ రెడ్డి సమక్షం లోనే పోలీసులు విచక్షణారహితంగా లాఠీచార్జి చేయడం బట్టి ఈ రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశత్వం తారాస్థాయికి చేరింది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించినప్పుడు సమాధానం చెప్పాలే



కానీ ఎదురుదాడి చేయడం నియంతృత్వం. ఈ ప్రభుత్వం డీఎస్సీ 2025 లో ఎన్నిక కాబడిన ఉపాధ్యాయులను బజారుకు ఈడ్చి, వారికి రాజకీయ రంగు పులిమి వారి ఆత్మాభిమానంపై వైసిపి దెబ్బతీస్తున్నట్లు. ఎదురు దాడికి పురిగొల్పింది. వైసిపి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం ఎన్నుకోబడిన ఉపాధ్యాయులకు వ్యతిరేకం కాదు, ఉపాధ్యాయ ఎంపికలో జరిగిన అవకతవకలపై న్యాయ విచారణ చేయాలని, అర్హులకు న్యాయం చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మాత్రమే. తప్పు చేయనప్పుడు సిబిఐ విచారణకు ఎందుకు సిద్ధంగా లేరు? జీవో 76ను రద్దు చేసి, మెరిట్ అభ్యర్థులను కూడా రిజర్వేషన్ కోటా కింద ఎందుకు పిలవాల్సి వచ్చింది? ఎందుకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ కోటా సెలక్షన్ కోసం జీవో నెంబర్-4, 47 తీసుకు వచ్చింది, పదవ తరగతిలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఆశ్రయమిచ్చే త్రిబుల్ ఐటీలలో ఎందుకు డబ్బులు కట్టించుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ఆ డబ్బులు కట్టడానికి వారి తల్లిదండ్రులు పడిన కష్టాలు ఎన్ని? ప్రభుత్వ కళాశాలలోనే ఇలా ఉంటే ఫీజు రేయింబర్స్మెంట్ లేని కారణంగా ప్రైవేటు యాజమాన్యం విద్యార్థులను ఇంకెంత రాచి రంపాన పెడుతున్నదో అర్థం చేసుకోవచ్చు. అలాంటప్పుడు ఎందుకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లేదు, ఉద్యోగాలు ఇవ్వకపోతే ప్రతి ఒక్కరికి మూడు వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచి రెండు సంవత్సరములు దాటిపోతున్నా చెల్లించకపోవడం నేరం కాదా? వీటికి సమాధానం చెప్పకుండా ఎదురు దాడి చేయడం ఎంతవరకు సబబు? ఈ ప్రశ్నలకు సమాధానం చెబితే తప్ప వైసిపి ఉద్యమం ఆగదు. జన్ జీ తిరుగుబాటు మరింత తీవ్రతరం కాక తప్పదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవి రమణ, వైయస్సార్సీపి రాయలసీమజోనల్ అధికార ప్రతినిధి, వేణుగోపాలు, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దత్త పాన్ బ్రోకర్ పై చర్యలు తీసుకోవాలి

## -ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికలో వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజల ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇబ్బందులకు గురి చేస్తున్న దత్త పాన్ బ్రోకర్ పై చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల ఫిర్యాదు వేదికలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు మాట్లాడుతూ, హిందూపురం మెయిన్ బజారులో ఉన్న దత్త పాన్ బ్రోకర్ యాజమాన్యం పేదలు, సామాన్యుల ఆర్థిక అవసరాలకు అప్పులు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఆ అప్పులు చెల్లించేటప్పటికీ ఇంకా బకాయి ఉన్నట్లు చెబుతున్నారని, దీం బాధితులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల సూగూరు వెంకటేశులు అనే చేనేత కార్మికుడికి చెందిన 22 గ్రాములు బంగారు గొలుసు, ఉంగరం, ఒక బొట్టు కుదువు పెట్టుకొని రూ.50 వేలు అప్పుగా ఇచ్చారని, దీనికి వడ్డీ రూ.2గా చెప్పారని, పరిస్థితులు బాగా లేకపోవడంతో మధ్యలో వడ్డీ కట్ట లేదన్నారు. ప్రస్తుతం ఆ బంగారం విడిపించుకోవాలని సంబంధిత నిర్వాహకుడిని బాధితుడు సంప్రదిస్తే రూ.3.20 కడితే బంగారు ఇస్తామని దగా చేస్తున్నట్లు ఆరోపించారు. ఇలా పేదలు చాలామందికి బెదిరింపులతో కారుచౌకగా బంగారాన్ని కొట్టేస్తున్నారని తెలిపారు. పేదలు తాకట్టు పెట్టిన బంగారం ఇవ్వకుండా కష్టాలు పెడుతున్నారని పేర్కొన్నారు. వీరిపై కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని వినతిపత్రం ఇవ్వడం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ నాయకులు వెంకటేషులు, ఎంఎస్ఎఫ్ రవికుమార్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అన్ని వర్గాల సంక్షేమం

## -అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
## -టిడిపి సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం లోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని చలివెందలలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయవంతమైన పాలన సందర్భంగా "ఇంటింటికీ సుపరిపాలన" కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమగ్రంగా వివరించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అన్ని వర్గాలకు వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఒకవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అర్హులందరూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, హిందూపురం రూరల్ మండల కన్వీనర్ హెచ్.ఎన్. రాము, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ అశ్వర్థరెడ్డి, నాయకులు ఆదినారాయణ, అరుణాచల్ రెడ్డి, హనుమంతరాయుడు, చిన్నారెడ్డి, శివశంకర్ రెడ్డి, ఐటీడీపీ రామాంజినేయులు, తెలుగు యూత్ అధ్యక్షులు రామకృష్ణ, బాబు, రామకృష్ణారెడ్డి, నారాయణప్ప, నరసింహులు, చాంద్ భాషా, రామచంద్ర, విజయ్ రెడ్డి, నరేష్, రమేష్, కుమార్, సాయి, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుడి పోస్టు కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అతిథి ఆధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ అనూరాధ తెలిపారు. కళాశాలలో ఖాళీగా ఉన్న సివిక్స్ సబ్జెక్టుకు సంబంధించి అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఈ నెల 13వ తేదీన డెమోన్‌స్ట్రేషన్ క్లాస్ నిర్వహించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన అభ్యర్థి ప్రభుత్వ నిబంధనల మేరకు కళాశాలలో పనిచేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్ పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

## ఎయిడ్స్ అవగాహనపై పోస్టర్లు, బుక్‌లెట్లను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము



హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు లైంగిక సంక్రమణ వ్యాధుల నివారణ, పరీక్షలు, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించనున్న విస్తృత స్థాయి సమాచార, విద్యా మరియు కమ్యూనికేషన్ కార్యక్రమాల పోస్టర్లు, బుక్‌లెట్లను జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ సోమవారం రెవెన్యూ భవన్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ, హెచ్ఐవీ నియంత్రణలో ప్రజల అవగాహన అత్యంత కీలకమని పేర్కొన్నారు. హెచ్ఐవీ వ్యాప్తిని నివారించడం, ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం, చికిత్సను సకాలంలో పొందడం మరియు హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తులపై వివక్షను తొలగించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల్లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12, 2026 వరకు నిర్వహించనున్న ఈ ప్రత్యేక ఐఈసీ కార్యక్రమాల ద్వారా హెచ్ఐవీ నివారణ చర్యలు, స్వచ్ఛంద హెచ్ఐవీ పరీక్షల ప్రాముఖ్యత, చికిత్సను నిరంతరంగా కొనసాగించాల్సిన అవసరం, అలాగే హెచ్ఐవీ పట్ల సమాజంలో ఉన్న అపోహలు మరియు వివక్షను తొలగించే అంశాలపై విస్తృత ప్రచారం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డా. జయలక్ష్మి మాట్లాడుతూ, జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమం (చీూజూ) ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత, అధిక ప్రమాదంలో ఉన్న వర్గాలు మరియు సాధారణ ప్రజలకు చేరువయ్యేలా పోస్టర్లు, కరపత్రాలు, అవగాహన సమావేశాలు, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాలు తదితర మార్గాల ద్వారా ప్రచారం నిర్వహించనున్నట్లు వివరించారు. జిల్లా సూపర్వైజర్ జి.వి. రమణ మాట్లాడుతూ, ఈ రెండు నెలల కాలంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు కళాశాలల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్ మరియు లైంగిక సంక్రమణ వ్యాధులపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే హెచ్ఐవీ సంక్రమణకు అధిక అవకాశాలు ఉన్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా, మొబైల్ ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి మలోల, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, ఇతర జిల్లా అధికారులు, లింక్ వర్కర్స్ ప్రోగ్రామ్ రమేష్ యాదవ్, వారి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "విద్యార్థుల భవిష్యత్తు మా రాజకీయ అజెండా కాదు.. మా బాధ్యత!"

- "హామీలు కాదు.. అమలు కావాలి!"
- "మాటలు వద్దు.. డీఎస్సీపై సీబీఐ విచారణ జరపండి!"
- "పేద విద్యార్థుల చదువును ఆ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తాం!"
- "ప్రజల గొంతును అణచలేరు.. న్యాయం కోసం మా పోరాటాన్ని ఆపలేరు!"
- నిరసన ర్యాలీ కార్యక్రమంలో ప్రభుత్వంపై నిప్పులు చేరిన డాక్టర్ సాకే శైలజనాథ్.

ప్రజా భూమి శింగనమల

శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తో కలిసి మండల పార్టీ అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గం సమన్వయ కర్త డాక్టర్ సాకే శైలజనాథ్ పెద్దమ్మ గుడి సర్కిల్ నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు ఫ్లకార్డ్స్ ప్రదర్శిస్తూ నినాదాలతో తేరు బజారు వీధుల గుండా భారీ నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ. ఈరోజు బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మనం నిర్వహిస్తున్న ఈ ర్యాలీ ఒక సాధారణ రాజకీయ కార్యక్రమం కాదు. ఇది నిరుద్యోగ యువత ఆక్రందనకు ప్రతిరూపం. ఇది విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న పోరాటం. ఇది ఫీజురీయింబర్స్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్న పేద విద్యార్థుల ఆవేదన.ఇది డీఎస్సీ,అభ్యర్థులకు న్యాయం చేయాలనే డిమాండ్. అదే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి చాలా స్పష్టంగా చెబుతున్నాం.. ప్రజలను మభ్యపెట్టే మాటలు ఇక చాలూ! హామీలు ఇచ్చి తప్పించుకునే రోజులు ఇక చాలూ! యువత భవిష్యత్తుతో రాజకీయాలు ఆడే రోజులు ఇక చాలూ! ప్రజా సమస్యలకు సమాధానం చెప్పాల్సిందే! అని అన్నారు. డీఎస్సీ ప్రక్రియపై అభ్యర్థుల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



మేము అడుగుతున్న ప్రశ్న ఒక్కటే? అక్రమాలు జరగలేదని ప్రభుత్వం నమ్ముతున్నప్పుడు సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతోంది? సీబీఐ విచారణకు సిద్ధమవ్వండి. నిజాలు బయటకు రానివ్వండి. తప్పు జరగకపోతే ప్రభుత్వం క్లీన్‌చిట్ తీసుకోవచ్చు కాద. విద్యాశాఖకు సంబంధించిన ఇంత తీవ్రమైన ఆరోపణలు వస్తున్నప్పుడు సంబంధిత మంత్రి ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా? మంత్రి పదవి అంటే కేవలం అధికారం అనుభవించడానికి కాదు. బాధ్యత వహించడానికి! అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగం లేదు ఉపాధి లేదు పోటీ పరీక్షలకు ఖర్చులు పెరుగుతున్నాయి... కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోంది... ఇలాంటి పరిస్థితుల్లో నిరుద్యోగ యువతకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఏమి చేస్తోంది. పేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్య చదవాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ముఖ్యమైనది. ఒక తండ్రి తన కొడుకును చదివించడానికి అప్పు చేస్తాడు.ఒక తల్లి తన కూతురు చదువు కోసం తన బంగారం తాకట్టు పెడుతుంది. విద్యార్థి కాలేజీకి వెళ్లి "నా ఫీజు ఎప్పుడు వస్తుంది?" అని అడిగే పరిస్థితి వస్తే అది ప్రభుత్వ వైఫల్యం కాదా? ఇది విద్యార్థి భవిష్యత్తుతో ఆటలాడటం కాదా? అని అన్నారు. ఈరోజు శింగనమల నియోజకవర్గం గడ్డమీద నుంచి నేను ప్రభుత్వానికి ఒక బహిరంగ సవాల్ చేస్తున్నాను.డీఎస్సీలో తప్పు జరగలేదని మీకు అంత నమ్మకం ఉంటే --- సీబీఐ విచారణకు అంగీకరించండి! ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు లేవని చెబితే --- పూర్తి లెక్కలను ప్రజల ముందు పెట్టండి! నిరుద్యోగ భృతిపై హామీ ఉంటే --- అమలు తేదీ ప్రకటించండి! యువత భవిష్యత్తుపై మీకు చిత్తశుద్ధి,ఉంటేహాహాఉద్యోగాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించండి! ప్రభుత్వం వెంటనే స్పందించాలి. మా నాలుగు డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి! డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరపాలి! బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి! ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలి! నిరుద్యోగ భృతి 3,000 వెంటనే అమలు చేయాలి ఈ నాలుగు డిమాండ్లు నెరవేరే వరకు మన పోరాటం ఆగదు! అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

# సురక్షిత ప్రసవం ప్రతి గర్భవతి హక్కు

## -హైరిస్క్ గర్భాలను ముందుగానే గుర్తించాలి -డీపీఎంఓ డా. జయం పద్మజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆరోగ్యకరమైన గర్భాలు, సుఖప్రసవాలే వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన ధ్యేయమని జిల్లా ప్రోగ్రాం మానిటరింగ్ అధికారి (డీపీఎంఓ) డాక్టర్ జయం పద్మజ పేర్కొన్నారు. ప్రతి గర్భవతికి సురక్షిత ప్రసవం అందేలా క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అర్మాన్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో అధిక ప్రమాదకర గర్భాల మార్గదర్శకాలు అనే అంశంపై హిందూపురం పరిసర ప్రాంతాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం స్థానిక జిల్లా ఆసుపత్రిలోని డీఈఐసీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జయం పద్మజ మాట్లాడుతూ, హైరిస్క్ ప్రెగ్నెన్సీపై పలు సూచనలు చేశారు. తల్లి, పుట్టబోయే బిడ్డకు ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశమున్న గర్భధారణను అధిక ప్రమాదకర గర్భధారణగా పరిగణిస్తారని తెలిపారు. హైరిస్క్ గర్భాలను ప్రోటోకాల్ ప్రకారం ముందుగానే గుర్తించడం ఎంతో కీలకమన్నారు. గర్భిణులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్తపోటు, మధుమేహం తదితర సమస్యలను గుర్తించి అవసరమైన రక్త పరీక్షలు చేయించాలన్నారు. ప్రత్యేక వైద్యుల పర్యవేక్షణతో పాటు అత్యవసర వైద్య సేవలు అవసరమైన సందర్భాల్లో ముందస్తు ప్రణాళిక



రూపొందించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ప్రతి ఆరోగ్య కార్యకర్త తమ పరిధిలోని గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ప్రమాదకర గర్భాలను ప్రారంభ దశలోనే గుర్తించి సంబంధిత వైద్యులకు సమాచారం అందించాలని సూచించారు. తద్వారా తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడుతూ సురక్షిత ప్రసవాలకు మార్గం సుగమం చేయవచ్చన్నారు. శిక్షణ కార్యక్రమంలో వైద్యులు డా. స్వరూపరెడ్డి, డా. జయంత్ నాయక్ శిక్షకులుగా వ్యవహరించారు. పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హైరిస్క్ గర్భాలు, ప్రసవ సమయంలో ఎదురయ్యే ప్రమాదాలు, ప్రమాదకర సంకేతాలపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. గర్భిణి ఆరోగ్య చరిత్ర, రక్తహీనత, గతంలో ప్రసవపూర్వ రక్తస్రావం ఉన్న చరిత్ర, మధుమేహం, మూర్ఛ వ్యాధి వివరాలు, గుండె జబ్బులతో గర్భధారణ తదితర సుమారు 20 కీలక అంశాలను హైరిస్క్ గర్భధారణలో పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. మొదటి రోజు పది ప్రధాన అంశాలపై ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ ఇచ్చి, అనంతరం ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించినట్లు శిక్షకులు తెలిపారు. ముఖ్యంగా గర్భధారణ సమయంలో తలెత్తే ప్రధాన ఆరోగ్య సమస్యలు, ప్రమాదకర సంకేతాలను ముందుగానే గుర్తించే విధానాలపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చామన్నారు. రెండో రోజు గైనకాలజీ నిపుణులతో కలిసి మిగిలిన అంశాలపై శిక్షణ కొనసాగించనున్నట్లు డాక్టర్ స్వరూపరెడ్డి, డాక్టర్ జయంత్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆరోగ్య కార్యకర్తలతో పాటు నరసింహులు, ముస్తఫా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన కార్మిక, కర్షకులు -పురంలో జైల్‌భరో విజయవంతం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమం హిందూపురంలో విజయవంతమైంది. కార్మిక, కర్షకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ సమస్యలపై గళమెత్తారు. పట్టణంలోని ఇందిరా పార్క్ నుంచి ప్రారంభమైన మహాప్రదర్శన సద్భవనా సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, మెయిన్‌బజార్ మీదుగా ప్రధాన తపాలా కార్యాలయం వరకు సాగింది. అనంతరం కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, పట్టు రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు వీఆర్ రాము తదితరులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అన్ని







రంగాల కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు కనీసం రూ.26 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఆప్కాస్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, పాత గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.700 కూలి చెల్లించాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల వేతనాలను పెంచకపోగా, కార్మికులకు రక్షణగా ఉన్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని నాయకులు విమర్శించారు. ఈ కోడ్‌ల ద్వారా కార్మికుల హక్కులను హరించి, బడా కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం చేకూర్చే విధంగా విధానాలను రూపొందించారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. గతంలో కేంద్రం 90 శాతం, రాష్ట్రం 10 శాతం నిధులు భరించే విధానం ఉండగా, ప్రస్తుతం కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించే విధంగా మార్పులు తీసుకురావడం వల్ల రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పాత ఉపాధి హామీ పథకాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతుల ఆదాయాలు తగ్గిపోతుంటే నిత్యావసర వస్తువుల ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు కనీస వేతనం, వ్యవసాయ కార్మికులకు మెరుగైన ఉపాధి కల్పించే వరకు ఉద్యమాలను కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, అధ్యక్షులు నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు బాలాజీ, కృష్ణమూర్తి, మంజు, సీనప్ప, మహిళా నాయకులు కవిత, మహేశ్వరమ్మ, గంగరత్న, చిలమత్తూరు సీఐటీయూ నాయకులు వెంకటేష్, రామచంద్ర, వ్యవసాయ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, సివిల్ సప్లై యూనియన్ నాయకులు శ్రీరాములు, నాగార్జున, రామంజి ప్రసాద్, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, శోభారాణి, పంచాయతీ కార్మికులు కొల్లప్ప, నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.లో తాగుబోతుల సంఖ్య భారీగా పెరిగింది -పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
ఆంధ్రప్రదేశ్ లో మద్యం. బంగ్యాకు . సేవించడం ఎక్కువైందని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విచ్చలవిడిగా బెల్ట్ షాపులు. హోటలలో. దాబాలలో. కూలింగ్ షాపుల్లో. హైవేలో. అమ్మకాలు జరుగుతున్నాయని దీనివల్ల చాలా మంది యువత మద్యానికి బానిస అయ్. సేవించి.మోటార్ సైకిళ్లు. కార్లు. లారీలు. బస్సులు. నడపడంతో ప్రమాదాలు జరిగి నిత్యం చాలామంది చనిపోవడం జరుగుతున్నదని. తల్లిదండ్రులు ఎంతో ప్రేమతో పెంచి పెద్ద చేసి ప్రయోజకుడు అవుతారని. ఊహించుకుంటారు. వాళ్లు దూరాలవాట్లకు అలవాటు పడి. వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని. మద్యానికి డబ్బులు లేకపోతే ఇంట్లో దొంగతనంగా



తీసుకోవడం. తాగి వచ్చి తల్లిదండ్రులు పై దాడులు చేస్తున్నారని. అలాగే పెళ్లయిన వాళ్లు మద్యం సేవించి భార్యా పిల్లల పై దాడులు చేయడం. చంపడం జరుగుచున్నదని. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత. 4380. దుకాణాలు సంఖ్యను 2934.తగ్గించడం జరిగిందని (33 %) ప్రభుత్వానికి 20వేల కోట్లు ఆదాయం వచ్చేదని. ఉదయం 10:00 నుంచి రాత్రి 9 గంటల వరకు షాపులు ఉండేవని .ఇప్పుడు చంద్రబాబు గారు అధికారం వచ్చిన తరువాత .4376. దుకాణాలను బార్లను పెంచారని. ప్రభుత్వానికి ఆదాయం దాదాపు30 వేల కోట్లకు పైగా. పెరిగిందని ఇప్పుడు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు షాపులు తెలిసే ఉంటాయని. బెల్ట్ షాపుల గురించి చెప్పనవసరం లేదని. ఎక్సైజ్ శాఖ. పోలీసులు. ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని. ఇంతకుముందు ఒకరికి ఒక బాటల్ ఇచ్చే వాళ్ళని. ఎక్కువ బాటిల్స్ తీసుకొనిపోతే కేసులు పెట్టే వారిని.ఇప్పుడు ఒకరికి ఎన్ని మందు బాటిల్స్. అయినా ఇస్తున్నారని. కేసులు మాత్రం పెట్టడం లేదని. ఇప్పుడు ఉన్న షాపు లే కాక ఇంకా కొత్త షాపులను మంజూరు చేస్తారు అని తెలుస్తు నది .ఇలాగే కొనసాగితే మద్యం సేవించినవారు. అఘాయిత్యాలకు. హత్యలకు. సంఘవిద్రోహ శక్తులుగా మారే ప్రమాదం ఉందని. అతిగా మద్యం సేవించి.చిన్న వయసులోనే చనిపోవడం జరుగుతున్నదని వారి లివర్. కిడ్నీలు .చెడిపోయి ఆస్పత్రిలో చుట్టూ తిరుగుతు న్నారని .కావున ఇప్పటికైనా మహిళలందరూ మేల్కొని.గతంలో మాదిరిగా ఉద్యమించి బెల్ట్ షాపులను. రద్దు చేసే విధంగా పోరాటం చేయాలని.చేసే విధంగా ముందుకు రావాలని. మన కుటుంబ సభ్యులను మనమే కాపాడుకుందాం. పార్టీ రహితంగా అందరం పోరాడుదాం అని. నాగార్జున రెడ్డి అన్నారు.

# ఘనంగా తిరుపతిరెడ్డి నగర్ 12 వ వార్షికోత్సవం

**- నిరుపేదలకు ఇంటి పట్టాలుఇవ్వ కపోతే రిలేదీక్షలు:సిపిఐహెచ్చరిక**

ప్రజాభూమి పోరుమామిళ్ల :
పోరుమామిళ్ల పట్టణంలోని రెడ్డి నగర్ 12వ వార్షికోత్సవవేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా రంగసముద్రం పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్1008/2 1 లో గత 11 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు ఇంటి పట్టాలు ఇవ్వక పోవడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులువీరశేఖర్, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ తీవ్రస్థాయి లో మండిపడ్డారు. దశాబ్దకాలంగా నివాసముంటున్నపేదలకురెవెన్యూ



అధికారులుఎందుకు పట్టాలు ఇవ్వడం లేదని వారు నిల దీశారు. ఈ కాలనీకి వెంటనే మౌలిక వసతులు కల్పించాలని, నివాసం ఉంటున్న ప్రతి ఒక్కరికీ హక్కు పత్రాలు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలోని పేదలు ఎండకు, వానకు, గాలికి, చలికి తట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్నా రని, పిల్లలను బడికి పంపలేక చిన్నచిన్న దుకాణాల్లో, హోటళ్లలో పనులు చేసుకుం టూ జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరుచే యాలని,లేనిపక్షంలో రిలే దీక్షలు చేపడతామని రెవెన్యూఅధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పి.వి. రమణ, మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవ, సఫా, షాహిదా, పేరయ్య, విశ్వానమ్మ, జ్యోతి, బాలమ్మ, రాబియమ్మ, బెల్లం బాషా, విష్ణు, శ్రీనివాసులు, రంగాచారి, చాంద్ బాషా తదితరులతోపాటు భారీ సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించిన పంచాయతీ కార్మికులు, ఏఐటీయుసి

ప్రజాభూమి పోరుమామిళ్ల :
కడప జిల్లా పోరుమామిళ్ల గ్రామపంచాయతీ కార్మికులకు 15 నెలలు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకపోతే కుటుంబాలు జీవనోపాధి ఎలా అని ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు సివి రమణ, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏఐటియుసి ఏరియా అధ్యక్షులు సఫా,లు అధికారులు కల్లబొల్లి మాటలు చెప్పి, కాలయాపన చేసి పనులు చేయించుకునే శ్రద్ధ వారికి జీతాలు పెట్టడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని



వారు ప్రశ్నించారు అనంతరం వారు విలేకరులతో సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు జీతం అకౌంట్ లో జమ కాకపోతే, గంటకు ఒకసారి అకౌంట్ ని చెక్ చేసుకుంటారు కానీ పంచాయతీ కార్మికులకు ఎనిమిది నెలలు, లైటర్లకు 14 నెలలు, వాటర్ సిబ్బందికి 12 నెలలు జీతాలు ఇవ్వకపోతే వారికి అంగట్లో సరుకులు ఇవ్వడం లేదు, పిల్లలకు ఫీజు కట్టలేదని బడికి రావద్దు అంటున్నారు. హాస్పటల్లోకి వెళ్లాలన్నా చేతిలో చిల్లి నయా పైసా లేకపోయి అధికారులు ఎప్పుడు జీతాలు ఇస్తారా అని. కాచుకొని ఉంటే, కార్మికులకు పెరిగిన ధరలు, వేతనాలు రాక వారి ఇబ్బందులు చెప్పాలంటే గుండెను పిండేసే విధంగా వారి బాధలు ఉండడం చాలా బాధాకరమన్నారు అలాగే ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఈవో పిఆర్డి విన్సెంట్ బాబు,పంచాయతి సెక్రటరీ యశ్వంత్ వారి ధర్నా వద్దకు వచ్చి మాకు ఎన్ని పనులు ఉన్నా ప్రధానమైన సమస్య మీ జీతాల పైనే మేము అధికారులతో మాట్లాడి ఈనెల 30 తేదీలోపు డబ్బులు అకౌంట్లో జమ చేసే బాధ్యత మాది అని చెప్పడంతో ఎవరికి కార్మికులు ఒప్పుకొని విధుల్లోకి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు పేరయ్య, మండల సహాయ కార్యదర్శి కేశవ, పంచాయతీ యూనియన్ నాయకులు నాగేష్, విష్ణు, గురయ్యా, ఓబులమ్మ, శారద, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆర్థిక భరోసా

**- లబ్ధిదారునికి రూ.82 వేల చెక్కు పంపిణీ**

ప్రజాభూమి, వేంపల్లె
ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తోందని టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర లు తెలిపారు. సోమవారం పులివెందుల లోని టిడిపి కార్యాల యంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) చేతుల



మీదుగా లబ్ధిదారు ఆంజనేయులుకు రూ.82 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనంగా నిలుస్తోందన్నారు. అత్యవసర వైద్య అవసరాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికసహాయం అందిస్తూ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని , ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే టిడిపి కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ క్లస్టర్ ఇన్చార్జి మహమ్మద్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో డీఎస్సీ అక్రమాలపై వైసీపీ ర్యాలీ- పోలీసుల స్వల్ప లాఠీచార్జ్

ప్రజాభూమి,పులివెందుల
డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలపై నారా లోకేష్ రాజీనామా చేయాలని, సిబిఐ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ పులివెందులలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాత ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఆర్డీఓ కార్యాలయం గేటు వద్దకు చేరుకున్న కార్యకర్తలు ఒక్కసారిగా లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి పోలీసులు వారిని అదుపు చేసేందుకు స్వల్పంగా లాఠీచార్జ్ చేశారు. డీఎస్పీ మురళి నాయక్ తన లాఠి కి పని పెట్టారు.ఈ ఘటనతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల జులుం నశించాలి అంటూ కార్యకర్తలు విద్యార్థులు నినాదాలు చేపట్టారు.అనంతరం పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. లాఠీచార్జ్ లో ఎవరికీ తీవ్ర గాయాలు కాలేదని సమాచారం.



# ఉనికి కోసమే వైకాపా పోరాటం

**- డీఎస్సీ--2025లో అక్రమాలు జరిగి ఉంటే ఆధారాలను ప్రభుత్వానికి అందించాలి- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

ప్రజాభూమి, వేంపల్లె
రాష్ట్రంలో రాజకీయ ఉనికిని కాపాడుకు నేందుకే వైకాపా డీఎస్సీ అంశంపై ఆందోళనలు చేస్తోందని బీజేపీ జిల్లా అధి కార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.



స్థానిక పట్టణంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన డీఎస్సీపై వైకాపా అనవసరంగా రాద్ధాంతం చేస్తూ ప్రజల్లో అయోమయం కలిగించే ప్రయత్నం చేస్తోందన్నారు. డీఎస్సీ అంశంలో హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామిని రాజకీయాలకు ఉపయోగించుకోవడం సరికాదన్నారు. డీఎస్సీ అవకతవకల వల్ల నష్టపోయిన ఒక్క అభ్యర్థినైనా చూపించాలని ప్రశ్నించారు. డీఎస్సీ--2025లో అక్రమాలు జరిగి ఉంటే అందుకు సంబంధించిన ఆధారాలను ప్రభుత్వానికి అందించాలని సూచించారు. అవకతవకలు నిర్ధారణ అయితే ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే డీఎస్సీ--2025ను రద్దు చేస్తామని వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారని, అలా చేస్తే కష్టపడి ఉద్యోగాలు సాధించిన 16 వేల మంది అభ్యర్థుల కుటుంబాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ అంశంపై వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీలో చర్చకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మొద్దు

**- ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే నోటిఫికేషన్, మార్గదర్శకాలను మాత్రమే విశ్వసించాలి- టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్**

ప్రజాభూమి, వేంపల్లె



డీఎస్సీ నోటిఫికేషన్పై ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలతో నిరుద్యోగ యువతలో అనవసర గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ అన్నారు. డీఎస్సీకి సంబంధించిన వివరాలను ప్రభుత్వం అధికారికంగా వెల్లడిస్తుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ఖాళీలను భర్తీ చేయడం, నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంపై దృష్టి సారించిందన్నారు. డీఎస్సీ నియామక ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను యువత గమనించాలని సూచించారు. వైసీపీ నేతలు డీఎస్సీ అంశంపై చేస్తున్న వ్యాఖ్యలను రాజకీయ కోణంలో కాకుండా నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని చూడాలని నామా వేమకుమార్ అన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ప్రచారాలను ఆధారంగా చేసుకుని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అధికారికంగా ప్రకటించే నోటిఫికేషన్, మార్గదర్శకాలను మాత్రమే విశ్వసించాలని కోరారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియపై స్పష్టమైన సమాచారం కోసం అధికారిక ప్రకటనలను పరిశీలించాలని సూచించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ అన్నారు.

# భారీ జనసునామీ మధ్య వైకాపా నిరసన ర్యాలీ... మెగా డీఎస్సీ కాదు - దగా డీఎస్సీ

**-లోకేష్ రాజీనామా చేయాలి - ఎంపీ అవినాష్ రెడ్డి**

ప్రజాభూమి,పులివెందుల
మెగా డీఎస్సీ కాదు - ఇది దగా డీఎస్సీ అంటూ డీఎస్సీ అక్రమాలపై నిరసనగా వైకాపా ఆధ్వర్యంలో పులివెందులలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. వైఎస్ జగన్ ఆదేశాల మేరకు సోమవారం పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు చేపట్టిన ఈ ర్యాలీకి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి. సతీష్ కుమార్ రెడ్డి నేతృత్వం వహించారు. వేలాది మంది కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ డీఎస్సీ పేరుతో ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమా





డుతోంది. పేపర్ లీకేజీ, అక్రమాలపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలి. డీఎస్సీని నిర్వీర్యం చేసిన మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు.రెండేళ్ల కూటమి పాలనపై విమర్శలు "నిరుద్యోగులకు నెలకు రూ 3000 భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు పట్టించుకోలేదు. గత 2 ఏళ్లలో రూ 2.08 లక్షల కోట్ల నిరుద్యోగ భృతి బకాయిలు ఉన్నాయి. అలాగే విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రూ 8,000 కోట్లు కూడా పెండింగ్లో ఉన్నాయి. సూపర్ సిక్స్ హామీలు కూడా గాలికొదిలేశారు" అని మండిపడ్డారు.ర్యాలీ వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి ఆర్డీవో కార్యాలయానికి చేరుకునే క్రమంలో పోలీసులు అడ్డుకోగా తోపులాట జరిగి స్వల్ప లాఠీచార్జి జరిగింది. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి ఆర్డీవోకు వినతిపత్రం అందజేసి, ఇలాంటి నికృష్ట పాలనను ఎప్పుడూ చూడలేదు. జగనన్న హామీలన్నీ నెరవేర్చాం. కానీ కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారికి అతికారి క్రిష్ణ ఆర్థికసాయం



త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
ప్రజాభూమి, ఒంటిమిట్ట: క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న పదేళ్ల చిన్నారి జై కైలాష్ కుటుంబానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త అతికారి కృష్ణ అండగా నిలిచారు. మండలంలోని కొత్తమాధవరం గ్రామానికి చెందిన జై కైలాష్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్య చికిత్సకు భారీగా ఖర్చవుతుండటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న అతికారి కృష్ణ మానవతా దృక్పథంతో స్పందించారు. ఆయన సూచనల మేరకు సోమవారం జనసేన నాయకులు చిన్నారి ఇంటికి వెళ్లి కైలాష్‌ను పరామర్శించారు. అనంతరం చిన్నారి తల్లి లక్ష్మీప్రియకు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, జై కైలాష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచిన అతికారి కృష్ణకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత విభాగం వికాస కార్యదర్శి రాటాల రామయ్య, అవ్వారు రవిశంకర్, దాసరి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నమ్మకు జలహారతి.. చీర సమర్పణ

**- తాగునీటి కొరత లేకుండా చర్యలు.. నీటిని పొదుపుగా వినియోగించాలి: ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

ప్రజాభూమి, సిద్ధవటం: పెన్నా నదిలోకి నీరు చేరడంతో కడప నగర ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ రాయలసీమ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి సోమవారం పెన్నమ్మకు జలహారతి పట్టి చీర సమర్పించారు. సిద్ధవటం మండలం లింగంపల్లి సమీపంలోని పెన్నా నది వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి



మాట్లాడుతూ తక్కువ వర్షపాతం కారణంగా కడప నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా గండికోట నుంచి మైలవరం జలాశయానికి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. సుమారు ఐదు లక్షలకు పైగా జనాభా ఉన్న కడప నగరానికి తాగునీటి కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బ్రహ్మసాగర్ నుంచి నీటిని తరలించే పనులకు టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. టీడీపీ రాయలసీమ కోఆర్డినేటర్ శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ప్రతి వర్షపు నీటి బొట్టును జలాశయాల్లోకి మళ్లించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. మైలవరం జలాశయం నుంచి 250 క్యూసెక్కుల తాగునీటిని ఆదినిమ్మాయపల్లె ద్వారా కేసీ కెనాల్‌లోకి, అక్కడి నుంచి పెన్నా నదిలోకి విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కడప నగర ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, ఎస్ఈ చెన్నకేశవరెడ్డి, డీఈ విజయకుమార్‌రెడ్డి, ఏఈ అంజినీకుమార్, స్థానిక టీడీపీవఅం నాయకులు పాలకొండయ్య, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 13న సిద్ధవటంలో మండల సర్వసభ్య సమావేశం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని ఎంపీపీ సభాభవనంలో ఈ నెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు. ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని శాఖల అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సింగిల్‌విండో అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఆయా శాఖలకు సంబంధించిన 90 రోజుల ప్రగతి నివేదికలను అధికారులు తప్పనిసరిగా సమావేశానికి తీసుకురావాలని ఎంపీడీవో తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి ఆలయానికి కోడి రమణ 20,000 రూ వితరణ

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల బ్రాహ్మణపల్లి రోడ్డులోని శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి ఆలయానికి మాజీ కౌన్సిలర్ కోడి రమణ రూ.20,000 వితరణ చేశారు.ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు మైక్ సెట్ కోసం ఈ మొత్తాన్ని



సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి రాయుడు, కనక ల చేతుల మీదుగా అందజేశారు.ఆగస్టు 12 బుధవారం ఆలయ నాలుగో వార్షికోత్సవం, అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కోడి రమణ తెలిపారు.ఈ సందర్భంగా వైకాపా చేనేత జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య రూ 5,000 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమిప్రభుత్వ లక్ష్యం.. ఒకేసారి 111 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**బీటెక్ రవి చేతుల మీదుగా రూ.1.10 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ**



ప్రజాభూమి, పులివెందుల
పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం మరోసారి తన చిత్తశుద్ధి చాటుకుంది.సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో 111 మంది లబ్ధిదారులకు రూ.1 కోటి 10 లక్షల 890 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం పులివెందుల కార్యాలయంలో పంపిణీ చేశారు.అనారోగ్యం, వైద్య ఖర్చులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని బీటెక్ రవి తెలిపారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

మంగళవారం 11 ఆగష్టు 2026


## పచ్చని భవిష్యత్తుకు బాటలు

### విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ఎస్సై హరిప్రసాద్




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాలలో సోమవారం హరిత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బి.ఎన్ కండ్రిగ సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో సుమారు 200 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు మరియు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్ఐ హరిప్రసాద్ తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని క్రమం తప్పకుండా సంరక్షించి పెంచినప్పుడే పర్యావరణానికి నిజమైన మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని మొక్కల సంరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న గిరిజన కుటుంబానికి అండగా నిలిచిన జనసేన పార్టీ పేట బ్రదర్స్ మిత్ర బృందం గంధం శ్రీను



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు మండలం లోని పొయ్యి పంచాయతీలోని గాబుచేను గిరిజన కాలనీకి చెందిన తిరుపాలు అనే వ్యక్తి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు, కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు అతని రెండు కాళ్లు మరియు చేతులు పూర్తిగా గాయపడి నిలబడలేని కనీసం చేతులు కూడా పైకి ఎత్తలేని పరిస్థితిలో మంచానికి పరిమితం అయిపోయాడు అంతేకాకుండా మిగిలిన జీవితం మొత్తం కూడా మంచానికి పరిమితమైనటువంటి పరిస్థితి దురదృష్టవశాత్తు అతనికి రావడం జరిగింది, ఇది తెలుసుకున్న పొయ్యి పంచాయితీ జనసేన పార్టీ నాయకులు గంధం శ్రీను ఆధ్వర్యంలో ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మీ కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని, రానున్న రోజుల్లో కూడా మీకు సహాయంగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, తేజ,గంధం శీను.కల్లిపూడి వెంకటేష్, మనీ, దినేష్, నవీన్,లక్ష్మీపతి, ముని చంద్ర, చైతన్య, తులసి వీర మహిళ శ్రీకాళహస్తి టౌన్ బ్యాంక్ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి...

### కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయడంతో పాటు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపు మేరకు సోమవారం శ్రీకాళహస్తిలో జైలు భరో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీవో కార్యాలయాన్ని సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకులు రైతులు, కార్మికులతో కలిసి ముట్టడించారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో తిప్పి కొట్టాలని పుల్లయ్య పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని దినాలు, రోజుకు రూ.700 దినసరి వేతనం అందించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యవసాయ రంగాన్ని ప్రమాదంలోకి నెట్టేసేలా అమెరికాతో చేసుకున్న అన్ని స్వేచ్ఛా ఒప్పందాలను రద్దు పర్చాలని స్పష్టం చేశారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, వెంకటేష్, గురునాథం, రాజా, చుట్టు గురవయ్య, వసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, సుబ్బయ్య, జేకే రమణయ్య, రైతు సంఘం నాయకులు రంగయ్య, ధనంజయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి పీఠంలో వైభవంగా ధర్మరక్షణ యజ్ఞం

### యజ్ఞంలో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం రామచంద్రపురం మండలంరాయల చెరువుల కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠ మహాక్షేత్రంలో నిత్యం కొనసాగుతున్న ధర్మరక్షణ యజ్ఞంలో రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి దంపతులు విశేషంగా పాల్గొన్నారు. పీఠం ఆవరణలో నిర్వహించిన ఈ మహాయజ్ఞంలో స్వయంగా ఆహుతులు సమర్పించి, పీఠాధిదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మ్రొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠాధిపతులు, జగద్గురు శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి వారిని,



మరియు శ్రీ శక్తి పీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి, "శక్తి గురు" శ్రీ రమ్యానంద భారతీ స్వామిని వారిని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకుని, వారి దివ్య ఆశీస్సులు అందుకున్నారు. పీఠం అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య వేదా శీర్వచనం గావించి, తీర్థప్రసాదాల ను అందజేశారు. రాయలచెరువులో ఆగస్టు 8వ తేదీ నుండి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం కొనసాగుతున్న ఈ ధర్మరక్షణ యజ్ఞంలో వేలాదిమంది భక్తులు నిత్యం పాల్గొంటూ, స్వయంగా ఆహుతులు సమర్పిస్తూ, ధర్మసంరక్షణ మహాసంకల్పంలో భాగస్వాములై లోక కళ్యాణం కోసం తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారు. "ధర్మో రక్షతి రక్షితః" అన్న వేదవాక్యాన్ని ఆచరణలో నిజం చేస్తూ, తమ సంకల్పశక్తిని సమిష్టి ధర్మరక్షణగా మలుచుకుంటున్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకూ పోరు ఆగదు

### - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్ డీఎస్సీ 2025 నియామకాల్లో జరిగిన తీవ్ర అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలో నిరసన ర్యాలీ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2024 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మొదటి సంతకం 'మెగా డీఎస్సీ' అంటూ 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తున్నామని హడావుడి చేశారు.కానీ తీరా చూస్తే, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఆ పోస్టులను అంగట్లో సరుకుల్లా పంచిపెట్టారు.మరి ముఖ్యంగా స్పోర్ట్స్ కోటాలో కనీసం పతకాలు సాధించకపోయినా, 'ఛాంపియన్స్' పేరుతో టీడీపీ కార్యకర్తలకు ఉద్యోగాలు ఇచ్చారు.కనీసం ఇంటర్ కూడా పాస్ అవ్వని వారికి నకిలీ సర్టిఫికేట్లతో స్పోర్ట్స్ కోటా కింద ఉద్యోగాలు కట్టబెట్టడం అత్యంత దారుణం. అర్హత ఉన్నవారికి డీఎస్సీ ఉద్యోగాలు ఇవ్వాలనేదే మా ప్రధాన డిమాండ్ అంతేగానీ ఉన్నవారిని తొలగించాలన్నది మా ఉద్దేశం కాదు.గతంలో మన జగనన్న పాలనలో సచివాలయ వ్యవస్థ ద్వారా ఒక్క చిన్న పొరపాటు కూడా జరగకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా ప్రభుత్వ ఉద్యోగాలు అందించాం.కానీ నేడు అర్హత లేని వారిని ఉపాధ్యాయులుగా కూర్చోబెడితే మన పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుంది.డీఎస్సీ నియామకాల్లో జరిగిన ఈ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి ..బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 2024 ఎన్నికల సమయంలో చదువుకున్న నిరుద్యోగులకు నెలకు 3,000 ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు.గత 2014లోనూ 2,000 ఇస్తామని చెప్పి, 2019 ఎన్నికల 4 నెలల ముందు తూతూ మంత్రంగా ఇచ్చి మోసం చేశారు.నేడు రాష్ట్రంలో ఉన్న 20 లక్షల మందికి పైగా నిరుద్యోగులకు ఉన్నారు.20 లక్షల నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి నెలకు 60 కోట్లు అలాగే సంవత్సరానికి 720 కోట్లు అలాగే ఈ రెండున్నర సంవత్సరాలకు గాను దాదాపు 2000 కోట్లు నిరుద్యోగ భృతి ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలి. అలాగే ఏడాదికి 4 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైందో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన నిధులు అందక విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఆ బకాయిలను వెంటనే చెల్లించాలి. జగనన్న హయాంలోనే భోగాపురం ఎయిర్‌పోర్ట్ పనులు 86% పూర్తయ్యాయి.మిగిలిన 14% పనులు పూర్తి చేసి,మొత్తం తామే చేశామని టీడీపీ నాయకులు సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నారు. ప్రజలను ఎంత మభ్యపెట్టాలని చూసినా, అది జగనన్న కట్టించిన ఎయిర్‌పోర్ట్ అనే నిజం ప్రజలకే కాకుండా ప్రధాని మోదీ గారికి కూడా తెలుసు.జగనన్నకు ప్రజలకు మంచి చేయడమే తెలుసు కానీ మోసం చేయడం తెలియదు.మేము ప్రజలకు మంచి చేయడంపైనే దృష్టి పెట్టాం తప్ప ప్రచారం చేసుకోవడం మాకు రాలేదు. కానీ టీడీపీ ప్రభుత్వం ఏ మంచి చేయకపోయినా, ఏదో చేసేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడంలోనే కాలం గడుపుతోంది.వైఎస్సార్సీపీ పాలనలోని 5 ఏళ్లలో 2 ఏళ్లు కోవిడ్ వంటి క్లిష్ట సమయం ఉన్నప్పటికీ, మిగిలిన 3 ఏళ్లలో ప్రతి నెలా ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చాం తప్ప ఎప్పుడూ మోసం చేయలేదు. కానీ నేడు రాష్ట్రంలో ప్రజా సంక్షేమం పూర్తిగా మూలనపడింది. డీఎస్సీ అభ్యర్థులకు, విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నవాసుదేవ నాయుడు, జెడ్పిటిసి సంధ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ బాషా, పగడాల రాజు, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు గంగారి రమేష్, అత్తురూ హరి ప్రసాద్ రెడ్డి,బాబ్జీ రెడ్డి ,రేణిగుంట టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్,ఏర్పేడు ఇన్చార్జి గున్నేరి కిషోర్ రెడ్డి,మండల ప్రెసిడెంట్ రమణయ్య యదవ్, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ డా.కోగల సుబ్రహ్మణ్యం,మాజీ సర్పంచ్ నగేష్,కోవి చంద్రయ్య నాయుడు, కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, గోరా, విద్యార్థి విభాగ అధ్యక్షులు బంగారు దిలీప్, యువత విభాగ అధ్యక్షులు సూర సురేష్, సురేంద్ర యాదవ్, జంలేష,కామి వెంకటేశ్వరులు, శ్రీకాళహస్తి మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరులు నాయుడు, ముని కృష్ణ రెడ్డి, చింత రాజేంద్ర పసల కృష్ణయ్య, నాగరాజు రెడ్డి,మున్నా రాయల్, బులెట్ జయశ్యాం రాయల్, ప్రకాశం పంతులు, ఉత్తరాజి శరవణ కుమార్, లక్ష్మి పతి ర్రాడ్డి కంటా ఉదయ్ కుమార్, కంచి గురవయ్య,యుగంధర్ రెడ్డి, మహబూబ్ బాషా,శ్రీకాళహస్తి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు పర్వీన్,అస్లాం, ఫజల్, గఫోర్, సాదిక్, షరీఫ్,షబ్బీర్, శివ రెడ్డి, బాలి రెడ్డి, మునిరత్నం రెడ్డి, సుమతమ్మ, సాగీరా బీ, షర్మిల ఠాగూర్, సునీత సింగ్, జయకృష్ణ రెడ్డి,, రాజ్యలక్ష్మి,భారతమ్మ, బుజ్జమ్మ, మధుమోహన రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పెరుమాళ్, మునిరాజ, వయ్యాల మనోహర్ రెడ్డి, అమర్, శ్రీనివాస్ రెడ్డి, మల్లి మొదలియర్, రఘు నాయుడు, దేవి, బత్తి శెట్టి, మస్తాన్, దీపక్ రెడ్డి, నరసింహా నాయుడు, నరేష్,గిరి, దయాకర్ రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి,రాజ్ ప్రకాష్, మునికృష్ణ యాదవ్ బిల్లు సాయి లత,చెంచయ్య నాయుడు, గాధిపకుల కిరణ్,గుణ, ఆర్కార్డు ముత్తు, పులి రామచంద్ర, సునీల్ రెడ్డి, కందాటి వినీత్ రెడ్డి, కళ్ళతూరు దినేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, కిరణ్, మునిరాజా,మహాదేవ,యుగంధర్ తదితర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

- డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా శ్రీకాళహస్తిలో నిరసన ర్యాలీ
- నిరసన ర్యాలీలో భారీగా పాల్గొన్న యువత
- స్పోర్ట్స్ కోటా పేరిట అర్హత లేని టీడీపీ కార్యకర్తలకు డీఎస్సీ ఉద్యోగాలు కట్టబెట్టారు అని ధ్వజం.
- డీఎస్సీలో అవినీతిపై సిబిఐ విచారణ చేయాల్సిందే.
- నిరుద్యోగ భృతి పేరిట మోసానికి బాధ్యత వహించాల్సిందే.
- యువతను వంచించిన మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్.

## అరిగెలవారిపల్లి లో మెగా డీఎస్సీ లో ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారితో ఎమ్మెల్యే పులివర్తినానిముఖాముఖి..!

- మా కష్టాన్ని జగన్మోహన్ రెడ్డి అవమానించడం బాధాకరం : డి.మహేష్..
- కూటమి ప్రభుత్వంలో నిర్వహించిన డీఎస్సీ నిష్పక్షపాతంగా నిర్వహించారు : ఎ.కళ్యాణి. .
- 2019 నుండి 2024 వరకు ఉన్న వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ఉపాధ్యాయ పోస్టును భర్తీ చేయలేదు..





ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి కూటమి ప్రభుత్వంలో నిర్వహించిన మెగా డీఎస్సీలో చంద్రగిరి నియోజకవర్గం పనపాకం పంచాయతీ అరిగలవారి పల్లి గ్రామంలో 8 మంది ఉద్యోగ అర్హత సాధించారు. ఉపాధ్యాయులుగా వారికి నిర్ణయించిన స్థానాలలో ఉద్యోగం నిర్వహిస్తున్నారు. వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారంపై ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు మనోవేదనకు గురవుతున్నట్లు వెల్లడించారు. మేము సుమారు 2015 నుండి ప్రయత్నం చేస్తూ 2024లో వచ్చిన కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహించడంతో ఆన్లైన్ పరీక్షలలో పాల్గొని ఉద్యోగాన్ని సాధించాం. వైసిపి నాయకులు ఉపాధ్యాయులపై అనేక దుష్ప్రచారాలు చేయడం మమ్మల్ని ఎంతో మనోవేదనకు గురిచేస్తుంది. మేము పాల్గొన్న పరీక్షలలో ఎలాంటి అవకతవకలు అన్యాయాలు అక్రమాలు జరగలేదు. నియమ నిబంధనలకు లోబడి పరీక్షలు నిర్వహిస్తే మా కష్టానికి తగిన ఫలితం లభించడం మాకు ఆనందంగా ఉంది... కానీ మా కష్టాన్ని అవహేళన చేస్తూ వైసిపి వారు మాట్లాడడం నిరసనలు తెలియజేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. జగన్మోహన్ రెడ్డికి ,వారి నాయకులకు ఆఫ్ లైన్, ఆన్ లైన్ పరీక్షలకు ఉన్న వ్యత్యాసం తెలియక అలా మాట్లాడుతున్నారు అన్నారు. ఈ సందర్భం గా.ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ....మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సంపాదించిన వారి మనోభావాలు దెబ్బతీస్తూ, కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. వైసిపి వారు జన్ జీ పేరుతో నిరసనలు చేస్తున్న వారిలో చాలావరకు రౌడీ షీటర్లే ఉండడం వారి అరాచకాలకు నిదర్శనం పడుతుంది. ఈ పనపాకం పంచాయతీలో ఇప్పటికే 25 మంది ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు . ఇక్కడ ఉన్న వారందరూ శ్రమజీవులు రైతులు కూలీలు వారి కుటుంబ సభ్యులే ఎనిమిది మంది మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారు. అలాంటి వారిపై వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తూ రాక్షస ఆనందం పొందుతోంది. మా కూటమి ప్రభుత్వ పాలనలో ఏ ఉద్యోగమైనా నియమ నిబంధనలకు లోబడి న్యాయబద్ధంగా అర్హత ఉన్న వారికే ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి జీర్ణించుకోలేని వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు. ఏదైనా ఉంటే ఆధారాలతో వచ్చి నిరూపించుకోవాలి అన్నారు .

## స్థానికఎన్నికల్లో సత్తాచాటేందుకు - జనసైనికులు సిద్ధం: దేవర మనోహర్..!




ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ సరికొత్త రాజకీయ శంఖారావాన్ని పూరించింది. కూటమి ధర్మాన్ని కాపాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రగిరి కోటపై జనసేన జెండాను ఎగరేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవర మనోహర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.గత 30 ఏళ్ల రాజకీయ రికార్డులను తిరగరాస్తూ 2024లో చంద్రగిరిలో కూటమి సాధించిన చారిత్రాత్మక విజయం వెనుక జనసైనికుల అలుపెరగని కృషి ఉందని ఆయన కొనియాడారు. రాబోయే ఆరు నెలల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని 116 పంచాయతీలు, 96 ఎంపీటీసీ స్థానాలు, 6 జెడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఇటీవల ఓటర్ల జాబితా ప్రత్యేక సమీక్ష ప్రక్రియలో చంద్రగిరి నియోజకవర్గంలో 52 వేలకు పైగా అనర్హమైన/నకిలీ ఓట్లు తొలగించబడ్డాయని దేవర మనోహర్ పేర్కొన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 2 లక్షల 51 వేలకుపైగా ఓట్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఇకపై ఓటర్ల జాబితాలో అక్రమాలకు తావులేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కొత్త ఓట్ల నమోదుపై జనసైనికులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అద్భుతమైన అవకాశాలను కల్పిస్తున్నారని దేవర మనోహర్ అన్నారు. కార్యకర్తలే జనసేన పార్టీకి బలమని, ప్రతి గ్రామంలో పార్టీని మరింత పటిష్టం చేసి, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే చంద్రగిరి గడ్డపై జనసేన సత్తాను చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధం.. చంద్రగిరిలో జనసేన విజయమే లక్ష్యం! అని పార్టీ శ్రేణులకు ఆయన స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడు మండలాల అధ్యక్షులు, నియోజక వర్గ నాయకులు,నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు జనసైనికులు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి విజయాలను గ్రామాలలోని ప్రతి గడపకు చేరవేయాలి : ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండలం కుపుచంద్రపేట పంచాయితీ భాగ్యనగర్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రతి ఇంట్లో ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ ఫలాల వివరాలు అడిగి తెలుసుకుని ... ప్రభుత్వంపై వారికున్న అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా వారి గ్రామంలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదులను అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. మీరు మాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యలను ప్రజల వద్దకే వచ్చి పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన నాకు మీ నుండి అందుతున్న ఆత్మీయ పలకరింపులతో అర్థమవుతుంది... కూటమి ప్రభుత్వ పాలనపై మీకు ఎంత సంతృప్తి ఉందో అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీ రోడ్డుపై నిత్య తవ్వకాలే ప్రమాదాలకు కారణం.. ధాన్యం లారీ బోల్తా



ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని పద్మావతి పురం సమీపంలో ఆదివారం ధాన్యం లోడుతో శ్రీకాళహస్తి వైపు వెళ్తున్న లారీ అదుపుతప్పి రహదారి పక్కకు బోల్తా పడింది. స్థానికుల సమాచారం మేరకు తరచూ పైప్‌లైన్, కేబుల్ తదితర పనుల కోసం తవ్వకాలు జరుగుతుండటంతో రహదారి బలహీనంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని తెలిపారు. ధాన్యం సంచులతో నిండిన లారీ ఎదురుగా వస్తున్న వాహనానికి దారి ఇవ్వబోయే క్రమంలో రోడ్డు పక్కనున్న తవ్వకాల ప్రాంతంలోకి జారిపోయి బోల్తా పడింది. ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చినప్పటికీ, లారీలోని ధాన్యం సంచులు చెల్లాచెదురుగా పడ్డాయి. స్థానికులు మాట్లాడుతూ రహదారిపై తరచూ తవ్వకాలు నిర్వహిస్తున్నప్పటికీ వాటిని సక్రమంగా పూడ్చకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారీ వాహనాలు ఎదురెదురుగా వచ్చినప్పుడు రోడ్డు అంచులు కుంగిపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి తవ్వకాల ప్రాంతాలను శాశ్వతంగా మరమ్మతు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

మంగళవారం 11 ఆగష్టు 2026


# చంద్రగిరిలో ఎగసిపడ్డ 'జనాగ్రహం'..!

- మంత్రి నారా లోకేష్ సొంత గడ్డపైనే నిరసన సెగ
- 15 వేలమందితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి భారీనిరసన ర్యాలీ
- 'లోకేశ్ రాజీనామా చేయాలి' అంటూ గర్జించిన యువత
- బైపాస్ జంక్షన్ నుంచి టవర్ క్లాక్ వరకు జనప్రవాహం
- నాలుగు గంటల పాటు నినాదాలతో హోరెత్తిన చంద్రగిరి





ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి

చంద్రగిరి బైపాస్ జంక్షన్ వద్ద ఉదయం నుంచే సందడి మొదలైంది. సమయం గడిచేకొద్దీ ఒక్కొక్కరుగా చేరిన జనంతో జంక్షన్ కిక్కిరిసిపోయింది. చేతుల్లో జెండాలు.. మెడల్లో కండువాలు.. చేతుల్లో ప్లకార్డులు.. ప్రతి ఒక్కరి నోట నినాదాలు. కొద్దిసేపటికే బైపాస్ జంక్షన్ జనసంద్రంగా మారింది. డీఎస్సీ--2025 నియామకాలపై నిరసనగా_వైఎస్‌ఆర్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ మొదలైంది. 'డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి.. నిరుద్యోగులకు న్యాయం చేయాలి.. మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి' అంటూ నినాదాలు ఒక్కసారిగా హోరెత్తాయి. ముందువరుసలో యువత, విద్యార్థులు కదలగా.. వెనుక నుంచి పార్టీ శ్రేణులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అడుగులు కలిపారు. బైపాస్ నుంచి ప్రధాన రహదారిపైకి ర్యాలీ చేరే సరికి ఎటు చూసినా జనమే కనిపించింది. ర్యాలీ నెమ్మదిగా ముందుకు కదులుతున్నా నినాదాల వేగం మాత్రం తగ్గలేదు. 'న్యాయం కావాలి.. డీఎస్సీ అక్రమాలపై విచారణ జరపాలి.. మంత్రి పదవికి నారా లోకేష్ రాజీనామా చేయాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ యువత గర్జించింది.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కార్యకర్తల మధ్య నడుస్తూ వారిని ఉత్సాహ పరిచారు. ఆయన వెంట భారీగా జనప్రవాహం కదిలింది. ఆ మార్గమంతా_వైఎస్‌ఆర్‌సీపీ జెండాలు రెపరెపలాడటంతో చంద్రగిరి ప్రధాన వీధులన్నీ రాజకీయ నిరసన వేదికగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 15వేల మంది జనం ఒక్కసారిగా చంద్రగిరి పట్టణంలోకి ప్రవేశించడంతో పోలీసులు ఉలిక్కి పడాల్సిన పరిస్థితి వచ్చింది. రెండు కిలోమీటర్ల ర్యాలీ నాలుగు గంటల పాటు సాగడంతో ప్రధాన రహదారి మొత్తం జనంతో నిండిపోయింది.. పోలీసులు అప్రమత్తమై ట్రాఫిక్‌ను దారి మళ్లించి ర్యాలీలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గం కేంద్రంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వంలో చేపట్టిన భారీ నిరసన ర్యాలీ విజయవంతమైంది. చంద్రగిరి బైపాస్ రోడ్డు నుంచి టవర్ క్లాక్ వరకు సోమవారం చేపట్టిన నిరసన ర్యాలీలో 15వేల మందికిపైగా యువత, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా బైపాస్‌రోడ్డు జంక్షన్ వద్ద ప్రచార రథంపైకి ఎక్కిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అందరికీ అభివాదం చేస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం చంద్రబాబు ప్రభుత్వం మూడు మోసాలు.. ఆరు అబద్ధాలతో కాలం గడుపుతుందే తప్ప ప్రజలకు ఎక్కడా మంచి చేయడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రిగా నారా లోకేష్ ఇద్దరు పరిపాలనలో విఫలమయ్యారని, 16వేల ఉద్యోగాలకు సంబంధించిన నియామకాల్లో అక్రమాలు, అవినీతిని బయటపెడుతూ గత ప్రభుత్వంలో ఒక్క విమర్శ కూడా లేకుండా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 1.26 లక్షల మందిని సచివాలయ ఉద్యోగులుగా అవకాశం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరగనపుడు సీబీఐ విచారణకు ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదన్న విషయాన్ని బహిర్గతం చేయాలన్నారు. తప్పు జరిగింది కాబట్టే సీబీఐ విచారణకు ముందు రాకుండా మాయమాటలతో ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నట్టు ఆరోపించారు.

ఆ ఇద్దరు.. జనంతో మమేకమై..

చంద్రగిరి పట్టణంలో చేపట్టిన భారీ నిరసన ర్యాలీలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఇద్దరు జనంతో మమేకమైపోయారు. ర్యాలీ సాగినంత దూరం ప్లకార్డులు చేతబట్టుకుని పోరాటం తమకు కొత్తకాదు అన్నట్టుగా అడుగులు ముందుకు వేస్తూ నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వ పతనానికి చంద్రగిరి నుంచే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతోందని, ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుకోకుంటే ప్రజల ముందు దోషిగా నిలబడటం ఖాయమని హెచ్చరించారు.

రెండు కిలోమీటర్లు.. నాలుగు గంటలు..

చంద్రగిరి బైపాస్ రోడ్డు నుంచి చంద్రగిరి టవర్‌క్లాక్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం.. నాలుగు గంటల పాటు సాగిన ర్యాలీకి సుమారు 15 వేల మంది హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఆ ర్యాలీ టవర్ క్లాక్ వద్దకు మధ్యాహ్నం 1 గంటలకు చేరుకుంది. మంత్రి నారా లోకేష్ స్వగ్రామం వున్న సొంత మండలంలోనే ఆయన శాఖకు సంబంధించిన డీఎస్సీ అంశంపై ఇంత భారీ ఎత్తున నిరసన జరగడం రాజకీయంగా చర్చకు దారితీసింది. ప్రభుత్వం స్పందించకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్‌ఆర్ సీపీ నేతలు హెచ్చరించారు.

భద్రతలో చేతులెత్తేసిన పోలీసులు

చంద్రగిరిలో చేపట్టిన నిరసన ర్యాలీకి అనూహ్యంగా జనం పెరిగిపోవడంతో పోలీసులు కట్టడి చేయలేక చేతులెత్తేశారు. బైపాస్ జంక్షన్ నుంచి వాహనాలను దారిమళ్లించినప్పటికీ జనం విపరీతంగా రావడంతో ఆ వీధులన్నీ జనంతో కిక్కిరిశాయి. ఒకరిపై మరొకరు తొక్కుకుంటూ ముందుకు రావాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో చంద్రగిరి పోలీసులు భద్రత కల్పించలేమని చేతులెత్తేయగా ముందస్తు జాగ్రత్తలో భాగంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి 25 మంది ప్రయివేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోగా వారు రంగంలోకి దిగి నిరసన ర్యాలీ సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. టవర్‌క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ ప్రభుత్వం యువతకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు చేసిన మోసాన్ని బహిర్గతం చేస్తూ ర్యాలీని ముగించారు.

## నగరపాలక సంస్థకు 22 వినతులు

### -కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి

నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 22 వినతులు వచ్చాయని కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 8 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 14 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. కాగా సంజీవయ్య నగర్ నందు అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు చర్యలు తీసుకోవాలని, కర్ణాల వీధిలోని మా షాపు కు బంం కనెక్షన్ లేకున్నా పన్ను వస్తోంది పరిశీలించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఎస్టివి నగర్ లో తెలుగు గంగ నీరు సక్రమంగా సరఫరా చేయాలని, తిమ్మినాయుడు పాలెంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, సుందరయ్య నగర్ నందు భూగర్భ డ్రైనేజి ఏర్పాటు చేయాలని, సప్తగిరి నగర్ నందు రోడ్లలో గుంతలు పూడ్చాలని, కాలువలు శుభ్రం చేయాలని, కోటకొమ్మల వీధిలో వాలి పోయిన చెట్టును తొలగించాలని, ప్రభుత్వ గృహం కొరకు చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, సెక్రటరీ శ్రీ విద్య, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, రవి, డి.ఈ.లు ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, సర్వేయర్ గురువారెడ్డి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, మేనేజర్ హాసీమ్, శానిటరీ సూపర్ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

### ప్రజల సమస్యలకు పరిష్కార వేదిక






ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు

చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మహబూబ్ బాషా మరియు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్. షాను ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం జిల్లా ఏ ఆర్ పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ప్రజల నుండి 43 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారం లో ఆలస్యం లేకుండా, వాటిని సమర్థవంతంగా తీర్చాలంటూ, అడిషనల్ ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదు దారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చి, అడిషనల్ ఎస్పీను కలిసి తమ సమస్యలను వినిపించారు. ఫిర్యాదులకు స్పందిస్తూ, బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ మరియు సెల్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఫిర్యాదులన్నింటిపై చట్టపరమైన విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలంటూ స్పష్టం చేశారు.

మొత్తం 43 ఫిర్యాదులు : కుటుంభ తగాదాలు -- 5, వేదింపుల -- 9, ఇంటి తగాదాలు -- 4, భూ తగాదాలు -- 9, డబ్బు తగాదాలు -- 5, చిన్న తగాదాలు -- 2, పోలీసు సేవలు -- 1, ఆస్తి తగాదాలు -- 6, బెదిరింపులు - 2.

## ఏర్పేడు మండలంలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పీజీ ఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు

శ్రీ కాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశానుసారం ఏర్పేడు మండలం తహశీల్దార్ కార్యాలయం లో పి టి ఆర్ ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక - గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు మండలంలో వినతులను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజశేఖర్ , ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు , సీనియర్ నాయకులు పేరం ధనంజయులు నాయుడు మరియు స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూడూరు సమన్వయకర్త బూదూరు గురవయ్య ఆధ్వర్యంలో, శాంతియుత ర్యాలీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

డీఎస్సీ--2025 నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సీబీఐ విచారణ జరపాలని, ఈ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బూదురు గురవయ్య ఆధ్వర్యంలో గూడూరు లో భారీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. గూడూరు టవర్ క్లాక్ వద్ద నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ముందు గా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ // బి.ఆర్ అంబేద్కర్ గారి యొక్క విగ్రహానికి మరియు మహానేత డాక్టర్// వై.యస్ రాజశేఖర్ రెడ్డి యొక్క విగ్రహమునకు పూలమాలివేసి ఈ ర్యాలీ చేపట్టడం జరిగినది ఈ ర్యాలీలో బొమ్మిడి శ్రీనివాసులు, కోడూరు మీరా రెడ్డి, అట్లా శ్రీనివాసులు రెడ్డి, యల్లా శ్రీనివాసులు రెడ్డి, దేగపూడి వేణు రెడ్డి, కృష్ణ రెడ్డి, ముప్పాళ్ల చంద్రమోహన్ రెడ్డి, ఇందుకూరు జనార్దన్ రెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి, పంట రమణా రెడ్డి, మనుబోలు కృష్ణయ్య, యద్దల పణీంద్ర రెడ్డి, ఈదగాలి వసంత కుమార్ రెడ్డి, కొట్టు గోవర్ధన్, సన్నిబోయిన మహేంద్ర యాదవ్, దయాకర్ యాదవ్, కుంకాల చంద్రమోహన్ యాదవ్, తాళ్లూరు శ్రీనివాసులు, అజీజ్ ఖాన్, గుమ్మడి అశోక్, అన్నం మురళి గౌడ్, బల్లి వెంకటేశ్వర్లు, కొండల విద్యాసాగర్, కిరణ్ , కొండూరు రవిరాజు, బిల్లు చెంచు రమణయ్య, సురేష్ రాజు , మల్లి రమేష్, చిట్టమూరు మండలం కరుణాకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, యనమల రమేష్, విద్యార్థులు, నిరుద్యోగలు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని డీఎస్సీ అక్రమాలపై తమ నిరసనను వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలుగు భాషా స్రవంతి శంకరంబాడి సుందరాచారి జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

మన రాష్ట్ర గీతం మా తెలుగు తల్లికి మల్లెపూదండ గేయ రచయిత, సుందర కవి శంకరంబడి సింగరాచారి 113వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జూ అనసూయ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం కృషిచేసిన గొప్ప దేశభక్తుడు సుందరాచారి ని, ఆంధ్ర రాష్ట్ర కీర్తిని గొప్పగా చెప్పిన ఈ మహనీయుని స్మరించడం ఆంధ్రులుగా మన కర్తవ్యం అని తెలిపారు. తెలుగు ఉపాధ్యాయులు దేశిరెడ్డి ప్రజేంద్ర రెడ్డి మాట్లాడుతూ సుందర రామాయణం, సుందర భాగవతం, బలిపీఠం, శ్రీనివాస శతకం, సినిమా పాటల రచయిత, రాష్ట్ర గీతం మా తెలుగు తల్లి మల్లెపూదండ ఎన్నో సాహిత్య ప్రక్రియల్లో తెలుగు భాషకు సేవలు అందించిన మహనీయుడు, స్వాతంత్ర సమరయోధుడు శంకరంబడి సుందరా చారిని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాలు తెలుగు ఉపాధ్యాయులు నాగభూషణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు,.

## జే.వి.వి. ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీ స్త్రీలకు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సూర్యా ఫ్యాన్సీ అధినేత ఒగ్గు వేణుగోపాల్ దాతృత్వంలో గర్భిణీ స్త్రీలకు ఆర్. ఎం. ఓ ప్రసన్న గారి చేతుల మీదుగా భోజనాలు (వెజిటబుల్ రైస్, గుడ్డు అరటిపండు) పంపిణీ చేయడమైనది. ఆర్.ఎం.ఓ ప్రసన్న గారు మాట్లాడుతూ జే వి వి వారు మా ఆసుపత్రికి వచ్చే నిరుపేద గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా 13 సంవత్సరముల నుండి మంచి భోజనాలు అందిస్తున్నందుకు వారికి ఈనాటి దాత వేణుగోపాల్ గారికి అభినందనలు చెప్పారు. అదేవిధంగా మా ఆసుపత్రికి అవసరమైతే అన్ని విధాలా సహకరిస్తున్న జె.వి.వి సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియ చేశారు. ఇటువంటి మంచి సంస్థలో పనిచేయటం ఒక గొప్ప అవకాశం కావున గర్భిణీ స్త్రీలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని డాక్టర్లు గారి సలహా మేరకు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో నాగరాజు, చెంచు నారాయణ, రామ మోహన్, ప్రభాకర్, ఆనంద్, శ్రీనివాసాచారి, రజిని కాంత్ సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన దుర్యోధన వధ





ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండలంలోని నూతిగుంటపల్లి శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో గత 11 రోజులుగా జరుగుతున్న మహాభారత ఉత్సవాలు ఆదివారం దుర్యోధన వధ ఘట్టంతో ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా కీలకమైన దుర్యోధన వధ నాటక ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. భీమసేనుడిగా బాలాజీరెడ్డి, గంటావారి పల్లె, దుర్యోధనుడిగా బంగారు పాల్యం గోవిందరాజులు , వేషదారులు తమ అద్భుతమైన అభినయంతో హావభావాలతో, తమ గాత్రంతో పద్యాలాపనతో పాత్రలకు ప్రాణం పోశారు. ప్రాణ భయంతో దుర్యోధనుడు గంగమడుగులో దాక్కోవడం, భీముడు తన రెచ్చగొట్టే వ్యాఖ్యలతో అతడిని బయటికి రప్పించడం, ఆపై గదా యుద్ధంలో దుర్యోధనుడిని హతమార్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఉగ్రూతలూగించాయి. అనంతరం ఉపవాస దీక్షలతో, కంకణదారులైన భక్తులు ఏడు బావుల్లో పుణ్యస్నానాలు ఆచరించి, గోవింద నామస్మరణ చేస్తూ అగ్నిగుండ ప్రవేశం చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి ఆధ్వర్యంలో ద్రౌపదీ మాతను స్మరిస్తూ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణతో పరిసరాలు మారుమోగాయి. ఈ సందర్భంగా మహాభారత ఉత్సవాలు సహకరించిన అనుపల్లి, కొత్త వేపకుప్పం, గంగుడుపల్లి, గ్రామాల ప్రజలకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రేడ్ వన్ సూపర్వైజర్ ప్రియాంక

### కౌమార దశలో గర్భధారణ దుష్పరిణామాలు అవగాహన సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి రూరల్ మండలం ఎల్లంపల్లి గిరిజన కాలనీలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు నిర్మూలన - కౌమార దశలో బాలికలు గర్భధారణ ఆందోళన కారణమని ఆరోగ్యరీత్యా పలు సమస్యలని స్త్రీ సంక్షేమ శాఖ సూపర్వైజర్ ప్రియాంక తెలిపారు బాల్యవివాహాలు , ప్రోత్సహించిన చేసిన చట్టరీత్యా నేరమని తెలిపారు బాల్య వివాహాలు నిర్మూలన భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం బాలికల విద్య భవిష్యత్తు కోల్పోవడం బాలికల ఆరోగ్యం భవిష్యత్ పై తీవ్ర ప్రభావం తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపం కారణంగా ఒక్కసారి బాల్యవాహాలు కూడా పరోక్షంగా జరుగుతున్నాయని తెలిపారు ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో అంగన్వాడీలు పాఠశాల విద్య బలోపేతం చేసి తల్లిదండ్రులకు అవగాహన కలిగించినప్పుడు బాల కార్మిక వ్యవస్థ సమస్య పోతుందని ఆ దిశగా సమాజం ఆలోచించినప్పుడు బడి ఈడు పిల్లలు అందరూ పాఠశాలలో చేరి విద్యావంతులవుతారని విద్య వలన బాలబాలికల్లో సామాజిక అపహాస్యం వివక్షత పేదరిక నిర్మూలన భవిష్యత్ పై ప్రణాళికలు ఏర్పరుచుకోగలరని తెలిపారు ఈ కార్యక్రమంలో టాటా ట్రస్ట్ విజయవాహిని కోఆర్డినేటర్ లక్ష్మీ ప్రగతి సంస్థ కో కన్వీనర్ రామచంద్ర కిషోర్ బాలికలు తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ పోలమ్మ ఆశా వర్కర్ రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల ఫీడ్ ఫ్యాక్టరీ నుండి వెలువడే దుర్వాసన నుంచి ప్రజలను కాపాడండి

**-నెర్నూరు, కొమ్మనేటూరు,చేమిర్తి,వెడిచర్ల గ్రామాల ప్రజలు ఆవేదన**

**-భారీ ర్యాలీతో బాధిత గ్రామాల ప్రజలు గూడూరు ఆర్డీవోకి వినతి పత్రం**






ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

గూడూరు రూరల్ మండలం వేడిచర్ల రెవెన్యూ పరిధిలోని రొయ్యల ఫీడ్ కంపెనీ(రఘురామ్ ఇండస్ట్రీస్) నుండి వెలువడే దుర్వాసనతో చుట్టుపక్క గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని, ఈ దుర్వాసన నుండి మమ్మల్ని కాపాడాలని నెర్నూరు కొమ్మునేటూరు చేమిర్తి వేడిచర్ల గ్రామ ప్రజలు గూడూరు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నిరసన వ్యక్తం చేసి ఆర్డిఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తరచూ ఈ ఫ్యాక్టరీ ద్వారా నిలబడే దుర్వాసనతో అనారోగ్యానికి గురవుతున్నారని ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుట్టుపక్క గ్రామ ప్రజలు ఈ దుర్వాసన వల్ల రోజువారి పనులు కూడా చేసుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ ఫ్యాక్టరీని ఇక్కడ మూసివేయాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి ఫ్యాక్టరీ యాజమాన్యం గురవడం తప్పదని హెచ్చరించారు. చుట్టుపక్క గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## దేవాదాయ శాఖ అధికారి పై దేవాదాయశాఖ మంత్రి "ఆనం" కు ఫిర్యాదు తో స్పందన

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు దేవాదాయ శాఖ అధికారి పై పలువురు ఆలయ పాలక మండలి సభ్యులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డికి ఫిర్యాదు చేయడం తో చర్యలు ప్రారంభం అయ్యాయి. మంత్రి ఆనం స్పందించి ఆదేశించడంతో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సోమవారం ప్రత్యేక అధికారుల బృందాన్ని పూర్తి స్థాయి విచారణ నిమిత్తం గూడూరుకు పంపారు. ఈ మేరకు అధికారిపై వచ్చిన ఫిర్యాదులలోని అంశాలపై ప్రస్తుతం విచారణ కొనసాగుతోంది. విచారణ బృందం లో గుంటూరు రీజనల్ దేవాదాయ శాఖ ప్రతినిధితో పాటు పలువురు ఈఓ లు, మహిళా అధికారులు ఉన్నారు. ఇదిలా ఉండగా మంత్రి "ఆనం" ను కలిసిన నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారి తీరుపట్ల స్థానిక అధికార పార్టీ నాయకుల అభిప్రాయం, వైఖరి ఏమిటని మంత్రి ఆరాతీసినట్లు తెలిసింది.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
మంగళవారం 11 ఆగస్టు 2026

# స్వాతంత్ర్య దినోత్సవం--2026 వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

## "దేశ నిర్మాణంలో భాగస్వాములు" ప్రచారంతో ప్రతి ఒక్కరినీ భాగస్వాములుగా తీర్చిదిద్దాలి

## ఆగస్టు 10 నుంచి 15 వరకు విస్తృతంగా ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### -జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన "దేశ నిర్మాణంలో భాగస్వాములు ప్రచార కార్యక్రమాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం మద్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రచార కార్యక్రమాలు, ప్రత్యక్ష కార్యక్రమాలు, సోషల్ మీడియా ప్రచారం, విద్యార్థుల భాగస్వామ్యం, మొక్కలు నాటే కార్యక్రమం, హర్ ఘర్ తిరంగా, మువ్వన్నెల విద్యుత్ దీపాలంకరణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని చాటే కార్యక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజలు కేవలం వేడుకలను వీక్షించే వారిగా కాకుండా, తమ బాధ్యతను గుర్తించి దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా మారేలా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి ఇంటిపై, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జాతీయ జెండాను చేతబట్టి "దేశ నిర్మాణంలో నా వంతు కృషి చేస్తాను" అనే స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఆగస్టు 14, 15 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ భవనాలు, జన సంచారం ఎక్కువ ఉన్న ప్రదేశాలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర ముఖ్య ప్రదేశాలను జాతీయ జెండాలోని మువ్వన్నెలతో విద్యుత్ దీపాలతో ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించేలా అలంకరించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు "అనే నేను" కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. "అనే నేను" కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో తాము ఏమవ్వాలనుకుంటున్నారో, రాష్ట్రానికి, దేశానికి ఎలా సేవ చేయాలనుకుంటున్నారో, దేశ నిర్మాణంపై వారి దృష్టికోణం ప్రతిబింబించేలా ఉండాలని సూచించారు. ఉత్తమ ప్రతిజ్ఞలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు "అనే నేను" పేరుతో సోషల్ మీడియా ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, క్రీడాకారులు, మేధావులు, స్థానిక ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు 30 నుంచి 60 సెకన్ల నిడివి గల సెల్ఫీ వీడియోలు రూపొందించి తమ పేరు, తాము దేశ నిర్మాణంలో పోషించ దలచిన పాత్రను తెలియజేయాలని సూచించారు. వీడియో చివరలో ఇతరులను కూడా ఈ ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వాలని, "80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేయాలని తెలిపారు. ఈ ప్రచారంలో సాధ్యమైనంత వరకు జాతీయ జెండాను చేతిలో పట్టుకుని వీడియో రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ శాఖ తమ పరిధిలోని అధికారుల, సిబ్బంది, లబ్ధిదారులు, ప్రజలు, విద్యార్థులు, యువతను ఈ ప్రచారంలో భాగస్వాములుగా చేయాలని సూచించారు. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికల్లో కార్యక్రమాల ఫొటోలు, వీడియోలను ప్రచారం చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, గ్రామపంచాయతీలు, స్వర్ణాంధ్ర--వికసిత్ భారత్ కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రజలతో ప్రత్యేక సెల్ఫీ వీడియోలు రూపొందించి ప్రచారం చేయాలని సూచించారు. ఆగస్టు 14, 15 తేదీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల భాగస్వామ్యంతో మొక్కలు నాటడం, ప్రతిజ్ఞలు చేయించడం, జాతీయ జెండా ఎగురవేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. విద్యాసంస్థల భవనాలను మువ్వన్నెల విద్యుత్ దీపాలతో అలంకరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 15న సమాచార శాఖ సమన్వయంతో వాట్సాప్, తదితర డిజిటల్ మాధ్యమాల ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ సందేశాలను ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే అంశాలను సేకరించి మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యమే ప్రచారం ప్రధాన లక్ష్యమని, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో స్ఫూర్తిదాయకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీపీఓ సుశీలా దేవి, ఆర్ఐఓ గోపాల్ రెడ్డి, డీఈఓ కుమార్, సెట్విన్ అధికారి యశ్వంత్, డ్వామా పీడీ మద్దిలేటి, బీసీ కార్పొరేషన్ అధికారి భరత్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జయభారత్ రెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ జగదీష్, సమాచార శాఖ డి.ఐ.పి.ఆర్.ఓ.గురుస్వామి చెట్టి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# "శిశు వికాస్ యోజన" చే ప్రతిభకు పురస్కారం - సన్మానం

## - పివిఆర్ గ్రూప్ సేవలను సద్వినియోగం చేసుకోండి.

## - ఎంఈఓ బాలాజీ పిలుపు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

స్థానిక ఎంజీఎం హైస్కూల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన సంతోషిణికి శిశు వికాస్ యోజన పివిఆర్ గ్రూప్ సంస్థ చే నగదు పురస్కారాన్ని ఎంఈఓ బాలాజీ, హెడ్మాస్టర్ పరంధామనాయుడు, ఆ సంస్థ ఎండి వెంకటరమణ చేతుల మీదుగా అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ మాట్లాడుతూ ఒకటి నుంచి పదవ తరగతి లోపు విద్యార్థులకు సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా శిశు వికాస్ యోజన పథకం అందించే సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర సూపర్వైజర్ వెంకటరమణ, కో-ఆర్డినేటర్ ఎన్.సుబ్బ లక్ష్మయ్య, రాష్ట్ర ఆర్గనైజర్,జిల్లా ఇంచార్జ్ సుకుమార్ రాజులు మాట్లాడుతూ శిశు వికాస్ యోజన ప్రయోజనాలను వివరించారు. సభ్యత్వం పొందిన ప్రతి విద్యార్థి ఏడాదిలో చికిత్స కోసం 25 వేల గ్రాంటు, ఉన్నత విద్య కోసం ఐదు లక్షల స్కాలర్షిప్, మూడులక్షల ప్రాణ నష్టపరిహారం లతోపాటు ఐదు నుంచి 10వ తరగతి వరకు ప్రతి ఏటా 3000 నుంచి 5000 వరకు స్కాలర్షిప్లు, 21 సంవత్సరాల తరువాత ఐదు సంవత్సరాల పాటు ఏటా రెండు లక్షల వరకు వడ్డీ లేని రుణం అందజేస్తారని వివరించారు. సభ్యత్వం పొందడానికి విద్యార్థి ఆధార కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, తల్లితండ్రుల ఆధార కార్డు పాన్ కార్డ్ బ్యాంక్ పాస్బుక్ జిరాక్స్ కాపీలు అందజేసి ఫ్యామిలీ గ్రూప్ ఫోటో తో సభ్యత్వం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు హెడ్మాస్టర్ టి. పరంధామనాయుడు, టీచర్లు రేణుకా దేవి, విజయ కుమారి, రవి, అరుణ, మారుతీ దేవి, కంప్యూటర్ ఆపరేటర్ వి ధరణి పతి, మొదటి స్థానం సాధించిన విద్యార్థిని సంతోషిణి, ఆమె తల్లి శాలిని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

టౌన్ ప్లానింగ్ అధికారిని సస్పెండ్ చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

నెల్లూరు జిల్లా గూడూరు మున్సిపాలిటీ లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన గూడూరు మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి కే ప్రకాష్ బాబును సస్పెండ్ చేయాలని ఆర్డీవో కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఇందులో ప్రధానంగా ఈ లేఔట్ అనుమతి కోసం పొందుపరిచిన సర్వే నెంబర్లలో కొన్ని సర్వే నెంబర్లు కన్వర్షన్ జరగలేదని ఇతరుల భూమిని లేఔట్ లో చూపించి అక్రమంగా రోడ్డు ఉన్నట్లుగా ప్లాన్లో పొందుపరిచారని ప్లాట్ నెంబర్ ఏ 15 పి మరియు ఏ 16 ప్లాట్లలో కొంతవరకు వ్యవసాయ భూమి ఇతరులది కలిపి లేఔట్ ప్లాన్ రూపొందించారని ఆరోపించారు వెంటనే దీని మీద సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని అవినీతికి పాల్పడిన అధికారులను శిక్షించాలని చెప్పి కోరారు ప్రజలు మోసపోకుండా ఎన్ఎస్ఆర్ లేఔట్ ను నిషేధిత భూములు జాబితా 22 ఏ లో చేర్చాలని కోరారు ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గా కే ప్రకాష్ బాబు ఉన్నందున విచారణ పారదర్శకంగా జరగాలంటే వెంటనే అతనిని గూడూరు నుంచి బదిలీ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు అనంతరం గూడూరు రెవెన్యూ ఆఫీసులో ఏవో ని కలిసి పి జి ఆర్ ఎస్ లో ఈ సమస్యపై అర్జీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఐ సీనియర్ నాయకులు సివిఆర్ కుమార్ గూడూరు నియోజక కార్యదర్శి శశి కుమార్ గూడూరు పట్టణ కన్వీనర్ సునీల్ , చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసరావు చల్లా వెంకటేశ్వర్లు యువజన సంఘం నాయకులు వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రేణిగుంటలో ఘోర రోడ్డు ప్రమాదం: కారు-బైక్ ఢీకొని ఒకే కుటుంబంలో నలుగురికి తీవ్ర గాయాలు..

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట



తిరుపతి జిల్లా రేణిగుంట మండలం రేణిగుంట - శ్రీకాళహస్తి మెయిన్ రోడ్డులోని రమణ విలాస్ సర్కిల్ వద్ద ఆదివారం (9- 08- 2006 ) ఉదయం 8:40 ఏం సమయం లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మధురా నగర్ సంతా గేటు దగ్గర ఉంటు న్న కె. మనోహర్ (50) తన బైక్‌పై భార్య వాణి (48), మనుమరాలు సహస్ర (6), మనుమడు మన్విత్ (5) లతో కలిసి శ్రీకాళహస్తి వైపు వెళ్తుండగా, శ్రీకాళహస్తి వైపు నుండి




కోడూరు వైపు అతివేగంగా కారు నడుపుకుంటూ వచ్చిన డ్రైవర్ పి. అక్షయ్ కుమార్, సర్కిల్ వద్ద మలుపు తిప్పుతూ కంట్రోల్ తప్పి బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కిందపడిపోయిన నలుగురిలో మనోహర్ రెండు చేతులకు, తలకు తీవ్ర గాయాలు కాగా, ఆయన భార్య వాణి నడుము, వెన్ను భాగాన గాయాలయ్యాయి, అలాగే చిన్నారి మన్విత్ తలకు కూడా బలమైన గాయమైంది. ప్రమాదం గురించి తెలిసిన అల్లుడు జలపతి మునిశంకర్ వెంటనే అక్కడకి చేరుకుని, గాయపడిన వారిని అంబులెన్సులో అమర హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడు జలపతి మునిశంకర్ ఇచ్చిన ఫిర్యాదుతో రేణిగుంట అర్బన్ పోలీసులు కారు డ్రైవర్ పి. అక్షయ్ కుమార్ పై కేసు నమోదు ( ఎఫ్ఐఆర్ నెంబర్. 150/2026) చేసి, హెడ్ కానిస్టేబుల్ ఎస్. హరిహరన్ దర్యాప్తు చేస్తున్నారు.

# వాకాడు మండల ప్రజా పరిషత్ ఇంచార్జ ఎంపీడీవోగా దేవదానం



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

వాకాడు మండల ప్రజా పరిషత్ ఇంచార్జి ఎంపీడీవోగా డిప్యూటీ ఎంపీడీవో దేవదానం సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న సాయి ప్రసాద్ శిక్షణ నిమిత్తం బాపట్లకు వెళ్లారు. దీంతో ఆయన శిక్షణ కాలం పూర్తయ్యే వరకు దేవదానం ఇంచార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్‌లో సాయి ప్రసాద్ శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి విధుల్లో చేరే అవకాశం ఉంది. అప్పటి వరకు మండల పరిషత్‌కు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనా వ్యవహారాలు, పంచాయతీల సమన్వయం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను దేవదానం పర్యవేక్షించనున్నారు.మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ శాఖాపరమైన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది.

# చేనేత రంగంలో పారదర్శకతకు పెద్దపీట వేయాలి

## చేనేత సహకార సంఘాలకు నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించాలి

## నేతన్నల బకాయిలు తక్షణమే చెల్లించాలి -- ప్రతి జిల్లాలో మగ్గం బజార్లు ఏర్పాటు చేయాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



చేనేత సహకార సంఘాల ప్రక్షాళన, పారదర్శక ఎన్నికలు, చేనేత సహకార సమాఖ్యలో ప్రజాస్వామ్య పాలన, నేతన్నల బకాయిల పరిష్కారం, మగ్గం వద్దే నేరుగా చేనేత వస్త్రాల కొనుగోళ్లు, ప్రతి జిల్లాలో మగ్గం బజార్లు, చేనేత సమగ్ర సముదాయాల ఏర్పాటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను ప్రతి అర్హత కలిగిన నేతన్నకు అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత రంగం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, మన సంప్రదాయ సంస్కృతికి వెన్నెముకగా ఉందని, వేలాది కుటుంబాలు చేనేత రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి పూర్తి ప్రయోజనం క్షేత్రస్థాయిలో నిజమైన నేతన్నలకు చేరాలంటే చేనేత సహకార సంఘాల వ్యవస్థలో మరింత పారదర్శకత, జవాబుదారీతనం అవసరమన్నారు. రాష్ట్రంలోని అన్ని చేనేత సహకార సంఘాలను జిల్లా వారీగా సమగ్రంగా పరిశీలించి, క్రియాశీలంగా లేని సంఘాలను పునర్వ్యవస్థీకరించాలని కోరారు. ప్రతి సంఘంలోని సభ్యుల జాబితా, ఓటర్ల జాబితాను బహిరంగంగా ప్రకటించి, అర్హులైన నిజమైన నేతన్నలకు సభ్యత్వం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన అన్ని చేనేత సహకార సంఘాలకు నిర్ణీత కాలపరిమితిలో నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించి, చేనేత సహకార సమాఖ్యలో నిజమైన నేతన్నల ప్రతినిధులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

నేతన్నల బకాయిలు వెంటనే చెల్లించాలి

చేనేత సంఘాలు, నేతన్నలకు రావాల్సిన ఉత్పత్తి చెల్లింపులు, కొనుగోలు బకాయిలను జిల్లా వారీగా గుర్తించి బహిరంగ జాబితా రూపొందించాలని, ప్రతి బకాయికి గడువు నిర్ణయించి నకాలంలో చెల్లించే విధానం తీసుకురావాలని కోరారు. నేతన్న తన కష్టానికి సంబంధించిన డబ్బు కోసం అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు.మగ్గం వద్ద తయారైన చేనేత వస్త్రాలను సహకార సంఘాలు, చేనేత సహకార సమాఖ్య, ప్రభుత్వ సంస్థలు, నేరుగా వినియోగదారులకు అందించే మార్కెట్ వ్యవస్థల ద్వారా కొనుగోలు చేసి, చెల్లింపులను మధ్యవర్తులు లేకుండా నేరుగా నేతన్న బ్యాంకు ఖాతాలో జమ చేసే విధానాన్ని ప్రోత్సహించాలని కోరారు.

ప్రతి జిల్లాలో మగ్గం బజార్ ఏర్పాటు చేయాలి.

ప్రతి జిల్లాలో మగ్గం బజార్ లేదా సమగ్ర చేనేత సముదాయం ఏర్పాటు చేసి, మగ్గం, ఉత్పత్తి, ప్రదర్శన, విక్రయం ఒకే ప్రాంగణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చేనేత ఉత్పత్తులకు ఆధునిక నమూనాలు, యువత అభిరుచులకు అనుగుణమైన వస్త్రాలు, గృహ అలంకరణ వస్తువులకు విస్తృత మార్కెట్ కల్పించాలని కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేనేత పథకాలపై అవగాహన, బ్యాంకు రుణాలు, బీమా, నూలు రాయితీ, శిక్షణ, చేనేత సముదాయాల సౌకర్యాలు, అంతర్జాల విక్రయాల కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేక చేనేత సహాయ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.

నేతన్నలకు ప్రభుత్వం అందిస్తున్న 'నేతన్న సేవలో' పథకం ద్వారా రూ.25,000 ఆర్థిక సహాయాన్ని స్వాగతిస్తున్నామని, అర్హులైన ప్రతి నేతన్నకు ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన చేనేత శాఖ అధికారులు, చేనేత సహకార సమాఖ్య ప్రతినిధులు, సహకార సంఘాల సభ్యులు, నిజమైన నేతన్నలు, చేనేత నిపుణులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి శాశ్వత మార్కెట్, సరైన ధర, స్థిరమైన ఆదాయం, చేనేత సంఘాల్లో ప్రజాస్వామ్య పాలన, పారదర్శకత కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ దాసరి కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గోపి ఆచారి, రెడ్డి బాబు, మునీంద్ర, పుష్పలత, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# "రైతన్న మీ కోసం " కార్యక్రమం -ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన

## విత్తన గుళికలు తయారీ -ఎల్ నినో పై రైతులకు అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి వడమాల పేట






వడమాలపేట మండలంలో నిర్వహిస్తున్న "రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని తనిఖీ చేసేందుకు కమిషనర్ కార్యాలయం, గుంటూరు సంయుక్త వ్యవసాయ సంచాలకులు మరియు ప్రత్యేక అధికారి ఎం. విజయభారతి తిరుపతి జిల్లా వడమాల పేట మండలం పాదిరేడు గ్రామం లోని ఈ .భాస్కర్ నాయుడు పొలాలను సందర్శించారు . ఈ సందర్భంగా వేరుశెనగ పంటలు, పిఎండిఎస్ సాగు, ప్రతి సర్వే నెంబర్ పంట ఆరోగ్య పరిస్థితి అలాగే ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు బీడు భూముల్లో పిఎండిఎస్ విత్తనాల సాగును ప్రోత్సహించాలని, అలాగే వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ (ప్రకృతి వ్యవసాయ శాఖ) ఆధ్వర్యంలో చేపడుతున్న సీడ్ పెల్లెటైజేషన్ విధానాన్ని వినియోగించుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. సీడ్ పెల్లెటైజేషన్ ద్వారా విత్తనాల నాణ్యత, మొలక శాతం మెరుగుపడటంతో పాటు భూసారాన్ని పెంపొందించుకోవడానికి, ఎరువుల వినియోగం,సాగు ఖర్చులను తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. ప్రసాదరావు మాట్లాడుతూ, 2026 ఖరీఫ్ సీజన్‌లో తిరుపతి జిల్లాలో ఇప్పటికే సుమారు 55 వేల ఎకరాల్లో పిఎండిఎస్ విత్తనాల సాగును, సీడ్ పెల్లెటైజేషన్ ద్వారా మరో 10 వేల ఎకరాల్లో సాగును చేపడుతున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ చేసుకుని ఫార్మర్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకుని వ్యవసాయానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని ఎప్పటికప్పుడు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏ డి ఏ జి. ధనంజయ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏ .షణ్ముగం, జిల్లా టెక్నికల్ ఇన్చార్జి రవిచంద్ర ప్రసాద్, అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, టీం లీడర్ విమల, జిల్లా వ్యవసాయ అధికారి వి. హరిత, పుత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. లక్ష్మీదేవి, సాంకేతిక వ్యవసాయ అధికారి జి. యామిని, వడమాలపేట మండల వ్యవసాయ అధికారి ఎ. విజయకుమార్, గ్రామాభ్యుదయ రైతు ఈ.భాస్కర్ నాయుడు, ఎత్తిరాజులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్, సాగర్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీధర్, ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ జేఈవోగా ప్రభల గోపీనాథ్ బాధ్యతల స్వీకరణ

## వైద్యం, విద్యా విభాగాల జేఈవోగా నూతన బాధ్యతలు

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల







తిరుమల తిరుపతి దేవస్థానాల నూతన సంయుక్త కార్యనిర్వహణాధికారి (వైద్యం మరియు విద్య)గా నియమితులైన ప్రభల గోపీనాథ్ సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవారి ఆలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రవేశం సందర్భంగా టీటీడీ అధికారులు, ఆలయ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. దర్శనం అనంతరం ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. వైద్యం, విద్యా విభాగాలకు సంబంధించి టీటీడీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ సేవలు, సంస్థలు, విద్యా కార్యక్రమాలు, వైద్య సదుపాయాల నిర్వహణలో జేఈవో కీలక బాధ్యతలు నిర్వహించనున్నారు. భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు టీటీడీ ఆధ్వర్యంలోని విద్యా సంస్థల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదల, పరిపాలనా అంశాల పర్యవేక్షణ వంటి బాధ్యతలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులు నూతన జేఈవోకు బాధ్యతలపై వివరాలను అందించినట్లు తెలిసింది. టీటీడీ వైద్యం, విద్యా విభాగాలకు సంబంధించిన ప్రస్తుత కార్యక్రమాలు, కొనసాగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులు సమన్వయంతో పనిచేయనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఇతర టీటీడీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం - అబివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు

ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం పెరయ్యగ్గారిపల్లి గ్రామంలో నిర్వహించిన రెండేళ్ల నమ్మకం - అబివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో పాల్గొన్న పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురలీ మోహన్ మట్లాడుతు కూటమి ప్రభుత్వ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నరాని నాటకాలను నమ్మే పరిస్థితి లో లెరని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు హరిబాబు నాయుడు,నాయకులు గిరిధర్ బాబు, భగవాన్ చౌదరి మరియు కార్యకర్తలు పాలుగొన్నారు.



ప్రజాభూమి

జనరల్ 11

మంగళవారం 11 ఆగష్టు 2026

# మెగా డీఎస్సీ ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలపై

## సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి ఐరాల

పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఎం. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను పోలీసు జులుంతో అడ్డుకున్నారని ఆ పార్టీ నాయకులు ఆరోపించారు...పూతలపట్టు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం అనంతరం డాక్టర్ ఎం. సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మెగా ఐజా ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ, సంబంధిత విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విస్మరించడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతోందని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాలు, హామీల అమలుపై ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతున్న తమను అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తున్నారని, అలాంటి కేసులకు తాము భయపడే ప్రసక్తే లేదని డాక్టర్ సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును పోలీసులు అప్రజాస్వామికంగా అడ్డుకోవడం దారుణమని విమర్శించారు. "మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రెండు లక్షలకు పైగా సచివాలయ ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశాం. మా ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాల్లో



అవకతవకలు ఉన్నాయని మీకు అనిపిస్తే డీఎస్సీ విచారణ జరిపించండి. మీరు అవినీతి చేయలేదంటే దమ్ముంటే ఐజా నియామకాలపై విచారణకు ఆదేశించి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోండి" అని డాక్టర్ ఎం. సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను డాక్టర్ ఎం. సునీల్ కుమార్ ఎండగట్టారు. ఈ కార్యక్రమం పూతలపట్టు స్థానిక నాయకులు, రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, పూతలపట్టు మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, ఐదు మండలాల కన్వీనర్లు, జడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, పాలేరు రామచంద్రారెడ్డి, హరి రెడ్డి, బుజ్జి రెడ్డి, రాష్ట్ర పాల ఏకరి విభాగం అధ్యక్షుడు ఎం.బి. కుమార్ రాజా, రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి ప్రవీణ్ రెడ్డి, బంగారుపాళ్యం వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా సంయుక్త కార్యదర్శి కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి హరీష్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి దొరబాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి యతీష్, ఐరాల ఎంపీపీ మోహన్, వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు మనోహర్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణారెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ కార్యదర్శి రఘుపతిరాజు, జిల్లా మేధావుల విభాగం కార్యదర్శి నవీన్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోదండ, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శులు సుబ్రమణ్యం, మునేంద్ర, జిల్లా మైనార్టీ కార్యదర్శి సల్మాన్, జిల్లా మాజీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు మహేంద్ర, నియోజకవర్గ యువత, ఎస్సీ సెల్, ప్రచార విభాగం, పంచాయతీరాజ్ విభాగం, బూత్ కమిటీ అధ్యక్షులు తేజారెడ్డి, రామచంద్ర, రమణ, ఓబుల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, మాజీ నియోజకవర్గ యువత అధ్యక్షుడు సాయిరెడ్డి, బంగారుపాళ్యం రైతు, ఎస్సీ సెల్, మాజీ సింగిల్ విండో చైర్మెన్ దత్తాత్రేయ రెడ్డి, మండల విప్ హేమచంద్ర, యువత, మహిళా విభాగం, బీసీ సెల్, మైనార్టీ సెల్, సోషల్ మీడియా అధ్యక్షులు అరుణామల్ రెడ్డి, నాగరాజా, గజేంద్ర, వాణిప్రియా, మొగిలీశ్వర్, షాకీర్, శైలేష్ బాబు, మాజీ అధ్యక్షుడు జగదీష్, తవణంపల్లి మండల వైస్ కన్వీనర్ స్వరూప్ రెడ్డి, యువత అధ్యక్షుడు అభిషేక్, సోషల్ మీడియా అధ్యక్షుడు మోహన్, ఐరాల మండల యువత, విద్యార్థి విభాగం, బూత్ కమిటీ, ప్రచార విభాగం అధ్యక్షులు హవీష్ రెడ్డి, డిల్లీ, హరీష్, భరత్, నూతన్ ప్రసాద్, యాదమరి నాయకులు మనోహర్ రెడ్డి, కార్తిక్ రెడ్డి, పవన్ .పూతలపట్టు మండల బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డప్ప, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, సోషల్ మీడియా వినాయక, నాయకులు ముత్తిరేవుల భరత్ రెడ్డి, పూతలపట్టు మాజీ సర్పంచ్ మాసిలా మణి, కోఆప్షన్ సభ్యులు ఖాదర్ భాషా, గోవిందరాజులు, సిద్దారెడ్డి, మాజీ సర్పంచ్ భారతమ్మ, వంశీ, ముబారక్, జగదీష్,చక్రి,రమణ ప్రదీప్, మణి,దేవా, కార్తిక్, సుధాకర్, ప్రేమ్ కుమార్ తదితర నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు

# అధికార బలంతో ఉద్యమాన్ని అణచలేరు-అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలి

### -మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి -ద్విచక్ర వాహన ప్రదర్శన ర్యాలీలో దీపిక వేణు రెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

మెగా డీఎస్సీలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, అవకతవకలను వెలికితీసి అర్హులైన నిరుద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలో సోమవారం ద్విచక్ర వాహన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై జగన్...మెగా డీఎస్సీలో జరిగిన అక్రమాలను వెలికితీయాలి, అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి అంటూ నినాదాలు చేశారు. మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మూడు రోజులపాటు కొనసాగాయి. నాలుగో రోజు ఆందోళనలో భాగంగా మహా ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. స్థానిక వైసీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ రిలయన్స్ పెట్రోల్ బంక్ సర్కిల్, గుర్నాథ్ సర్కిల్, సద్భావన సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు సాగింది. అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన కార్యక్రమంలో దీపిక వేణు రెడ్డి మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి అవినీతి, అక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు



పొందాలని ఆశించిన లక్షలాది మంది నిరుద్యోగుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు. మెగా డీఎస్సీలో అనేక అక్రమాలు, లోపాలు చోటుచేసుకున్నాయని, వాటిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అర్హత, ప్రతిభ ఉన్నప్పటికీ అన్యాయానికి గురైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ చేపడుతున్న ఆందోళనలకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం అధికార బలాన్ని ఉపయోగిస్తోందని దీపిక ఆరోపించారు. ఆయా మండలాల విద్యాశాఖ అధికారులను భౌతికంగా ఆదేశించి, 2025 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులను ఉసిగొల్పి వైసీపీ చేస్తున్న ఆందోళనలకు వ్యతిరేకంగా నిరసనలు నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. నిరుద్యోగుల సమస్యపై న్యాయం కోసం పోరాడుతున్న వారిపై ఒత్తిడి తీసుకురావడం, అదే సమస్యపై ఇప్పటికే ఉద్యోగాలు పొందిన వారిని రంగంలోకి దించడం ద్వారా అసలు అంశాన్ని పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు.



అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులకు అన్యాయం చేసి, వందలాది మందితో ఆందోళనలు నిర్వహించినంత మాత్రాన నిరుద్యోగుల న్యాయం కోసం చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేయలేరని దీపిక స్పష్టం చేశారు. నిరుద్యోగుల ఆవేదనను ప్రభుత్వం గుర్తించి సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఉద్యమాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. ఉద్యోగం కోసం సంవత్సరాలుగా కష్టపడి చదివి పోటీ పరీక్షలకు సిద్ధమైన నిరుద్యోగ యువతకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మెగా డీఎస్సీలో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, తప్పిదాలకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ వ్యవహారంలో చోటుచేసుకున్న లోపాలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించాలని దీపిక వేణు రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ప్రయోజనాలను కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తూ మంత్రి లోకేష్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అధికార బలం, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఉద్యమాన్ని అణచివేయాలని ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా వైసీపీ వెనక్కి తగ్గబోదన్నారు. నిరుద్యోగుల తరఫున మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లా, పార్టీ నాయకులు బాలాజీ మనోహర్, రామ్మూర్తి, మహిళా నాయకులు నాగమణి, షాజియా, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి లోకేష్, శివ, మండల పార్టీ కన్వీనర్లు రాము, నిసార్, రామకృష్ణారెడ్డి, అయూబ్ బేగ్, శివశంకర్ రెడ్డి, రహమత్, నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, షేక్ బాషా, భారతి రెడ్డి, అంజన్‌రెడ్డి, రాము, నాగమణి, షాజియా, దేవరాజ్, అయూబ్ తదితరులతో పాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, మహిళా నాయకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బిస్మిల్లా పార్క్‌కు మహర్దశ! అభివృద్ధి పనులకు వేగం..

## పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టిన మండల అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట పట్టణంలోని బిస్మిల్లా పార్క్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేస్తున్నట్లు ఎంపీడీవో రవిచంద్ర తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సోమవారం . పార్కు పరిసరాల్లో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, వ్యర్థాలను తొలగించడం, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సుందరీకరణ పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. పనులు వేగంగా పూర్తి చేసి పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఉదయం, సాయంత్రం వేళల్లో నడకకు



అనువుగా పార్కును తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. పచ్చదనం పెంపొందించడం, పార్కు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పిల్లలు, మహిళలు, వృద్ధులకు అనుకూలంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే అంశాలపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు బిస్మిల్లా పార్క్‌ను గతంలో మాదిరిగా ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్దేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. పార్కు అభివృద్ధి విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. పార్కులో పచ్చదనం పెంపొందించడంతో పాటు నడక మార్గాలను మెరుగుపరచడం, పిల్లలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, వృద్ధులు సేదతీరేందుకు అనువైన వాతావరణం ఏర్పాటు చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యం అని,పార్కు అభివృద్ధి పనులపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ, పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. త్వరలోనే బిస్మిల్లా పార్క్‌ను సుందరంగా తీర్చిదిద్ది పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేలా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో బిస్మిల్లా పార్కులో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో రవిచంద్ర, పంచాయతీ ఈవో శ్రీధర్ పట్టణాధ్యక్షుడు మా భాష , పారిశుధ్య కార్మికులుతదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

### -ఎంఆర్వోకు వినతిపత్రం బొమ్మన ఓబిరెడ్డి

శింగనమల, ప్రజా భూమి

మండల కేంద్రంలో తీవ్ర నీటి కొరత ఏర్పడింది మండల కేంద్రంలోని ఈ విధంగా ఉంటే మండలంలోని వివిధ గ్రామాలు, కాలనీలు మరియు నివాస ప్రాంతాల్లో తీవ్రంగా నెలకొన్న తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మన ఓబిరెడ్డి



మాట్లాడుతూ శింగనమల మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు సక్రమంగా తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మండల కేంద్రంలో పాటు వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు,పడుతున్నారని పేర్కొన్నారు.తాగునీరు ప్రతి కుటుంబానికి అత్యవసరమైన ప్రాథమిక అవసరమని, ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి మరియు పాల్గొన్నారు

# జిల్లాకు కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి

### వ్యవసాయానికి ఉపయోగించరాదు -జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జిల్లాకు వివిధ కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, వ్యవసాయానికి ఉపయోగించరాదని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారు



లకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల జిల్లాలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు హెచ్.ఎన్.ఎస్.ఎస్, హెచ్.ఎల్.సి వంటి వివిధ కెనాల్స్ ద్వారా వచ్చే నీటిని కేవలం త్రాగునీటి అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని, వ్యవసాయానికి వాడరాదన్నారు. ఇందుకు సంబంధించి రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు నీరు త్రాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించేటట్లు పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు, ఉద్యానవన విశాఖ అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ-పంట నమోదు చేసుకోకపోతే వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు వేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వంనుంచి నష్టపరిహారం అందదన్నారు. ఇందులో ముఖ్యంగా మున్సిపల్ కమిషనర్లు, మండల విద్యాశాఖ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ తదితర శాఖలన్నీ తమ సిబ్బందితో ఐగాట్ కర్మయోగి కోర్సులు పూర్తి చేయించేటట్లు చూడాలని సిపిఓకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై అధికారులకు కూలంకుశంగా వివరించి దిశా నిర్దేశం చేశారు.

# ఎంపీ అవినాష్ రెడ్డికి చౌడేశ్వరి దేవి జయంతి మహోత్సవ వేడుకలకు ఆహ్వానం

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ దేవాలయం వీధి లో నెలకొన్న శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు, ఆలయ నాలుగవ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 12వ తేదీ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇందులో భాగంగాసోమవారం ఎంపీ అవినాష్ రెడ్డిని ఆయన నివాసం వద్ద కమిటీ సభ్యులు, ఆలయ అధ్యక్షుడు రాజేంద్ర, దాసరి ఈశ్వరయ్య, రెడ్డి, రమేష్, ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి లు కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి జయంతి, నాలుగవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన చౌడేశ్వరి దేవి జయంతి వేడుకల్లో తప్పకుండా పాల్గొంటారని వారికి తెలిపారు. ఇంతకుముందు ఆయనను కమిటీ సభ్యులు దృశ్యాలువాతో, పూలహారంతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాల్సిందే..

### -అనంతపురంలో వెటరన్ జర్నలిస్టుల ధర్నా

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



దేశంలోని 19 రాష్ట్రాల్లో అమలవుతున్న తరహాలోనే ఆంధ్రప్రదేశ్ లోనూ సీనియర్ జర్నలిస్టులకు తక్షణమే గౌరవప్రదమైన పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వెటరన్ జర్నలిస్టులు ఆందోళన బాట పట్టారు. జిల్లా వెటరన్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం నగరంలోని జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలకొండయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో జీవితాలను అంకితం చేసి, ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించిన సీనియర్ పాత్రికేయుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. వయసు మీద పడిన జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పెన్షన్ పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. 19 రాష్ట్రాల్లో అమలు ఏపీలో ఎందుకు ఆలస్యం దేశంలోని 19 రాష్ట్రాల్లో ఇప్పటికే సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాలు అమలవుతున్నాయని, అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లోనూ వెంటనే పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సేవలను గుర్తించి, వృద్ధాప్యంలో వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. వినతులు ఇచ్చినా స్పందన కరువు సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, సమాచార శాఖ ఉన్నతాధికారులకు ఇప్పటికే పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినా ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని నాయకులు తెలిపారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యమ బాట పట్టాల్సి వచ్చిందన్నారు. డిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలి. వృద్ధాప్యంలో ఉన్న పాత్రికేయులకు పెన్షన్ పథకం ఎంతో అవసరమని, ప్రభుత్వం ఇకనైనా స్పందించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్‌ను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో వెటరన్ జర్నలిస్టులు, సీనియర్ పాత్రికేయులు, వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వినతిపత్రాన్ని స్వీకరించిన సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బాలకొండయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన వేణుగోపాల్ రావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్.మాధవ్ ను వైజాగ్ లోని స్వ గృహంలో లేపాక్షి దుర్గాలయ కమిటీ చైర్మన్, దివ్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధినేత పరిగి వేణుగోపాలరావు కలిశారు. ఈ సందర్భంగా మాధవ్ కు బొకే అందచేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా మాధవ్ ను వేణు గోపాల్ రావు లేపాక్షికి ఆహ్వానించారు.

# చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

### -నోటు పుస్తకాల పంపిణీలో డాక్టర్ నిఖిల

ప్రజాభూమి, హిందూపురం టౌన్

చదువుతో పాటు విద్యార్థినులు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని మదర్స్ హగ్ ఆసుపత్రి డాక్టర్ నిఖిల సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సోమవారం విద్యార్థినులకు ఉచితంగా నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీజీపీ రోడ్డులోని మదర్స్ హగ్ ఆసుపత్రి, చేయూత సేవా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గూడూరు రమేష్, డాక్టర్ నిఖిల పాల్గొని విద్యార్థినులకు సుమారు రూ.40 వేల విలువైన నోటు పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నిఖిల మాట్లాడుతూ, విద్యార్థి దశలో చదువుకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానం అలవర్చుకోవడం ద్వారా చదువుపై ఏకాగ్రత పెంచుకోవచ్చని తెలిపారు. విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతో పాటు పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత విశ్రాంతి తీసుకుంటూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. బాలికలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించాలని ఆమె తెలిపారు. ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం ద్వారా అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సహకారం అందించేందుకు మదర్స్ హగ్ ఆసుపత్రి సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులందరికీ తమ ఆసుపత్రిలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని డాక్టర్ నిఖిల ప్రకటించారు. విద్యార్థినులకు అవసరమైన వైద్య సలహాలు, ఆరోగ్యపరమైన సూచనలు అందించేందుకు ఆసుపత్రి తరఫున సహకారం కొనసాగిస్తామని తెలిపారు. విద్యార్థినుల చదువుకు ఉపయోగపడే నోటు పుస్తకాలను ఉచితంగా అందించడం అభినందనీయమని కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, ఆరోగ్య పరిరక్షణకు సేవా సంస్థలు ముందుకు రావడం స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు ప్రభాకర్, గోవిందప్ప, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

జనరల్

మంగళవారం, ఆగష్టు 11, 2026





## రూ. 600 లతో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం పొంది ఆర్థికంగా బలోపేతం కావాలి

### సభ్యత్వాల పెంపుతోనే బ్రాహ్మణ సామాజిక వర్గానికి మరింత బలం సభ్యులకు రూ. 50 వేల సహజ మరణ పరిహారం, తక్కువ వడ్డీకే రుణ సదుపాయాలు

### మచిలీపట్నంలో ఘనంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నందు కేవలం రూ. 600 లతో సభ్యత్వం తీసుకోవడం ద్వారా అనేక ఆర్థిక, సామాజిక లాభాలు ఉన్నాయని, బ్రాహ్మణులందరూ సభ్యులుగా చేరి సామాజిక బలాన్ని పెంచుకోవాలని బ్రాహ్మణ సేవా సంఘం సీనియర్ నాయకుడు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బృందావనం ధన్వంతరి ఆచార్య, బాలాజీ విద్యాసంస్థల అధినేత కొమరగిరి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.మచిలీపట్నంలో పెద్ద ఎత్తున చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్, సొసైటీ విజయవాడ బ్రాంచ్ మేనేజర్ గోర్తి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు సభ్యత్వాలు తీసుకున్నారు.సభ్యత్వంతో లభించే ప్రధాన ప్రయోజనాలు:రూ. 50,000 తక్షణ సహాయం: 18 నుండి 59 ఏళ్ల లోపు వయస్సు ఉన్న సభ్యులు సహజ మరణం (Natural Death) పొందితే, డెత్ సర్టిఫికెట్ సమర్పించిన వెంటనే వారి కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 50,000 అందించడం జరుగుతుంది.రియాతి వడ్డీకే రుణాలు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం బ్రాహ్మణుల అభ్యున్నతికి కట్టుబడి ఉంది. సొసైటీ ద్వారా తక్కువ వడ్డీకి పలు రుణ పథకాలు అందుబాటులో ఉన్నాయి. అరుంధతి సూక్ష్మ రుణ పథకం & వశిష్ట సూక్ష్మ రుణ పథకంఅర్చక మిత్ర & పురోహిత మిత్ర పథకాలుఉద్యోగులకు పర్సనల్ లోన్లు, ఆస్తి తాకట్టు రుణాలుబంగారు ఆభరణాలపై రుణాలు & ఉన్నత విద్యా రుణాలువిదేశీ విద్య, సబ్సిడీ రుణాల అమలుకు కృషి:నిరుపేద బ్రాహ్మణ విద్యార్థులకు విదేశీ విద్య నిమిత్తం ఆర్థిక సహకారం, సబ్సిడీ రుణాలు ఇప్పించాలని కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్‌ను ఈ సందర్భంగా నాయకులు కోరారు. దీనిపై ఫణి కుమార్ స్పందిస్తూ... రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె. బుచ్చి రాంప్రసాద్‌ల దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లి కార్పొరేషన్ పథకాలను త్వరలోనే పూర్తిస్థాయిలో అమలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ గోర్తి శ్రీనివాస్, నాయకులు బొడ్డపాటి కుటుంబరావు తదితర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం ,కార్మికులు రైతులు కూలీలు పేదల

## సామాన్యుల హక్కుల పరిరక్షణ కోసం వామపక్షాల జైలు బరో

జగ్గయ్యపేట, ప్రజాభూమి:

ప్రజా సమస్యలను పరిష్కరించాలని, కార్మికులు, రైతులు, కూలీలు, పేదలు, సామాన్య ప్రజల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ జగ్గయ్యపేట వామపక్ష ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు.అలాగే ఉద్యోగాలు, విద్య, వైద్యం, గృహ వసతి, సామాజిక భద్రత వంటి మౌలిక హక్కులను ప్రతి పేద కుటుంబానికి అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జైల్ భరో కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు పోలీసు స్టేషన్ వరకు ర్యాలీ ని నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వామపక్ష ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ "ప్రజల హక్కుల కోసం జరిగే పోరాటాలను ద్వారా సమస్యలు పరిష్కారం క అవుతాయని అన్నారు. ప్రజల డిమాండ్లపై ప్రభుత్వం చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి" అని అన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని, భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని నాయకులు ప్రకటించారు. ఈ సందర్భంగా నేతలు తమప్రధాన డిమాండ్లు వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి, రైతు సమస్యలను పరిష్కరించాలి, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి,పేదలకు సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేయాలి,విద్య, వైద్య రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి,ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి. అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవాధ్యక్షులు జూనెబోయిన శ్రీనివాసరావు,ఏఐటియుసి నాయకులు నంబూరి చలపతిరావు,షేక్ కరీం,మెటికల శ్రీనివాసరావు,భోగ్యం నాగులు, షేక్ చిన్న మీరా, షేక్ ఖాజా, శ్రీనివాసరావు, సురేష్,ఆదాం,కరిసే మధు,సిఐటియు నాయకులు షేక్ గౌస్,రామ,దారా నాగేశ్వరరావు,కనకపుడి పట్టేల్,ప్రజా సంఘాల నాయకులు దంతాల వెంకటేశ్వర్లు,సోమోజు ప్రసాద్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ,సిపియం జగ్గయ్యపేట మండల కార్యదర్శి సోమోజు నాగమణి,యం చంద్రశేఖర్,తమ్మినేని రమేష్ మరియు వామపక్ష పార్టీల నాయకులు మద్దతు తెలియజేశారు.






## నిర్ణీత గడువులో నాణ్యమైన పరిష్కారం చూపాలి

### మీకోసం కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రజల నుంచి అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక–మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించిన కలెక్టర్, జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రతి అర్జీదారుడి సమస్యను ఓపికగా ఆలకించి, సమస్య పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంఠేశ్వరరెడ్డి, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై వాకా వెంకటేశ్వరరావుతో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. అధికారుల వద్దకు చేరిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందించాలని కలెక్టర్ సూచించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులోగా చర్యలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అర్జీలలో కొన్ని:* విస్సకోడు గ్రామపంచాయతీ పరిధిలోని 14 చెరువుల లీజు ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచాలని అర్జీదారు కోరారు. గతంలో రూ.24.22 లక్షలు, రూ.27.16 లక్షలు ఆదాయం రాగా, ప్రస్తుతం 2026–29 కాలానికి కేవలం రూ.9.50 లక్షలకే లీజు నిర్ణయించడంతో పంచాయతీ ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు. గతంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి, 14 చెరువులను బహిరంగ వేలం ద్వారా నిర్వహించి గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచాలని గుడ్లవల్లేరు మండలం విస్సకోడు గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు.కార్యక్రమంలో డీఆర్డీఏ, మెప్మా పీడీలు హరిహర నాథ్, సాయిబాబు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, ఎల్డిఎం రవీంద్రారెడ్డి, మత్స్య శాఖ అధికారి అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పిడి ఐ విమల, వ్యవసాయ శాఖ జేడీ జ్యోతి రమణి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి ఎల్ దయాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, సర్వే ఏడి లక్ష్మణరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్, మార్క్‌ఫెడ్ డిఎం మురళి కిషోర్, మార్కెటింగ్ ఏడి నిత్యానంద్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నైతిక విలువలే విద్యార్థి పునాది

### చిన్నాపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో దివ్యజ్ఞాన సమాజం విజ్ఞాన సదస్సు


మచిలీపట్నం రూరల్ ప్రజాభూమి ప్రతినిధి



విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణను అలవరచుకున్నప్పుడే సమాజంలో ఉన్నతమైన పౌరులుగా ఎదగగలరని మచిలీపట్నం దివ్యజ్ఞాన సమాజం (అల్కాట్ లాడ్జ్) అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ పిలుపునిచ్చారు. సోమవారం మచిలీపట్నం నియోజకవర్గంలోని చిన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివ్యజ్ఞాన సమాజం ఆధ్వర్యంలో "నైతిక విలువల విజ్ఞాన సదస్సు" అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది.శ్రీ లంకిశెట్టి బాలాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.సదస్సులోని ముఖ్య అంశాలు & ప్రముఖుల ప్రసంగాలు:తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రథమ పీఠం (లంకిశెట్టి బాలాజీ):విద్యార్థులు బాల్యం నుంచే చట్ట వ్యతిరేక చర్యలకు దూరంగా ఉండాలి.విద్యార్థినులకు పోక్సో (POCSO) చట్టంపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, మైనర్లు చట్టపరమైన సమస్యల్లో ఎలా చిక్కుకుంటున్నారో ఉదాహరణలతో వివరించారు.ప్రేరణగా ఐఏఎస్ ముత్యాల రాజు: నిరుపేద కుటుంబంలో పుట్టి ఐఏఎస్ సాధించిన ముత్యాల రాజు జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, ఆత్మహత్యల వంటి నిర్ణయాలు తగవని హితవు పలికారు.18 ఏళ్లు నిండకుండా వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. చిన్నాపురం హైస్కూల్ గత 4 ఏళ్లుగా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తుండటంపై ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.డిజిటల్ విప్లవం - పరిమితులు (కారుమూరి రాజేంద్రప్రసాద్, విశ్రాంత ఎంఈఓ):సమాజంలో నైతిక విలువలు క్షీణించడం విచారకరమన్నారు. విద్యార్థులు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని, సెల్‌ఫోన్ వాడకాన్ని కేవలం చదువుకే పరిమితం చేయాలని సూచించారు.సామాజిక బాధ్యతగా నైతిక సదస్సులు (కొత్తగుండు రమేష్, ప్రధాన కార్యదర్శి):తమ సంస్థ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థులను మంచి మార్గంలో నడిపించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.సంస్థకు ధన్యవాదాలు (నల్లూరి అనురాధ, ఇన్చార్జ్ హెచ్ఎం):అంతర్జాతీయ ఖ్యాతి గడించిన దివ్యజ్ఞాన సమాజం తమ పాఠశాల విద్యార్థుల కోసం ఈ సదస్సును నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో దివ్యజ్ఞాన సమాజ ప్రతినిధులు రాఘవేంద్ర రావు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పెడన బాలికల అదృశ్యం కేసు ఇద్దరు యువకుల అరెస్ట్

### పోక్సో చట్టం కింద కేసు నమోదు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు..ఆగస్టు 6న అదృశ్యం.. 7న ఇళ్లకు చేరిక; తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు



### ...ఆటో డ్రైవర్ శ్యామ్ కిరణ్, సిద్ధు అరెస్ట్.. ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు కేసు..బాధ్యులపై కఠిన చర్యలు.. భద్రతా లోపాలపై ప్రత్యేక దర్యాప్తు

మచిలీపట్నం క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి

పెడన మండల పరిధిలో తీవ్ర కలకలం రేపిన ఇద్దరు బాలికల అదృశ్యం కేసును కృష్ణా జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో లైంగిక దాడి ఆరోపణలపై ఇద్దరు యువకులను అరెస్ట్ చేసి, వారిపై పోక్సో (POCSO) చట్టం కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. ఘటన నేపథ్యం & కేసు నమోదుఆగస్టు 6న పెడన పరిధిలో ఇద్దరు బాలికలు అదృశ్యమైనట్లు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు. ఆగస్టు 7న తెల్లవారుజామున బాలికలు తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. అయితే, అదే రోజు సాయంత్రం బాలిక తల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లైంగిక దాడి జరిగినట్లు పేర్కొన్నారు. దీని ఆధారంగా బందరు తాలూకా పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 252/2026 కింద BNS సెక్షన్లు 137(2), 65(1), 351(2) R/W 3(5) మరియు పోక్సో చట్టం సెక్షన్లు 3, 4 కింద కేసు నమోదు చేశారు.నిందితులు అదుపులోకి..ఈ కేసులో ప్రమేయం ఉన్న ఆటో డ్రైవర్ శ్యామ్ కిరణ్ (20), కోకిలగడ్డ సిద్ధు (20)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సేకరించిన విచారణ ఆధారాల ప్రకారం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. కేసు దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత గడువులో చార్జ్‌షీట్ దాఖలు చేస్తామని, ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని స్పష్టం చేశారు.భద్రతా లోపాలపై ప్రత్యేక విచారణబాలికల భద్రత, గౌరవం మరియు గోప్యత దృష్ట్యా వారి వివరాలను గోప్యంగా ఉంచుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బాలికలు ప్రాంగణం నుంచి బయటకు రావడానికి గల కారణాలు, అక్కడ ఏవైనా భద్రతా లోపాలు ఉన్నాయా లేదా ఎవరి నిర్లక్ష్యం అయినా ఉందా అనే కోణంలో ప్రత్యేక విచారణ జరుపుతున్నామన్నారు. విచారణలో నిర్లక్ష్యం తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించడం నేరం

### సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

చల్లపల్లి మండలం పరిధిలోని నేషనల్ హైవేలో పెద్ద కల్లేపల్లి క్రాస్ రోడ్డు వద్ద చల్లపల్లి సి ఐ ఈశ్వర్ రావు వాహనాలు తనిఖీలు చేయుచుండగా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకొని ఆటోలు హైవే లో ప్రయాణం చేస్తూ కనిపించాయి. ఈ సందర్భంగా చల్లపల్లి సిఐ ఈశ్వర్ రావు సదర ఆటోలను ఆపి అందులోని ప్రయాణికులను దింపి ప్రయాణికులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఆటో డ్రైవర్ కి లైసెన్సు, రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ , ఫిట్నెస్ తదితర రికార్డులన్నీ సక్రమంగా ఉన్న ఎడల సదరు ఆటోలు పరిమితితో ప్రయాణికులు ఎక్కించుకొని సురక్షితంగా గమ్యం చేరుకోవాలని, ఎప్పుడైనా ప్రమాదాలు జరిగిన యడల వాహనాలుతో పాటు అందులో ప్రయాణిస్తున్న వారు కూడా రోడ్డుపై పడి గాయాల పాలవుతారనీ మరియు డ్రైవర్ లకు రికార్డులు సక్రమంగా లేని యడల బాధిత కుటుంభ సభ్యులు ఇన్సూరెన్సు కూడా అందక తీవ్రంగా నష్టపోయే ప్రమాదం కూడా ఉన్న దని వారికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఆటోల కి సంబంధించిన రికార్డులు తనిఖీ చేయగా సక్రమంగా లేకపోవడంతో వారికి ఫైన్ విధించడం జరిగింది.పరిమితికి మించి ఉన్న ప్రయాణికులను దింపి వేరే వాహనాల్లో వారిని పంపించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రహదారి భద్రత విషయాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు విధిగా సీట్ బెల్ట్ ధరించాలని, పరిమితికి మించి వేగంగా నడపరాదని, అధిక ప్రయాణికులతో ఆటోలు నడప రాదని, వాహనదారులు అంతా కూడా రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.

## 18 ఏళ్లుగా విద్యుత్, మరుగుదొడ్డి సౌకర్యాలు లేక అవస్థలు

### 'మీకోసం'లో కలెక్టర్‌కు కుటుంబం వినతి

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి



బందరు కోటలోని 31/137-7 నంబరు ఇంట్లో నివసిస్తున్న కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, పాండు రంగారావు కుటుంబాలు గత 18 ఏళ్లుగా విద్యుత్, మరుగుదొడ్డి సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీని కలిసి వినతిపత్రం సమర్పించారు.తమ ఇంటికి గత 18 ఏళ్లుగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కిరోసిన్ దీపాలపైనే ఆధారపడి జీవిస్తున్నామని తెలిపారు. ఇంటికి మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేకపోవడంతో కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి బహిర్భూమికి వెళ్లాల్సి వస్తోందని పేర్కొన్నారు.తాము నివసిస్తున్న స్థలానికి మచిలీపట్నం తహశీల్దార్ కార్యాలయం ద్వారా పట్టా మంజూరైందని, 1971లో సంబంధిత అధికారులు తమకు పక్కా ఇల్లు నిర్మించి ఇచ్చారని తెలిపారు. 1984 నుంచి మచిలీపట్నం మున్సిపాలిటీకి ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తున్నామని వివరించారు.అయితే 2000 సంవత్సరంలో లోయ శ్రీనివాసరావు కొంతమంది అనుచరులతో కలిసి తమ ఇంటిని ఆక్రమించేందుకు ప్రయత్నించారని, ఈ సందర్భంగా ఇంటి గోడలు, విద్యుత్ మీటర్, మరుగుదొడ్డి గోడలను ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయం కోసం కోర్టును ఆశ్రయించినప్పటికీ తమకు న్యాయం జరగలేదని వాపోయారు.తాము నివసిస్తున్న స్థలాన్ని ఇతరులకు కేటాయించినట్లు కోర్టులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని వారు ఆరోపించారు. తమ నివాసానికి సంబంధించిన వాస్తవ పరిస్థితులను చుట్టుపక్కల వారిని విచారించి, సమగ్రంగా పరిశీలించి నివేదిక రూపొందించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు.గత 18 ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు తమ నివాస స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడి, విద్యుత్, మరుగుదొడ్డి వంటి కనీస సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.వినతిని స్వీకరించిన జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ సానుకూలంగా స్పందించినట్లు బాధితులు తెలిపారు. సమస్యపై తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం తహశీల్దార్‌ను ఆదేశించినట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించినట్లు తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో రైతు, యువత విలవిలడీఎస్సీ నియామకాల్లో అవినీతిపై నోరుమెదపని ప్రభుత్వం

### ఏరువాకలో ఫొటోలకు పోజులు.. తీరా పంట సమయానికి నీళ్లు కట్ రైతు, యువతను రోడ్డున పడేసిన 'మంచి ప్రభుత్వం' పేర్ని కిట్టు తీవ్ర ధ్వజం

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవినీతి, అవకతవకలపై ప్రజలకు సమాధానం చెప్పలేక ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని మచిలీపట్నం వైఎస్సార్ సీపీ ఇన్చార్జి పేర్ని కిట్టు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ అక్రమాలకు చివరకు విద్యాశాఖ మంత్రి కూడా బాధ్యత తీసుకోకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు."ఐదేళ్లు మేమే అధికారంలో ఉంటాం.. ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు" అనే అహంకార ధోరణిలో ప పాలకులు వ్యవహరిస్తున్నారని, ఇది తీవ్రంగా నిరసించదగిన విషయమని ఆయన అన్నారు.ఏరువాక పేరుతో మోసం.. రైతుల పొట్టగొట్టిన సర్కార్ఒకవైపు "పంటలు వేసుకోండి" అని రైతులకు చెప్పి, ఏరువాక కార్యక్రమాల పేరుతో ఫొటోలు, వీడియోలకు పోజులు కొట్టిన పాలకులు, తీరా ఇప్పుడు సాగునీరు ఇవ్వకుండా రైతులను నట్టేట ముంచారని ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలవుతోందని, ఈ పరిస్థితిపై రైతులతో మాట్లాడేందుకు గానీ, వారికి సమాధానం చెప్పేందుకు గానీ ఏ ఒక్కరూ ముందుకు రాకపోవడం దారుణమన్నారు.కూటమి పాలనలో ఇద్దరూ రోడ్డున పడ్డారు!దేశానికి వెన్నెముక లాంటి రైతును, రాష్ట్ర భవిష్యత్తు అయిన యువతను ఏకకాలంలో రోడ్డున పడేసిన ఈ కూటమి ప్రభుత్వం నిజంగానే ఎంతో 'మంచి ప్రభుత్వం' అని ఆయన ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా పాలకులు కళ్ళు తెరిచి, తమ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవాలని పేర్ని కిట్టు హెచ్చరించారు.



Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677

ప్రజాభూమి
జనరల్ 13
మంగళవారం 11 ఆగస్టు 2026

# ఆక్వా రైతుకు కూటమి సర్కారు తీపి కబురు ..

- రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలు చేస్తూ జీవో విడుదల.
- నేడు పాలకొల్లులో రాష్ట్రస్థాయి ఆక్వా రైతుల భారీ బహిరంగ సభ.
- సభలో పాల్గొననున్న మంత్రులు కే అచ్చం నాయుడు, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఎమ్మెల్యేలు
- బహిరంగ సభను ఆక్వా రైతులు విజయవంతం చేయాలి- మంత్రి నిమ్మల

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఆక్వా రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్వా, నాన్ ఆక్వా నిబంధనలను తొలగించి అర్హులైన ప్రతి ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందించేలా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో రాష్ట్ర ఆక్వా రైతులు పాలకొల్లులో జరిగే భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరానున్నారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో జరిగే ఈ సభకు మంత్రులు కే. అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలుకు సంబంధించిన జీవోను మంత్రులు వేదికపై విడుదల చేయనున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ విషయంలో పలు నిబంధనలు, పరిమితులు విధించడంతో చాలా మంది రైతులు ప్రయోజనం పొందలేక



పోయారని పేర్కొన్నారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్, 10 ఎకరాల్లోపు సాగు వంటి నిబంధనలతో సబ్సిడీని పరిమితం చేశారని విమర్శించారు.జగన్ పాదయాత్ర సమయంలో యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత నిబంధనలు, పరిమితులతో కొద్ది మంది రైతులకే ప్రయోజనం కల్పించారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్వా రంగాన్ని ఆదుకునే దిశగా తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆక్వా, నాన్ ఆక్వా నిబంధనలను తొలగించి రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం ద్వారా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపేందుకు భారీగా రైతులు సభకు తరలిరానున్నారు. ఆక్వా బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి నిమ్మల కోరారు.రాష్ట్ర సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ 12500మంది రాయితీ ప్రయోజనం అందుకో నున్నారని, వారి కలను కూటమి ప్రభుత్వం సాకారం చేసిందని చెప్పారు. బోనం వెంకట నరసయ్య,మెడిది జాన్ డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## త్యాగాల పునాదులపై యూటిఎఫ్ ప్రస్థానం - ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణే లక్ష్యం.

### 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో ఘనంగా జెండా ఆవిష్కరణ

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలోని ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ టి ఎఫ్) 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో యూటిఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండల యూటిఎఫ్ అధ్యక్షులు ఎ. నాగేశ్వరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి పి.కన్నారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూటిఎఫ్. మండల గౌరవ అధ్యక్షులు పి. రాజారావు,పిజి. హెచ్ యం. రేపాక జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పి. కన్నారావు మాట్లాడుతూ, యూటిఎఫ్ 52 సంవత్సరాల



ప్రస్థానం కేవలం ఒక ఉపాధ్యాయ సంఘం చరిత్ర మాత్రమే కాదని, ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం, హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు, ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం సాగిన నిరంతర పోరాట చరిత్ర అని అన్నారు. యూటిఎఫ్‌ను బలోపేతం చేయడానికి తమ జీవితాలను అంకితం చేసిన సీనియర్ ఉపాధ్యాయ నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఎన్నో ప్రతికూల పరిస్థితులు, ఒత్తిళ్లు, ఇబ్బందులను ఎదుర్కొంటూ కూడా సంఘ జెండాను ముందుకు తీసుకెళ్లిన వారి పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు.ఉపాధ్యాయుల హక్కుల కోసం నిలబడటం మాత్రమే కాదు... సమాజంలోని అణగారిన వర్గాల హక్కుల కోసం, ప్రభుత్వ విద్యను కాపాడటం కోసం, విద్యార్థులకు సమానమైన విద్యా అవకాశాలు కల్పించడం కోసం యూటిఎఫ్ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది అని ఆయన స్పష్టం చేశారు.యూటిఎఫ్ ప్రస్థానంలో తమ ప్రాణాలను, జీవితాలను, కుటుంబ సౌకర్యాలను సైతం లెక్కచేయకుండా ఉద్యమానికి అంకితం చేసిన అమరులు త్యాగధనులు యూటిఎఫ్ వ్యవస్థాపకులు అయిన అప్పారి వెంకట స్వామి, దాచూరి రామిరెడ్డి, వత్సవాయి సూర్యనారాయణ రాజు లను ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాల స్ఫూర్తితో రాబోయే తరాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మరింత ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆనంద్,రాంబాబు, ధనలక్ష్మి, సత్యవతి,వేటగాని.లక్ష్మి,కుమారి, బుజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి సమాజ స్థాపనే మానవత ధ్యేయం

### శాంతి సమాజ స్థాపనే మానవత ధ్యేయం

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

ప్రతి మనిషి శాంతియుతంగా జీవించేలా సమాజంలో శాంతిని స్థాపించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మానవత సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రారెడ్డి అన్నారు. తాళ్లపూడి మండలం బల్లిపాడు గ్రామంలోని కాకర్ల కళ్యాణ మండపంలో పాత పశ్చిమ గోదావరి జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, ఉపనిషత్తుల సారాంశం ప్రకారం ప్రతి మనిషి శాంతిగా జీవించాలని, ఆ శాంతిని సమాజంలో నెలకొల్పడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందాలని, కష్టాల్లో ఉన్న తోటి మనిషికి అండగా నిలిచే మనస్తత్వం కలిగి ఉండాలని సూచించారు. దాదాపు 70 వేల మంది సభ్యులతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవత సంస్థ రాష్ట్రవ్యాప్తంగా మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

**పదవి మరింత బాధ్యత పెంచింది: చంద్రయ్య**

జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష పదవి తనపై మరింత బాధ్యతను పెంచిందని నూతన అధ్యక్షులు వాసిబోయిన చంద్రయ్య అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్రారెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సంస్థను మరింత



విస్తరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.పాత పశ్చిమ గోదావరి జిల్లా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులుగా తాళ్లపూడి మండలానికి చెందిన సీనియర్ సభ్యులు వాసిబోయిన చంద్రయ్య, భారనాల శంకర్లను ఎంపిక చేశారు. జిల్లా పూర్వ అధ్యక్షులు కె. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు.జిల్లాలోని పలు మండలాల నుంచి మానవత సేవా సంస్థ సభ్యులు, ప్రతినిధులు హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. చంద్రయ్య అధ్యక్షతన మరో ఎనిమిది మంది సభ్యులతో నూతన కమిటీ కొలువుదీరింది.ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మానవతా సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్ధన్, తాళ్లపూడి మానవతా సంస్థ అధ్యక్షులు తైలం పోసియ్య, సంస్థ సభ్యులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**

# డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

**విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలంటూ రావులపాలెం నుంచి కొత్తపేట వరకు వైఎస్సార్‌సీపీ భారీ బైక్ ర్యాలీ**

డీఎస్సీ నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కొత్తపేట నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం డిగ్రీ కళాశాల నుంచి కొత్తపేట వరకు ఈ ర్యాలీ సాగింది. జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత బైక్‌లపై ర్యాలీలో పాల్గొన్నారు. డీఎస్సీ నియామకాల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని, నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. దీంతో రావులపాలెం నుంచి కొత్తపేట వరకు నిరసన హోరెత్తింది.

**అంబేద్కర్ విగ్రహానికి నివాళులు**

ర్యాలీ అనంతరం కొత్తపేట చేరుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కొత్తపేట సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డీఎస్సీ నియామక ప్రక్రియపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ప్రభుత్వం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నియామక ప్రక్రియపై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. అక్రమాలకు బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అభ్యర్థులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## క్రీస్తు ప్రేమను చాటడమే ఎఫ్రాయిూం ట్రస్ట్ లక్ష్యం: బిషప్ విలియమ్స్



**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**

తాళ్లపూడి మండలం పోచవరం గ్రామానికి చెందిన ఎఫ్రాయిూం ఇంటర్నేషనల్ చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొవ్వూరు మండలం దెమ్మేరు గ్రామంలోని అగాపే చర్చికి మైక్, సౌండ్ సిస్టమ్‌ను ఉచితంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎఫ్రాయిూం ఇంటర్నేషనల్ చారిటిబుల్ ట్రస్ట్ ఫౌండర్ బిషప్ విలియమ్స్ మాట్లాడుతూ క్రీస్తు ప్రేమను చాటుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలవడమే ఎఫ్రాయిూం ఇంటర్నేషనల్ చారిటిబుల్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అవసరమైన వారికి తనవంతు సహాయాన్ని అందిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

అగాపే సంఘానికి అందించిన మైక్, సౌండ్ సిస్టమ్‌కు బిషప్ విలియమ్స్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘస్థులు శ్రీనివాసు, ప్రసాద్ తదితరులు బిషప్ విలియమ్స్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై సమరశంఖం... సీబీఐ విచారణ జరిపించాలి.

**రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలి**
**మాజీ మంత్రి దాడిశెట్టి రాజా...**

**ప్రజాభూమి ప్రతినిధి-తుని**



కూటమి ప్రభుత్వ మోసపూరిత విధానాలను ఎండగడుతూ, డీఎస్సీ నియామక ప్రక్రియలో జరిగిన భారీ అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ తుని నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాకినాడ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా నేతృత్వంలో ఈ నిరసన కార్యక్రమం కొనసాగింది. తుని పట్టణంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరుద్యోగుల భవితతో చెలగాటమాడుతున్న కూటమి ప్రభుత్వ తీరును నాయకులు తీవ్రంగా ఖండించారు.డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలు, అక్రమాలపై తక్షణమే సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖలో జరిగిన ఈ అక్రమాలకు నైతిక మరియు రాజకీయ బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెంటనే తమ పదవికి రాజీనామా చేయాలని స్పష్టం చేశారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఈ రాజీలేని పోరాటం నిరంతరం కొనసాగుతుందని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## నూజివీడు ఆర్జీయూకేటీలో ఎన్-జెన్ పోస్ట్ ఆఫీస్ ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**

నూజివీడు రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ప్రాంగణంలో ఎన్-జెన్ (ఎన్-జెన్) పోస్ట్ ఆఫీస్ ను అధికారులు, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో విజయవాడ రీజియన్ పోస్ట్మాస్టర్ జనరల్ డాక్టర్ ఎస్ శివరాం ప్రారంభించారు. విజయవాడ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డాక్టర్ ఎస్ శివరాం మాట్లాడుతూ భారత ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా తొలి దశలో 100 ఎన్-జెన్ పోస్ట్ ఆఫీస్ లను 31 డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకునే పూర్తి చేసిందని.అనంతరం మరో 100 ఎన్ జన్ పోస్ట్ ఆఫీస్ లను 31 డిసెంబర్ 2026 కి అభివృద్ధి చేయనున్నారు అనిఅన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే 7 ఎన్-జెన్ పోస్ట్ ఆఫీసులనుప్రారంభించగా,నూజివీడులో ప్రారంభించిన పోస్ట్ ఆఫీస్ రాష్ట్రంలో 8వది కాగా విజయవాడ రీజియన్‌లో 4వది కావడం విశేషం అని ఎన్-జెన్ పోస్ట్ ఆఫీస్ లో ద్వారా ఆధునిక సాంకేతిక,డిజిటల్ సేవలు,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి), పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్ఐ/ఆర్‌పిఎల్ఐ) తదితర సేవలు అందుబాటులోకి రానున్నాయి అని విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది,పరిసర ప్రాంత ప్రజలకు వేగవంతమైన నాణ్యమైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు,పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఈ కార్యక్రమంఉపయోగపడుతుందని తెలిపారు. గుడివాడ పోస్ట్ ఆఫీస్ సూపరింటెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ ద్వారా వివిధ సేవలు అందుబాటులో వచ్చాయని ఆ సేవలను ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జీయూకేటీ అధికారులు,అధ్యాపకులు,పోస్టల్ శాఖ అధికారులు, పోస్టల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం.రెండేళ్ల సుపరిపాలన.



**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

సుపరిపాలనకు రెండేళ్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వినాశకర, విధ్వంసకర మరియు అవినీతి పరిపాలన అంతమై అభివృద్ధికి సంక్షేమానికి సమాజ శ్రేయస్సుకు ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ నీతివంతంగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయిన సందర్భంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాల గురించి తెలియజేస్తూ ఇంకా మెరుగైన సంక్షేమ పథకాలు కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలియజేస్తూ ఇంటింటికి తెలుగుదేశం నినాదంతో ఈరోజు ధర్మాజీగూడెం గ్రామంలో మూడవ రోజు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నిమ్మగడ్డ సుధాకర్, నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి ప్రసాద్, జిల్లా కార్యదర్శి చెరువుగట్టు రామ్మోహన్ రావు, మండల కార్యదర్శి గజ్జా వెంకటేశ్వరరావు, బూత్ కన్వీనర్ సారధి రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## కలిదిండిలో ముఖ్యమంత్రి రాక కోసం హేలీపాడు వద్ద వేచి ఉన్న శాసనసభ్యులు రోషన్ కుమార్.



**ప్రజా భూమి ప్రతినిధి-చింతలపూడి**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా పర్యటన లో భాగంగా కైకలూరు నియోజకవర్గం కలిదిండి గ్రామంలో పర్యటనకు వస్తున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకొని నియోజవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం కోసం కలిదిండి వెళ్లిన చింతలపూడి శాసనసభ్యులు రోషన్ కుమార్సీఎం రాక కోసం హెలిపాడ్ వద్ద జిల్లా మంత్రి కొలుసు పార్థసారథి, ఆప్కాబ్ చైర్మన్ శ్రీ గన్ని వీరాంజనేయులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఏలూరు శాసనసభ్యులు బడేటి చంటి సహచర శాసనసభ్యులతో లాంజిలో వేచి ఉన్న శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్.

## ప్రజాసేవలో కూటమి ప్రభుత్వం.

**ప్రభుత్వం అందించే పథకాలను వివరించిన టిడిపి శ్రేణులు.**
**ఇంటింటికి తెలుగుదేశానికి విశేష స్పందన.**

**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.**



కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు, మరెన్నో బృహత్తర ప్రణాళికలు ఆంధ్ర రాష్ట్రాన్ని అందలం ఎక్కించే పనులకు శ్రీకారం చుడుతుందని, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో తెలుగుదేశం శ్రేణులు వివరిస్తున్నారు. ఈ విధంగా తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ నేతృత్వంలో పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో రుద్రంకోట, చాగరప ల్లి గ్రామాలలో కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడమే కాక,రహదారుల అభివృ ద్ధి యువతకు ఉద్యోగ కల్పన వంటి ఎన్నో రకాల బృహత్తర కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి అందించే ప్రయత్నం కూటమి ప్రభుత్వంలో కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శ్రీరాములు, కరటూరి రాధాకృష్ణ, కోటిపల్లి ముత్యాలరావు, చిట్టిపోతుల పోసి,షేక్ సలీం,కుక్కునూరు సత్తిపండు, రాంబాబు, కోటిపల్లి సంతోష్, అమరవరపు వెంకన్న, కొటారి సత్యనారాయణ,ఎనగంటి వెంకట్రావు, కొత్త పల్లి బాబులు, కందికట్టు పాండు ఇంకా మరి ఎంతోమంది తెలుగుదేశం శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 11 ఆగస్టు 2026


## ఘనంగా అమ్మ సీతమ్మ సేవా సమితి వార్షికోత్సవం




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

మండలం లోని పొడగట్లపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో లంకపోలం అమ్మ సీతమ్మ సేవాసమితి అధ్యక్ష ఉపాధ్యక్షులు సానబోయిన బాలాజు, సానబోయిన శ్రీను ఆధ్వర్యంలో లాంప్ సంస్థ బడుగు సుబ్బాయమ్మ అధ్యక్షతన అమ్మ సీతమ్మ సేవాసమితి 2వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అర్బన్ సిఐ జి రమేష్ బాబు ముఖ్యఅతిధిగా, అతిథులుగా గ్రామ పెద్దలు అల్లూరి పెద్ద క్రిష్ణంరాజు, ఎస్ ఎంసి చైర్మన్ జాలాది సహదేవుడు, నీటి సంఘం ఉపాధ్యక్షుడు భూపతిరాజు రామరాజు, మాజీ సర్పంచ్ గంధం దేవి అన్నవరం పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ సేవ చేయాలనే ఆలోచన అందరికీ ఉంటుందని సేవ చేసే గుణం కొందరికే స్ఫురిస్తుందని ఆకోవకు చెందిన సంస్థ అమ్మ సీతమ్మ సేవా సంస్థ అని కొనియాడారు. ఈ సమితికి ఆంధ్రుల అన్నపూర్ణ సామాజిక వేత్త డొక్కా సీతమ్మ పేరు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. మానవసేవే మాధవ సేవగా ఎంచుకొని అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఎందరికో సహాయాన్ని అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం 100 మంది వృద్ధులకు, వికలాంగులకు, నిరుపేదలకు, బియ్యం పప్పులు, దుప్పట్లు, పళ్లు సిఐ చేతుల మీదుగా అందచేసారు. అమ్మ సీతమ్మ సేవా సమితి సభ్యులు సిఐ రమేష్ బాబు ను ఘనంగా మెమొంటో దుస్సాలువా పూలమాల తో ఘనంగా సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికులను నూతన వస్త్రాలు సాలువా పూలమాల తో సత్కరించారు. అలాగే జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ట్రిబుల్ఐటి సాధించిన 5 మంది విద్యార్థులను తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం 200మందికి అన్నదానం చేసి డొక్కా సీతమ్మ పేరుకు సార్థకత చేకూర్చారు. ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత

### 55 ఫిర్యాదుల స్వీకరణ- బాధితులకు 7 రోజుల్లోపు న్యాయం చేయాలని అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు ఆదేశం



ప్రజాభూమి ప్రతినిధి–అనకాపల్లి

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి భరోసా కల్పించడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు బాధితుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 55 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం అదనపు ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి కీలక సూచనలు చేశారు:ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు సమగ్ర విచారణ పూర్తి చేయాలి. ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధితులకు చేపట్టిన చర్యల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని విచారణ అనంతరం తీసుకున్న చర్యల నివేదికను తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి సమర్పించాలని "ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యల పరిష్కారంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని అదనపు ఎస్పీ ఎల్.మోహన రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్.ప్రసాద్, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అక్రమాలపై గర్జించిన వైఎస్సార్సీపీ శ్రేణులు.

### మంత్రి లోకేష్ రాజీనామాకు డిమాండ్.
### భారీగా తరలివచ్చిన వైయస్సార్ సీపీ శ్రేణులు.
### ప్రభుత్వానికి వ్యతిరేకంగా బైఠాయించి నిరసన ర్యాలీలు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డీఎస్సీ నియామకాల్లో జరిగిన అక్రమాలు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆపార్టీ శ్రేణులుతో రామచంద్రపురంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు సోమవారం పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్సీ అక్రమాలపై విచారణ జరపాలని ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి అంటూ నాయకులు, కార్యకర్తలు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పిల్లి సూర్యప్రకాష్ మాట్లాడుతూ, డీఎస్సీ నియామకాలపై వస్తున్న ఆరోపణలు, అభ్యర్థుల్లో నెలకొన్న ఆందోళనలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకూడదని, డీఎస్సీ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై నిష్పక్షపాతంగా సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు న్యాయం చేయడంలో విఫలమైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని సూర్యప్రకాష్ ఈసందర్భంగా డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన ర్యాలీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని గల వైసిపి శ్రేణులు భారీగా తరలివచ్చారు.

## రైతులకు ఖచ్చితమైన, సక్రమమైన పాసుపుస్తకాలు అందించడమే లక్ష్యం

- ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయడంతో రైతులకు స్వేచ్ఛ.
- వద్దిపర్రు గ్రామంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

రైతులకు ఖచ్చితమైన, సక్రమమైన పాసుపుస్తకాలు అందించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో సోమవారం రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన తప్పులతడక రీసర్వే వల్ల తమ భూముల వివరాల్లో పేర్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణం వంటి అంశాల్లో జరిగిన తప్పులతో అనేక మంది రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. రైతుల కోసం, రైతుల హక్కుల కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి నెల రెండవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు గతంలో దొర్లిన తప్పులతడక రికార్డులను సరిచేసి రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ రంగులతో, జగన్ ఫోటోలతో పాస్ పుస్తకాలు ఇచ్చారని, సర్వే రాళ్లపై ఫోటోల కోసం కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇస్తున్న పాస్ పుస్తకాలు స్వచ్ఛమైన తెలుగు భాషలో, ప్రభుత్వ రాజముద్రతో, క్యూఆర్ కోడ్ తో, భూమి యొక్క కొలతలు సమగ్రంగా చూపిస్తూ ఉంటుందన్నారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే నేరుగా వారి భూమి వివరాలు తెలియడంతో పాటు, ఆ భూమి ఎక్కడ ఉందో కూడా తెలుసుకోవచ్చన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అని ఒక దుర్మార్గపు చట్టాన్ని తీసుకొచ్చారని, ఒకపక్క రీ సర్వే తో రైతులను ఇబ్బంది పెట్టారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో రైతులకు భూ హక్కు సమస్యలు, వివాదాలు ఏర్పడితే కోర్టులకు వెళ్లే అవకాశం కూడా లేకుండా ఆ చట్టాన్ని రూపొందించారన్నారు. వివాదాలు సృష్టించి ఆ భూములను కొట్టేయాలనే లక్ష్యాన్ని అప్పటి ప్రభుత్వంలో ఉన్న ప్రబుద్ధులు పెట్టుకున్నారన్నారు. అలాంటి ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసి కొత్త విధానాలు అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. డీ–ఫారం పట్టాలు, 22ఏ జాబితాలో ఉన్న భూములు, బ్యాంకు రుణాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. వద్దిపర్రు గ్రామంలో ప్రభుత్వ భూమి 589 ఎకరాలు ఉంటే, దేవస్థానం భూమి 20 ఎకరాలు ఉందని, గ్రామ కంఠం 17 ఎకరాలు ఉందని తెలిపారు. లేఅవుట్లో కూడా 324 స్థలాలు ఉన్నాయని తెలియజేశారు. రైతులకు అన్ని విధాలా మేలు చేయడమే తమ లక్ష్యం అన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- వద్దిపర్రులో రూ.65 లక్షలతో నిర్మించిన వాటర్ ట్యాంక్ ప్రారంభం.
- రెండేళ్లలో గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రాష్ట్ర అభివృద్ధి, గ్రామాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆత్రేయపురం మండలం వద్దిపర్రులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం--అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.65 లక్షలతో నిర్మించిన నూతన వాటర్ ట్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పెంపు, అన్నదాత సుఖీభవ, దీపం–2, తల్లికి వందనం, స్త్రీ శక్తి తదితర పథకాలతో ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అరాచకం కొనసాగగా, కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. వద్దిపర్రులో గత రెండేళ్లలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.68.04 లక్షలు, 12 మంది ఆటో డ్రైవర్లకు రూ.1.80 లక్షల ఆర్థిక సాయం అందించామని తెలిపారు. మారిశెట్టివారిపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి గ్రామానికి రూ.40 లక్షలతో, ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి రజకపేట వరకు రూ.50 లక్షలతో బీటీ రోడ్లు నిర్మించామన్నారు. ఉపాధి హామీ నిధులతో రూ.15 లక్షల సీసీ రోడ్లు, పంచాయతీ నుంచి ఏటిగట్టు వరకు రూ.50 లక్షల సిమెంట్ రోడ్లు, రూ.1.90 లక్షలతో చేతిపంపులు, రూ.5 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ.15 లక్షలతో డ్రైనేజీ పనులు చేపట్టామని చెప్పారు. గ్రామంలో గోకులాల నిర్మాణంతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పలువురికి ఆర్థిక సాయం అందించినట్లు వివరించారు. ధవళేశ్వరం బ్యారేజీపై రూ.35 లక్షలతో రోడ్డు నిర్మించామని ఎమ్మెల్యే తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బ్యారేజీ ఉనికికే ముప్పు ఏర్పడగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం నారా చంద్రబాబు నాయుడు స్వయంగా వచ్చి గేట్ల మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వద్దిపర్రు మెయిన్ రోడ్డును సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని, గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఓటు హక్కును కాపాడుకోవాలి

- ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే సెప్టెంబర్ 29లోగా ఆధారాలు సమర్పించాలి.
- కొత్తపేట టీడీపీ సమావేశంలో ముత్యాల బాబ్జి, కంఠంశెట్టి శ్రీనివాస్‌రావు.

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో భాగంగా ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉన్నవారు సెప్టెంబర్ 29లోగా సంబంధిత పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి, ఏఎంసీ వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాస్‌రావు కోరారు. కొత్తపేట కాపు కళ్యాణ మండపంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన కొత్తపేట గ్రామ తెలుగుదేశం పార్టీ సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్ఐఆర్‌లో భాగంగా బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించి డిజిటలైజేషన్ ప్రక్రియ చేపట్టారని తెలిపారు. ఈ ప్రక్రియలో వివిధ కారణాలతో అనుమానాస్పదంగా గుర్తించిన వివరాలను నో మ్యాపింగ్ జాబితాలో ఉంచినట్లు పేర్కొన్నారు. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా, సంబంధిత వివరాలు ఆన్‌లైన్‌లో, ఎన్నికల కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తండ్రి–-పిల్లల వయస్సు మధ్య తేడా 15 ఏళ్లలోపు ఉండటం, తాత–-మనవడి మధ్య వయస్సు వ్యత్యాసం 40 ఏళ్లలోపు ఉండటం, అన్నదమ్ముల మధ్య వయస్సు వ్యత్యాసం తొమ్మిది నెలల కంటే తక్కువగా ఉండటం వంటి అంశాలను అనుమానాస్పద వివరాలుగా గుర్తించినట్లు చెప్పారు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లినవారు, రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగినవారి పేర్లను కూడా పరిశీలన అనంతరం ముసాయిదా జాబితా నుంచి తొలగించినట్లు వివరించారు. కొత్తపేట నియోజకవర్గంలో మొత్తం 18,845 మందికి సంబంధించి 17,881 నోటీసులు సిద్ధం చేసినట్లు, ఇప్పటివరకు 36 మందికి నోటీసులు అందించినట్లు అధికారులు తెలిపారని నాయకులు పేర్కొన్నారు. అక్టోబర్ 3 లేదా 17 తేదీల్లో తుది ఓటరు జాబితా విడుదల చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బతికి ఉన్నప్పటికీ ముసాయిదా జాబితాలో పేరు లేకపోవడం, మృతుల జాబితాలో పేరు చేర్చడం, గతంలో రెండు చోట్ల ఓటు ఉన్న వ్యక్తి పేరును ప్రస్తుతం రెండు ప్రాంతాల నుంచీ తొలగించడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఓటర్ల నమోదు అధికారి, సహాయ ఓటర్ల నమోదు అధికారి, బూత్ స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన ఆధారాలు సమర్పించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ సార్వత్రిక ఎన్నికలకు కూడా ఓటరు జాబితానే ఎన్నికల సంఘం ప్రామాణికంగా పరిగణించే అవకాశం ఉన్నందున, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని నాయకులు సూచించారు.

### ఇంటింటి ప్రచారం 100 శాతం పూర్తి చేయాలి

టీడీపీ చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని కొత్తపేట గ్రామంలో 100 శాతం పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. ఇప్పటివరకు 51 శాతం ప్రచారం పూర్తయిందని, మొత్తం 3,493 గృహాలను సందర్శించగా ఇంకా 3,361 గృహాలను సందర్శించాల్సి ఉందని తెలిపారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో బూత్ కన్వీనర్లతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సమావేశం కోరింది. సమావేశంలో యూనిట్ ఇన్‌చార్జిలు యల్లమిల్లి జగన్మోహన్‌రావు, దేవపాటి వెంకటేశ్వరరావు, విళ్ల మారుతి, సిద్ధంశెట్టి సత్యనారాయణ, నాయకులు బీర ఇషాక్, చోడపనేడి భాస్కర్‌రావు, తమ్మన సాయి ప్రసాద్, షరీఫ్, కముజు శ్రీనివాస్‌రావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో పాలు,రొట్టెలు పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

శ్రీపోలిశెట్టి లక్ష్మిసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జనసేనపార్టీ ఇంచార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ నేతృత్వంలో, ప్రముఖ న్యాయవాది శ్రీపోలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈమేరకు సోమవారం పట్టణంలో ప్రతి నెల 9వతేదీన ఇచ్చే రొట్టు,పాలు యదావిధిగా పంపిణీ చేసారు. అయితే ఈనెల 9వతేదీ ఆదివారం కావడంతో 10తేదీన రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో, పట్టణంలో గల జనసేన నేతలు గొల్లపల్లి కృష్ణ, పోలిశెట్టి పెద్దబాబు, కొండ్రెడ్డి శ్రీనివాస్ , అంకం శ్రీనివాస్ ముంగి రమేష్ తదితరులు పర్యవేక్షణలో,పాలు,రొట్టెలు గర్భిణీస్త్రీలకు, బాలింతలుతోపాటు ఇతర రోగులకు, అందజేశారు.

### ప్రజా ఫిర్యాదుల పట్ల అధికారులు

## బాధ్యతతో స్పందించి సకాలంలో పరిష్కరించాలి

- పీజీఆర్ఎస్‌కు 310 అర్జీలు..
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా స్పందించి,అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్,జిల్లా సంయుక్త కలెక్టర్ అపూర్వ భరత్, డి ఆర్ ఓ డా.తిప్పేనాయక్, లతో పాటు డ్వామా పిడి మధుసూదన్, డిఆర్డీఏ పిడి జి.శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావు, జిల్లా స్వర్ణ గ్రామ,వార్డు అధికారి జె.వేణుగోపాల్, డీడీఓ పి.వాసుదేవర రావు, తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

**రెవెన్యూ క్లినిక్‌కు–34 అర్జీలు**

జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన రెవిన్యూ క్లినిక్ లో భాగంగా జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ తిప్పే నాయక్ ప్రజల నుంచి రెవిన్యూ సమస్యల మీద అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం,సమగ్ర మైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్స్ కోసం దరఖాస్తులు స్వీకరణ

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ రూపొందించిన పారా లీగల్ వాలంటీర్స్ పథకం క్రింద ఒక సంవత్సరం కాలం పారా లీగల్ వాలంటీర్స్ గా పనిచేయడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఐ.ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు పరిధిలోని మహిళ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు మెట్రిక్యులేషన్ పదవతరగతి ఉత్తీర్ణత సాధించి 18 సంవత్సరాలు నిండినవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2026 ఆగస్టు 18 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మౌఖిక ఇంటర్వ్యూ ద్వారా



అభ్యర్థులు ఎంపిక జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దరఖాస్తు ఫారం, వివరాలకోసం చైర్మన్ మండల న్యాయసేవాధికార సంస్థ ఆలమూరును సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.